# గోమహాలక్ష్మి సాధన

ఎర్రబాలెం 22-12-04

ఓం............

ఓం............

ఓం............

గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః ।
గురుస్సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవేనమః ॥
అఖండ మండలాకారం వ్యాప్తంయేన చరాచరమ్ ।
తత్పదం దర్శితంయేన తస్మైశ్రీ గురవేనమః ॥

గోవుయొక్క ప్రాముఖ్యతను అర్ధం చేసుకుంటున్నాము. గోవు అంటే సూర్యుని యొక్క కిరణము, పృధ్వి మరియు వాక్కు . ఇవి మూడు గోవు యొక్క స్వరూపాలే. ఇంకోటి ఏమి అర్ధము చేసుకున్నాము అంటే మనము పవిత్రులము అవ్వాలి అంటే ఏకైక సాధనము ఆవు. ఆ ఆవు యొక్క తత్వాన్ని అర్ధం చేసుకుంటే తప్ప ఆధ్యాత్మిక జగత్తులో మనము ముందుకు వెళ్ళలేము. మన భారతీయ సంస్కృతికి మొదటి ఆధారము ఆవు. రెండవది అతి ముఖ్యమైనది గీత. మనము 24-12-04న గీతాజయంతిని చేసుకోబోతున్నాము. ఈ గీతని అర్ధం చేసుకుంటే గోవును అర్ధం చేసుకున్నట్లే అంటే ఆవుని మనం ఎలాగ ప్రార్ధించాలి? ఆవుని మనం ఎలాగ ఉపయోగించుకోవాలి? అన్నది గీత చాలా స్పష్టంగా చెప్తుంది. వ్యాస భగవానుడు స్పష్టముగా చెప్తుంది ఏమిటంటే ఆవు ఉపనిషత్తుల స్వరూపము కూడా. ఉపనిషత్తుల స్వరూపము అంటే దగ్గర కుర్చుంటే ఫలితాలను ఇచ్చేది అని. ఉపనిషత్ అంటే అర్ధం దగ్గరకి తీసుకు వెళ్ళి కుర్చోబెట్టేది. నీఅంతట నువ్వు వెళ్ళనక్కర్లా. దాన్ని పట్టుకుంటే అదే నిన్ను తీసుకొని వెళ్ళి కూర్చొబెడుతుంది. ఎక్కడకి? పరమాత్మ దగ్గరికి, భగవంతుని దగ్గరికి. ఈ గీతని మనము మూడు అంచెలుగా అర్ధం చేసుకుందాము.

1. గీత యొక్క వేదమాతా స్వరూపము.
2. గీత యొక్క దేవమాతా స్వరూపము.
3. గీత యొక్క విశ్వమాతా స్వరూపము. ఈ మూడు కలిస్తే ఏమవుతుంది అనుకున్నాము?

సూర్యుని యొక్క కిరణాలు.

ఇమం వివస్వతే యోగం ప్రోక్తవా నహ మవ్యయమ్ ।
వివస్వాన్మనవే ప్రాహ మను రిక్ష్వాకవే బ్రవీత్ ॥

ఈ యోగ విద్యని మొట్టమొదట నేను సూర్యునికి చెప్పాను అన్నాడు, కృష్ణుడు. సూర్యకిరణాలు ఎలాగైతే సర్వత్రా ఉంటాయో మనకి ఇష్టమున్నా లేకపోయినా మనము అడిగినా, అడక్కపోయినా సూర్యుని యొక్క కిరణాలు మనమీద ప్రభావాన్ని చూపిస్తూనే ఉంటాయి. రాత్రులు కూడా సూర్యుని యొక్క ఆకర్షణ శక్తి ఉండటంవల్లనే పృధ్వి తన పరిధిలో తాను తిరుగుతున్నది. సూర్యుని యొక్క ఆకర్షణ శక్తిలేకపోతే సృష్టి ఎలాగ ఉంటుందో మనము ఊహించలేము. అందుచేత మొత్తము సృష్టికి కేంద్రీకృతమైనటువంటి ఆ

సూర్యుడి దగ్గర నుంచి, పృథ్వి దగ్గర నుంచి మనము నేర్చుకోవలసినది ' ప్రదక్షిణాయాం ' పదేపదే. మొట్టమొదట మనపాపాలు పోగొట్టుకోవాలి. దానికోసం మనం ప్రదక్షిణలు చేయాల్సిందే. పాపాలు అంటే మనకి కష్టము కలిగించే పరిస్థితులు. అవిపోగొట్టుకోవటానికి ప్రదక్షిణలు చెయ్యమని చెప్పారు. పాపము అంటే ఏమిటంటే నీకు కష్టము కలిగించేది, నీకు బాధకలిగించేది. చదువుకొనే కుర్రాడు ఉన్నాడు. చదువుకోవాలని ఉండదు వాడికి. చదువుకోవటం వాడికెలా అనిపిస్తుందీ? కష్టము కలిగించేదిగా ఉంటుంది. అయినా అప్పుడు కాస్త కష్టపడితే జీవితాంతం వాడుసుఖపడతాడు. కనుక ఆ కష్టము వాడిని ఎటు తీసుకువెళ్తుంది? సుఖమువైపుకు తీసుకువెళ్తుంది. కష్టము అంటే పరిస్థితులు అన్నీ మనకు వ్యతిరేకంగా ఉంటాయని కాదు. కాని పరిస్థితులు మిమ్మల్ని ఎటు తీసుకువెళ్తాయంటే కొన్ని రోజుల తరువాత లేక కొన్ని సంవత్సరాల తరువాత వెనక్కి తిరిగి చూసుకుంటే ఆనాడు ఆ సంఘటన జరగటం వల్ల కదా ఈనాడు నేను ఈ స్థితిలో ఉన్నాను  అన్న అవగాహనకు వస్తారు. ఎప్పుడు వస్తారు అంటే

యానికాని చ పాపాని జ్ఞాతాజ్ఞాత కృతాని చ ।
తాని సర్వాణి ప్రణశ్యన్తి ప్రదక్షిణ పదే పదే ॥

అది ఋషుల యొక్క వాక్కు. దాన్ని మనం పూర్తిగా మరచిపోయాము. దేవాలయాలకు వెళుతున్న వాళ్ళు కూడా ప్రదక్షిణలు చెయ్యటంలేదు. చేసినా ఒకటో రెండో చేస్తారు. ప్రదక్షిణలు చేస్తూ ఉంటే పాపాలు పోతాయి. అతి కష్టము మీద ఒక మూడు ప్రదక్షణలు గుడిలో చేస్తారు. మనము ప్రదక్షిణలు చేసినా మనకి ఫలితాలు ఎందుకు రావటంలేదు అంటే మనము చేసే పాపాలకి తగినంత ప్రదక్షిణలు మనం చేయటంలేదు కనుక . చేస్తూ ఉంటే అసలు మీకు పాపం అంటదు. పృథ్వి సూర్యుని చుట్టూ తిరుగుతూ ఉంటుంది. గ్రహాలన్నీ సూర్యుని చుట్టూ తిరుగుతూనే ఉంటాయి. వాటికి ఏ పాపాలు అంటటం లేదు. ప్రదక్షణ అనేది మీ జీవితంలో భాగంగా అయిపోవాలి. బాగా అర్థం చేసుకోండి. ఇది పరిణామక్రమములలో ముందుకు సాగలానికి మనము ఆచరించవలసిన ఏకైక విధానము.

యానికాని చ పాపాని జ్ఞాతాజ్ఞాత కృతాని చ ।
తాని సర్వాణి ప్రణశ్యన్తి ప్రదక్షిణ పదే పదే ॥

అని ప్రదక్షణ చేసుకుంటున్నప్పుడు మీకు గుర్తుండవలసిన విషయము ఏమిటంటే పృథ్వి సూర్యుని చుట్టూ ఎందుకు తిరుగుతుంది? కారణం చెప్పగలరా మీరు ? ఎందుకు తిరుగుతుంది దానికి ఇష్టం ఉందనా లేక దానికి ఏదైనా కారణం ఉందా? సూర్యుని యొక్క ఆకర్షణ శక్తికి అది తిరుగుతున్నది. మీరు దేవాలయానికి వెళ్ళి ప్రదక్షిణలు చేస్తున్నప్పుడు  గర్భగుడిలో ఉన్న దేవతా ఆకర్షణకి తిరుగుతున్నారా? లేక వేరేదైనా కారణంతో చేస్తున్నారా? అది మీరు వేసుకోవలసిన ప్రశ్న. అది మనం మరచిపోతాము. మనకి ఉద్యోగం కావాలి అంటే ఆఫీసు చుట్టూ తిరుగుతూ ఉంటాము కదా! తిరుగుతామా తిరగమా? ఉద్యోగం వచ్చాక కూడా ఆఫీసుల చుట్టూ తిరుగుతూ ఉంటాము. ఉదయం, సాయంత్రం పనికోసం తిరుగుతూ ఉంటాము.

సూర్యుని చుట్టూ గ్రహాలు ఎలా తిరుగుతున్నాయి? సూర్యుని ఆకర్షణ వలన తిరుగుతాయి. అలాగే గర్భగుడిలో ఉన్న ఆ దేవత యొక్క ఆకర్షణ శక్తికి లోనై నీవు గుడి చుట్టూ తిరగాలి. ఇప్పుడు మనం గర్భగుడిలో వున్న  ఆ దేవత యొక్క ఆకర్షణ శక్తికిలోనై తిరగటంలేదు. మన కోరికల ఆకర్షణకు లోనై తిరుగుతున్నాము. అందువల్ల దేవాలయాలకు వెళ్ళినా మీకు కావలసిన ఫలితాలు రావటంలేదు. కాని

ఋషులు కరక్టే చెప్పారు కాని మనం సరిగ్గా అర్థం చేసుకోవటం లేదు. ఎప్పుడు మీరు ప్రదక్షణలు చేసినా గుర్తుంచుకోండి 112 ప్రదక్షణలు కంటే తక్కువ చెయ్యకూడదు. ఎందుచేతంటే 12 గంటలలో (ద్వాదశరాశులలో) సుమారు ప్రతి రెండు గంటలకి ఒకసారి రాశికదులుతూ ఉంటుంది. అది కరెక్టు స్టేట్‌మెంట్ కాదు కాని యావరేజ్‌గా అది కరెక్టే . ప్రతి రెండు గంటలకు లగ్నం, రాశి మరిపోతూ ఉంటుంది. దానితో కనుక ఏడు గ్రహాలను మీరు త్రిప్పుకోగలిగితే ఆ ఏడు గ్రహాలను త్రిప్పుకోవాలంటే చంద్రుడి యొక్క 16 కళలతో రోజుకు ప్రతి రెండు గంటల చొప్పున మీరు 16 ప్రదక్షిణలు చొప్పున చేసుకుంటూ ఉంటే ప్రొద్దున్న 6 నుంచి సాయంత్రం 6 వరకు 7 ప్రదక్షణలు పూర్తి అయితే ఒక్కొక్క ప్రదక్షిణలో 16×7= 112 పూర్తి అవుతాయి. అది మీకు లెక్క. అంటే ప్రతి రెండు గంటలకి మీరు ఆ లైనులో ఉన్నారోలేదో చూసుకుంటూ ఉండాలి. ప్రొద్దున్న ఒకసారి సాయంత్రం ఒకసారి నారదుడు చెప్పిన కథను మనం అన్వయించుకోకూడదు. మనము కొన్ని కథలను తప్పువిధానంలో అన్వయించుకుంటాము. నారదుడికి ఒకసారి అహంకారము వచ్చింది, నా అంత గొప్పభక్తుడు లేడు అని. మరి విష్ణుమూర్తిచేత ఆ మాట అనిపించాలి. అందుచేత విష్ణుమూర్తిని ఏమని అడుగుతాడంటే 'నాకు తెలియక అడుగుతున్నాను స్వామి మీ యొక్క గొప్పభక్తుడి పేరేంటి? అని నారదుడు ఏమనుకుంటున్నాడు' 'నువ్వే నారద' అంటాడని అనుకుంటున్నాడు మనస్సులో. కాని కృష్ణానంద ఆశ్రమంలో ఒక భక్తుడు ఉన్నాడు. అతను చాలా గొప్పభక్తుడు అని చెప్పాడు. నారదుడు ఆ భక్తుడి దగ్గరకి వచ్చాడు. తీరాచూస్తే ఆ భక్తుడు ఏమి చేయటం లేదు రామా, కృష్ణా అనికూడా అనటంలేదు తనపని తానుచేసుకుంటున్నాడు. నేను నిరంతరం నారాయణ నారాయణ అని అనుకుంటూ ఉంటాను. సాయంత్రము ఎప్పుడో ఒకసారి మాత్రము నారాయణ అంటున్నాడు. మరి వీడేం భక్తుడు అనుకుంటున్నాడు నారదుడు. విష్ణు మూర్తి దగ్గరకి వెళ్ళి తన అనుమానము వ్యక్తము చేశాడు. అప్పుడు విష్ణుమూర్తి నారదుడి తలమీద ప్రమిదలో నిండుగా నూనె వేసి వత్తి వెలిగించాడు. అది తొణకకుండా నా శేషతల్పము చుట్టూ తిరిగిరా అన్నాడు. ఎట్టి పరిస్థితులలోను నూనె తొణకకూడదు అన్నాడు. అప్పుడు నారదుడు నేను యోగసాధనలు అవి చేశాను, ఇది ఎంత అనుకున్నాడు. మనసు తల మీద ఉన్న జ్యోతి మీద పెట్టి తిరిగాడు. అలాగ తిరగటం అయిన తరువాత ఎన్నిసార్లు నారాయణ నారాయణ అన్నావు అని అడిగాడు విష్ణుమూర్తి. అప్పుడు నారదుడు ఒక్కసారి కూడా అనలేదండి నా దృష్టి అంతా నూనె మీద ఉంది అన్నాడు. మరి నువ్వు అంత మహాభక్తుడివి, మాట్లాడితే నారాయణ నారాయణ అని అనుకుంటావు, ఒక్కసారి అయినా నువ్వు నారాయణ అనలేదు. మరి వాడు అంత పెద్ద సంసారసాగరంలో మునిగి కూడా ఎన్నిసార్లు నామం తలచుకున్నాడు. వాడు గొప్పా నువ్వు గొప్ప అని అడిగాడు. కాని ఆ ఉదాహరణను మనము పట్టుకో కూడదు. ప్రతి రెండు గంటలకి ఒకసారి కచ్చితంగా మనము దేనిని ఆదర్శముగా అనుకుంటున్నామో దేనిని లక్ష్యముగా అనుకుంటున్నామో దాని గురించి గుర్తుచేసుకోవటానికి ప్రదక్షిణలు చేసుకుంటాము. ఆ ప్రదక్షిణ చేసుకోవటానికి ఒక మంత్రము అనుకుంటూ ఉంటాము. మనకే మంత్రము కావాలి అనుకంటే ఆ మంత్రము. గుడిచుట్టూ తిరుగుతున్నప్పుడు, ఏ దేవత చుట్టూ తిరుగుతున్నారో ఆ నామం కాని అన్నింటి కంటే సులభంగా మీ కోరికలు తీరటానికి ఉపయోగపడే దేవత ఏమిటంటే ఆవు. ఆవులో వున్న గొప్పతనం ఏమిటి అంటే ఋషి ఆశ్రమాలలో కూడా అవుతుంటాయి.

సూర్యవంశంలో అతి ప్రసిద్ధమైనది రఘువంశము . ఆ రఘు మహారాజు ఎలా పుట్టాడు అంటే గోమాత సేవవలనే. అందుచేత గోవు యొక్క పవిత్రతను మాత్రమే మనము గుర్తించాలి. ఆవు యొక్క పవిత్రతను మనము ఆలోచించటల్లేదు. దానిని మనము ఉపయోగించుకుంటూ పవిత్రులం కావాలి. తరువాత రాముని యొక్క గోశాల చాలా అద్భుతంగా ఉంటుంది. ఒక బ్రాహ్మణుడు రాముడి దగ్గరకి వచ్చి దానమడిగాడట. రాముడు ఆ బ్రాహ్మణుడి చేతికి ఒక కర్ర ఇచ్చి నువ్వు ఈ కర్రను విసురు. ఒడ్డున వున్న ఆవులన్నింటిని దాటి అవతలవైపు పడితే ఆ ప్రాంతంలో ఉన్న ఆవులు అన్నింటిని నీకు ఇచ్చేస్తాను అన్నాడు. హాస్యానికి అన్నాడు అంతే. ఎందుచేతంటే ముసలివాడు కదా విసరలేడు అని అనుకున్నాడు. కాని బ్రాహ్మణుడు కర్రను విసిరివేశాడు. అది ఎక్కడికో వెళ్ళి పడింది. అక్కడకి 60వేలో 70వేలో గోసంతతి వచ్చితిరిగే ఆ స్థలంలో పడింది. ఇంక రాముడు ఏం చేస్తాడు? ప్రాణము పోతే పోవచ్చుకాని మాట పోకూడదు. ఆవులన్నింటినీ దానము ఇచ్చాడు. అంటే అక్కడ మనము అర్ధము చేసుకోవలసింది ఏమిటంటే బ్రాహ్మణత్వానికి, గోవులకి మధ్య ఉన్న సంబంధము. నేను అన్నమాట అర్ధమయ్యిందా? బ్రాహ్మణుడు అనలేదు. బ్రాహ్మణత్వము అన్నాను. ఈ జాతులు అన్ని తత్వంలే. బ్రాహ్మణత్వము, క్షత్రియత్వము, శూద్రత్వము. ఇవి పుట్టుకతో వచ్చినవి కావు. గీతలో చెప్పినట్లు ఆ ఒక్కటి పట్టుకున్నా, అర్ధము చేసుకున్నా పుట్టుకవల్లనేను బ్రాహ్మణుడిని అనకూడదు, పుట్టుకవల్లనేను క్షత్రియుడిని అనకూడదు. దేనివలన అనాలి? గుణ,కర్మ,స్వభావముల వలన అనాలి. ఇంకాస్త అవగాహన ఉండి గీత యొక్క లోతుల్లోకి వెళ్ళినప్పుడు సూర్యుని యొక్క కిరణాలే మానవునిగా, ఖనిజాలుగా, వృక్షాలుగా, జంతువులుగా మారుతాయి. ప్రతీది సూర్యుని యొక్క కిరణములే ! ఖనిజము ఏర్పడింది అంటే సూర్య కిరణముల ప్రభావమే. బొగ్గు ఏర్పడింది అంటే సూర్యుని యొక్క కిరణముతోనే ఏర్పడింది. వజ్రము ఏర్పడింది అంటే సూర్యుని యొక్క కిరణముతోనే ఏర్పడింది. వజ్రానికి బొగ్గుకి తేడాలేదని కెమిస్ట్రీ చెప్తుంది. కాని బజారుకి వెళితే తెలుస్తుంది. దానికి దీనికి తేడా ఉందోలేదో. కెమిస్ట్రీవాళ్ళు అంటారు అది కార్బనే ఇది కార్బనే అని కాని బజారులో బొగ్గు బొగ్గే. వజ్రము వజ్రమే. తేడా దేనివల్ల వచ్చింది? సాధన – తపస్సు. బొగ్గు భూమిలోపలికి వెళ్ళిపోయి కొన్ని వేల సంవత్సరాలు తపస్సు చేస్తే నల్లగా ఉన్నటువంటి ఆ బొగ్గు అతి ఖరీదైన వజ్రముగా మారుతుంది. బొగ్గు వజ్రముగా మారింది అంటే ఒప్పుకుంటున్నారు కదా? అలాగే సూర్యుని యొక్క కిరణాలు ఘనీభవిస్తే రకరకాలయినటువంటి పదార్థాలుగా మారతాయి. అందుచేత ప్రతి పదార్థము కూడా మీరు అవగాహన చేసుకుంటే సూర్యుని యొక్క కిరణమే అవుతుంది. పతంజలి యోగసూత్రాలలో ఒక వస్తువుని ఇంకొక వస్తువుగా మార్చేటటువంటి యోగ విద్య చెప్పబడి ఉంది కైవల్యపాదములో. ఒక పదార్థము నుంచి ఇంకొక పదార్థముగా మార్చే విద్య ఉన్నది. అది కూడా గోమతీ విద్య అని మన వేదాలలో చెప్పబడి ఉంటుంది. గోమతీ విద్య అంటే ఒక పదార్థముని వేరొక పదార్థముగా చెయ్యవచ్చు.

గౌతముడు అనేటటువంటి ఋషి ఆ విద్యలో పెద్ద నిష్ణాతుడు. అతను గోదావరి నది ఒడ్డున ఉండేవాడు. అప్పుడు గోదావరి నది లేదు. 12 సంవత్సరాల పాటు కరువు ఏర్పడింది. మనుష్యులకి తినటానికి తిండిలేదు. అప్పుడు అందరూ ఆయన దగ్గరికి చేరారు.మరి వారికి ఆయన భోజనం పెట్టాలి కదా! ప్రాతఃకాల సంధ్యావందనము విత్తనం నాటే వాడు మధ్యాహ్నము విత్తనంకోయించేవాడు. మధ్యాహ్నము సంధ్యావందనం తరువాత మళ్ళానాటేవాడు. మళ్ళా సాయంత్రము ఆ ఆహారము అందరికీ

పెట్టేసేవాడు. అలాగే ఈ గౌతమ ఋషి 12 సంవత్సరాల పాటు అందరికి తిండిపెట్టాడు. అదంతా సూర్యోపాసన మహత్యమే! సరే కరువుపోయింది. తరువాత ఋషులు ఈ గౌతమ ఋషికి ఈ శక్తి దేనివల్ల వచ్చిందో ఆ శక్తిని ప్రపంచానికి అందచేస్తే బాగుంటుంది అనుకున్నారు. ఋషుల గురించి మనము కథలలో ఏమి చదువుతాము? గౌతమ ఋషిని చూసి మిగిలిన వారికి ఈర్ష్య వచ్చింది. ఈర్ష్యరావటం వల్ల వాళ్ళు గడ్డితో చేసినటువంటి ఆవుని పంటచేలోకి పంపించారనీ గౌతమ ఋషి కోపముతో దానిమీదకు దర్భ విసరగా ఆగ్రహించాడు అదేమో పడిపోయి చనిపోయింది. తద్వారా అతనికి గోహత్యాపాతకం చుట్టుకుందనీ, ఆ కోపము పోవాలంటే గంగానదిని తీసుకురావాలి అదీ కథ- మన యొక్క బుద్ధి యొక్క భ్రష్టత్వము కూడా బాగా అర్ధము చేసుకోవాలి. విశ్వామిత్రుడికి, వశిష్టుడికి మనము మనయొక్క మానసిక స్థితిని అంటిస్తాము. వాళ్ళకి కోపము వచ్చింది వాళ్ళు మనల్ని శపించారు అని. వాళ్ళశాపాలు మానవజాతికి మేలు కలుగచేశాయేగాని కీడు చేయలేదు. మీరు ఒక్కసారి గుర్తుతెచ్చుకోండి. అక్కడ అలాంటి శాపాల వలన మనిషికి మేలు జరిగిందే తప్ప హానికలుగలేదు. మన కోపము బయటవాడి సంగతి తరువాత మనకే హాని కలుగచేస్తుంది. మన యొక్క కోపాలు శాపాలు దయచేసి ఋషులకు ఆపాదించకుండా ఉన్నా కూడా మీరు ఋషులను అర్ధము చేసుకున్నట్లే. ఎట్టి పరిస్థితిలో కూడా బ్రాహ్మణత్వము ఉన్నవాళ్ళకి భారతీయ సంస్కృతిలో ఈనాడు ఉన్నటువంటి జాతిపరమైనటువంటి ద్వేషాలుకాని, గౌరవాలుకాని లేవు. ప్రతివారి విద్యకి గౌరవము ఉండేది. విద్య ఉంటే అతను ఎవరైనా సరే గౌరవింపబడేవాడు విద్యలేకపోతే అతను ఎవరైనాసరే అతనికి విలువ ఉండేది కాదు. దురదృష్టవశాత్తు కాలక్రమములో సకాలేనమాత హతోయోగో నష్టః పరంతప-అని గీత లో చెప్పిన్నట్లు ద్వాపర యుగంలోనే యోగము నష్టమైపోయింది. అంటే మరి ఇప్పుడు యోగము ఎక్కడ ఉంటుంది. అందుచేత భగవద్గీత అందుకు మీకు ముందు ఉపయోగపడాలి. వర్ణవిచక్షణ లేకుండా ఉండటానికి. అతనికి ఆ సామర్ధ్యం ఉంటేనే అతనికి ఆ విలువ ఇవ్వాలి తప్ప సామర్ధ్యము లేకపోతే వాడికి ఆ విలువ ఇవ్వకూడదు. పరిక్ష పాసు అవ్వకుండా ఎవడూ డాక్టరు అనే పట్టా తగిలించుకోవటానికి వీలులేదు. వాడు ఎంత గొప్పవాడు అయిన వాడు ఎంత ధనవంతుడు అయినా ఎలాంటి వంశములో పుట్టినవాడు అయిన డాక్టర్ కోర్సు పూర్తిచేసి ప్రాక్టీసు మొదలెట్టాలి దానికి సర్టిఫికేట్ ఉండాలి. దానికి తగిన అర్హత సంపాదించుకోవాలి. అందుచేత ఈ గౌతమ ఋషికి 12 సంవత్సరాల పాటు అందరికీ ఆహారము పెట్టగలిగే శక్తి దేనివల్ల వచ్చినది అని అర్ధము చేసుకోవాలి గంగానది ఎటుప్రవహిస్తుంది? ఉత్తరహిందూస్థాన్‌లో ప్రవహిస్తుంది. గౌతమ ఋషి ఎక్కడ ఉన్నాడు? దక్షిణమువైపు ఉన్నాడు. ఇక్కడ కూడా గంగ ప్రవహించాలి. ఆ జ్ఞానగంగ ప్రవహించాలి. గౌతముడి లాంటి ఋషికి కోరికలు ఏమి ఉండవు. నువ్వు వచ్చావు ఆహారము అడిగావు , పెట్టాను అంతే. అంటాడు కాని అలాంటి వ్యక్తి యొక్క జ్ఞానం బలవంతంగా మనుష్యులకు ఉపయోగపడేట్లు చెయ్యాలి. ఎప్పుడు చేస్తాడు? అలాంటి పరిస్థితులను క్రియేట్ చేస్తే. అందుచేత అలాంటి పరిస్థితులను కల్పించారు గౌతముని ఆశ్రమంలోని వారు. గంగప్రవహించింది. దానికి కృష్ణానది అని పేరే ఎందుకు వచ్చింది అంటే కృష్ణుడే నదిగా మారాడు కనుక. (సహ్యాద్రి పర్వతములో కొన్ని విశేషమైన పరిస్థితులలో) అందుచేత పుష్కరాలలో 12సంవత్సరాలకొకసారి సూర్యుడు కక్ష్యలలో ఎప్పుడైతే మారుతూ ఉంటాడో ఆ నదులకి ఆ దివ్య చేతనత్వము వస్తుంది. స్నానము చేశామా లేదా అన్నది కాదు అక్కడ ప్రశ్న?

దాని వెనకాతల జ్ఞానము అర్ధమవ్వాలి. అది మనము భగవద్గీత దగ్గర నుంచి నేర్చుకోగలము. ఏమి నేర్చుకోవాలి? పదార్ధమును ఒక స్థితినుంచి వేరొక స్థితికి తక్షణమే మార్చగలగటము. ఇది కూడా సూర్యుని నుంచే వస్తుంది మనకి.

కాశీలో పాల్‌బ్రంటన్ అనే విదేశీ పాత్రికేయుడు " ఎ సెర్చ్ ఇన్ సీక్రెట్ ఇండియా " అనే పుస్తకంలో రహస్యమయ భారతదేశములో తను చూసినరహస్యాలను అందులో పొందుపరిచాడు. ఋషులందరూ మన ముందే తిరుగుతుంటారు. అయినా ఏమి అర్ధము కాదు మనకి. విశుద్ధానంద అనేటటువంటి యోగి దగ్గరకి పాల్ బ్రంటన్ అనే విదేశీపాత్రికేయుడు వెళ్ళాడు. ఏవండి భారతదేశంలో సూర్యుని యొక్క కిరణాలతో ఏవో చమత్కారాలు అవి జరుగుతుంటాయట నిజమేనా! అన్నాడు. డాక్టర్ మందు ఇస్తే రోగము తగ్గుతుంది అంటే నిజమేనా అని అంటే ఎలా ఉంటుంది. నువ్వు అడిగిన ప్రశ్న అలాంటిది. సూర్యుడి కిరణాలు ఉపయోగించుకొని ఏదైనా చెయ్యగలము అన్నది నిజమే. మరి మీరు ఏమైనా చెయ్యగలరా అన్నాడు? సరే నీ జేబులో ఉన్న రుమాలు తియ్యి అన్నాడు. తీశాడు. నీకు ఏ వాసనకావాలి? ఏ సుగంధ పరిమళం కావాలి? అనిఅడిగారు ఇంగ్లాండులో దొరికే పువ్వు వాసన చెప్పాడు. వెంటనే ఆ రుమాలు అంతా ఆ వాసనతో నిండిపోయింది. 1940లో ఆ పుస్తకము వ్రాశాడు. 1975 కి ఆ రుమాలు నాదగ్గర ఇప్పటికి ఉంది. ఆవాసన ఇంకా ఉంది అనివ్రాశారు. 1985లో ఆయన హిమాలయాలలో సమాధిచెందారు. ఈయన రమణ మహర్షి యొక్క అతి గొప్ప శిష్యుడు. పాల్‌బ్రాంటన్. సరే వాసనకి ఏముందిలే ఇంకా ఏదైనా మీరు చమత్కారాలు చూపించగలరా అన్నారు. గంగానది ఒడ్డున ఒక గది ఉంది. ఆయన కుర్చొని ఉన్నాడు. సరే ఒడ్డున ఉన్న మట్టిని తీసుకురమ్మన్నాడు సరే అతను గుప్పెడు మట్టిని తెచ్చాడు. తరువాత లెన్స్ తెప్పించాడు తెప్పించి సూర్యకిరణాలు పడేవిధంగా ఉంచాడు. అది మొత్తము ఒక కోడి గుడ్డు ఆకారంలో నీలమురంగులో ఉన్న మణిగా మారింది. అలాగ అనేక మణులు ఆమట్టితో సృష్టించి ఇచ్చాడు ఆయన . పాల్‌బ్రంటన్‌కి రత్నపరిక్షకూడా తెలుసు అందుచేత ఆయన టెస్టు చేసిచూసుకున్నాడు. ఇది మట్టితో చేసినటువంటి ఈ రత్నాలు మేలురకమైనవాకాదా అని. అంత ఉత్తమమైనటువంటి రత్నాలను నేను ఎక్కడ చూడలేదు అని వ్రాసుకున్నాడు. సరే క్రిందకి వెళ్ళి ఒక పావురాన్ని కొని తీసుకురా అన్నాడు. సరే అతను కొని తీసుకువచ్చాడు దాని మెడ విరిచెయ్యమన్నాడు అతను విరవలేదు. ఆయన శిష్యులు ఎవరోవచ్చి మెడవిరిచారు. అది చనిపోయింది. చూసుకో చచ్చిపోయిందా లేదా అన్నాడు. చనిపోయింది అనిచెప్పాడు. సరే మళ్ళీ మ్యాగ్నిఫయ్యింగ్ లెన్స్ తెచ్చాడు. దాని మెడమీద సూర్యకిరణాలు పడేవిధంగా చేశాడు. కొన్ని నిమిషాలలో అది లేచింది. యోగవిద్య సూర్యకిరణాలకి గల సంబంధము గురించి వివరిస్తూ ఇది చెబుతున్నాను. ఆ సూర్యకిరణాలు రత్నాన్ని తయారుచేయగలవు. ప్రాణాలని ఇవ్వగలవు. పుష్పాలలో ఉన్న సుగంధాన్ని తయారుచెయ్యగలవు. దానికి నిరూపణగా ఒక యోగి చేసినటువంటి చమత్కారాలను నేను మీకు చెబుతున్నాను. అది మనమూ చెయ్యవచ్చు. నాలుగు ప్రదక్షణలు, నాలుగు పూజలు చేస్తే యోగవిద్య వచ్చేస్తుంది అనే పిచ్చిభ్రమ నుండి బయటపడండి. సాధన చేస్తే కాని యోగవిద్యరాదు. యోగవిద్య ఏమి గొప్పవిద్య కాదు ఒక డాక్టరు మందు ఇస్తే మీరు ఏమన్నా ఆశ్చర్యపోతారా? ఆశ్యర్యపోరు. వాడు చెయ్యలేకపోతే ఆశ్యర్యపోతారు. అది సంభవమే అని తెలిసిన తరువాత దాని గురించి మీరు తీవ్రమైన సాధన చెయ్యటమే. సూర్యకిరణ విద్య మొత్తము

కూడా యోగవిద్యయే. యోగవిద్య అని ఎక్కడ వచ్చినా కూడా సూర్యుని యొక్క కిరణాలే. ఈ దేవతలు అందరూ కూడా సూర్యుని యొక్క కిరణాల పేర్లు. మనము దేవతలకి సహస్రనామాలు చేస్తాము. పృధ్వి సూర్యుని చుట్టూ తిరుగుతున్నప్పుడు భూమి మీదకు వచ్చే కిరణాలు వెయ్యి మాత్రమే. అందుకే మనము సహస్రనామాలు చేసేది. మనం చదివే సహస్రనామాలలో అంటే విష్ణుసహస్రనామములో, లలితా సహస్రనామములో ఈ సూర్యకిరణాల యొక్క పేర్లు వస్తాయి. కాని సూర్యకిరణాల పేర్లలోనే అవి ఏమి చెయ్యగలవో కూడా చెబుతున్నాయి. ముఖ్యంగా ఈ ప్రకృతిలో కనిపించేది అంతా కూడా ఘనీభవించిన సూర్యకిరణాలే. దీనిని కనుక మీరు అర్ధము చేసుకుంటే ఒక్కొక్క ఖనిజ జాతిలో రాళ్ళు వజ్రాలు లాంటి వాటికి ఒక్క సూర్యకిరణము మాత్రమే పనిచేస్తుంది. వృక్షజాతికి వస్తే మామూలు చెట్ల దగ్గర నుంచి చాలా పెద్ద పెద్ద వృక్షాల వరకు కూడా ఒక్క సూర్యకిరణము పనిచేస్తూ ఉంటుంది. దాని తరువాత జంతుజాతి మళ్ళీ ఒక సూర్యకిరణము పనిచేస్తుంది. ఆ జంతుజాతిలో స్పెషలైజ్డ్ సూర్యకిరణం ఒకటి ఉంది. అది మానవజాతి. మనకి జంతువులకి ఒకటే ఒక తేడా ఉంది. అది ఏమిటంటే వాక్‌శక్తి. ఆ వాక్‌శక్తిని ఇచ్చే కిరణాలను మనము 'గో' అంటాము. అందువల్ల ఆ గోకిరణము చాలా ప్రముఖపాత్ర వహిస్తుంది. గో అనే సూర్యకిరణము జంతుజాతిలో 'వు' అనే రూపంగా మారుతుంది. మనిషిగా కాదు. గోవుగా రూపాంతరణ చెందుతుంది. అదే సూర్యకిరణము కొంచెం మార్పుతో అశ్వముగా మారుతుంది. అదే సూర్యకిరణము కొన్ని మార్పులతో ఏనుగుగా మారుతుంది. శ్రీసూక్తములో ఈ మూడింటి గురించి మనము చాలా ప్రముఖముగా వర్ణించుకుంటూ ఉంటాము. ఇదంతా కాకుండా ఇంకొక సూర్యకిరణము ఉంది దానిని 'అజా' అంటాము. (మేక) అగ్ని యొక్క వాహనము. ఆవు,గుర్రము, ఏనుగు, మేక ఇవి నాలుగు మానవజాతిలో ప్రముఖపాత్రను వహిస్తాయి. ప్రస్తుతము మానవజాతి ఈ నాలుగింటిని ఎలా ఉపయోగించుకోవాలో తెలియని అయోమయస్థితిలో ఉన్నది. మీరు కొంచెం జాగ్రత్తగా అర్ధం చేసుకుంటే, ఏ నాలుగు సూర్యకిరణాలతో బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర కులములు ఏర్పడ్డాయో, అలాగే ఈ నాలుగు జంతువుల యొక్క సమానత్వాన్ని అర్ధము చేసుకోవాలి. అది అర్ధము చేసుకుంటే శ్రీ సూక్తము కూడా సూర్యవిజ్ఞానముగా మారుతుంది. దీనిని గుర్తించటానికి భగవద్గీతను మూడు ఆవరణలుగా గుర్తించాలి. మొదటి 6 అధ్యాయాలు తరువాత 7నుండి 12 వరకు తరువాత 13నుంచి 18వ అధ్యాయము. వాటి పేర్లు చూడండి వాటిలోనే సూర్యకిరణాలను ఎలా ఉపయోగించుకోవాలో తెలుస్తుంది.

1. మొదటి అధ్యాయము అర్జున విషాదయోగము
2. రెండవ అధ్యాయము సాంఖ్యయోగము
3. మూడవ అధ్యాయము కర్మయోగము
4. నాలుగవ అధ్యాయము జ్ఞానయోగము
5. ఐదవది కర్మసన్యాసయోగము
6. ఆరవది ధ్యానయోగము

ఇది భౌతిక జగత్తుకి సంబంధించినటువంటి విద్య. అంటే మొదటి ఆరు అధ్యాయాలు కనుక మీరు జాగ్రత్తగా అర్ధము చేసుకుంటే మీరు భౌతిక జగత్తులో సాధించలేనిది ఏమిలేదు. దాని తరువాత 7వ అధ్యాయములో జ్ఞానవిజ్ఞానయోగము. 8వది అక్షరపరబ్రహ్మ యోగము. 9వది రాజవిద్య, 10వది విభూతి

యోగము, 11వది విశ్వరూప సందర్శన యోగము, 12వది భక్తి యోగము, ఇది స్వప్నావస్థని ఎలా ఉపయోగించుకోవాలో తెలుపుతుంది, 13వది క్షేత్రక్షేత్రజ్ఞవిభాగ యోగము, 14వది గుణత్రయవిభాగ యోగము, 15వది పురుషోత్తమప్రాప్తి యోగము, 16వది దైవాసురసంపద్విభాగ యోగము, 17వది శ్రద్ధాత్రయవిభాగ యోగము, 18వది మోక్షసన్యాస యోగము. 5వ అధ్యాయములో కర్మసన్యాసయోగమును అర్థము చేసుకున్నాము. 18వ అధ్యాయంలో మోక్షాన్నే సన్యసిస్తాము. భగవద్గీత ఎవరికీ అర్థముకాదు కూడా ఆవుయొక్క, సూర్యుని యొక్క తత్వాన్ని, పృథ్వి యొక్క తత్వాన్ని ఈ మూడు అర్థము చేసుకోవాలి. ఆవుకి మూడు స్వరూపాలు అని చెప్పాము కదా 1.సూర్య కిరణము పేరు 2. వాక్కు 3. పృథ్వి ఈ మూడు స్వరూపాలను అర్థము చేసుకంటే తప్ప భగవద్గీత అర్థముకాదు. సూర్యుడి నుండి 400కిరణాలు భూమిమీదకి వస్తాయి. దాన్ని అర్థము చేసుకున్నాక ఇంకొక 300లు ఇంకొక 300లు. జాగృతావస్థలో ఉన్న వ్యక్తులందరికీ కూడా 100కిరణాలు పనిచేస్తూ ఉంటాయి. స్వప్నావస్థలో ఉన్న వ్యక్తులందరికీ కూడా 100కిరణాలు పనిచేస్తూ ఉంటాయి. సుషుప్తావస్థలో ఉన్న వ్యక్తులందరికీ కూడా 100 కిరణాలు పనిచేస్తూ ఉంటాయి. అవి మనకి తెలిసినటువంటి చేతనత్వాలు. ఇవి కాకుండా ఇంకొకఅవస్థ ఉన్నది. అది తురీయావస్థ. అక్కడా 100 కిరణాలు పనిచేస్తూ ఉంటాయి. ఈ నాలుగువందల కిరణాలు భూమి మీద మనకు ఉపయోగపడే కిరణాలు. ఆ కిరణాలని మనము ఉపయోగించుకోవాలి. దాన్ని ఉపయోగించుకోవటానికే సహస్రనామావళి కాకుండా అష్టోత్తరశతనామావళి పెట్టుకుంటాము. 108 వరకు వెళ్ళగలిగితే ఆ చేతనత్వములోని సంపూర్ణతకు మీరు వెళ్ళగలుగుతారు. వాక్‌శక్తి యొక్క ఆ సంపూర్ణతను మనము పట్టుకోగలుగుతాము. ఎలా పట్టుకోగలుగుతాము. నిత్య జీవితంలో ఆ కిరణాలు మీకు ఇప్పుడు పనిచేస్తున్నాయి. మొట్టమొదటి కిరణము అర్జున విషాదయోగము. మనకి కోరికలు ఎప్పుడు వస్తాయి? నాదగ్గర ఆ వస్తువు లేదు అంటే విషాదము మొదలవుతుంది. విషాదము దేనివల్ల వస్తుంది? సంఖ్యవల్ల. వాడిదగ్గర రెండు టీవీలు ఉన్నాయి నాదగ్గర ఒకటే ఉంది. ఈ సాంఖ్య యోగము అంకెలు వచ్చినవాళ్ళకే కాదు అంకెలు రాని వాళ్ళకి కూడా ఉంటుంది. అందుచేత మూడవ అధ్యాయము కర్మయోగము అయ్యింది. కర్మ చెయ్యగాచెయ్యగా సులువు మార్గాలు తెలుస్తాయి. దాన్ని మనము జ్ఞానయోగము అంటాము. అంటే నాలుగవ అధ్యాయము జ్ఞానయోగము. ఇంకాస్త తెలివితేటలు పెరిగాయి అనుకోండి రుబ్బటం మానేసి రుబ్బటానికి ఒక నౌకరుని పెట్టుకుని అసలు ఆ కర్మ చెయ్యని పరిస్థితులని తెచ్చుకోవచ్చు. ఒక గ్రైండర్‌ని పెట్టుకున్నారనుకోండి రుబ్బుకొనేటటువంటి కర్మను సన్యసింపచేస్తాయి. అంటే యంత్రాలు ఏమి చేస్తాయి? భౌతికముగా మనము చేసే కర్మని సన్యసించవచ్చు. కనుక మనము అందరమూ కర్మసన్యాసస్థితిలో ఉన్నాము. కాని ఈ స్థితినుంచి ఎక్కడకి వెళ్ళాలి? ఆరవ అధ్యాయము ధ్యానస్థితికి వెళ్ళాలి. అక్కడకి వెళ్ళట్లేదు. భౌతిక జగత్తులో మీకు బాధలు వస్తున్నాయి. అర్థమవ్వవలసింది ఏమిటంటే 7వ అధ్యాయము. 7వ అధ్యాయము యొక్క ముఖ్య ఉద్దేశ్యం జ్ఞానము – విజ్ఞానము. జ్ఞానము 5 ఇంద్రియాల ద్వారా వస్తుంది. 5 ఇంద్రియాల ద్వారా వచ్చిన జ్ఞానాన్ని క్రోడీకరించి దాని ద్వారా కొన్ని ఫలితాలను మీరు ఊహించగలిగితే దాన్ని విజ్ఞానము అంటారు. అంటే జ్ఞానము పంచజ్ఞానేంద్రియాల ద్వారా వస్తుంది. విజ్ఞానము పంచజ్ఞానేంద్రియాలు + పంచకర్మేంద్రియాల ద్వారా వచ్చినటువంటిది. ఇలా అవుతుంది కనుక ఇది. ఇది అని అనుకుంటే అది విజ్ఞానము అవుతుంది. అందుచేత 7వ అధ్యాయము

జ్ఞానవిజ్ఞానయోగము. సూర్యుని యొక్క 7వ కిరణము జ్ఞానాన్నీ ఇస్తుంది విజ్ఞానాన్నీ ఇస్తుంది. అర్జున విషాద యోగములో సాధనాత్మకంగా మీరు చేయవలసింది ఏమిటంటే రథంస్థాపయమేచ్యుత ...వింటాడు. అంటే రెండు రకాలుగా మనము ఉపయోగించుకోవచ్చు. ఒకటి కౌరవుల పక్షముగా పయోగించుకోవచ్చు, రెండు పాండవుల పక్షముగా ఉపయోగించుకోవచ్చు. ఉపనిషత్తులతో సహా ప్రతి ఒక్కళ్ళు చెప్పేది ఏమిటంటే సాధన చాలా కష్టమైనది , కత్తిమీద సాము చేస్తే ఎంత కష్టముగా ఉంటుంది. అలా ఉంటుంది. కాని సాధన చేస్తున్నప్పుడు ఆ బాధ ఏమైనా అనిపిస్తుందా మీకు. బాధ అనిపించటం లేదూ అంటే అది సాధన ఎలా అవుతుంది? సాధన యొక్క మొదటి లక్షణమే మనము మరిచిపోయాము. సాధన అంటే రెండువైపులా మీరు బ్యాలెన్స్ చేసుకుంటూ వెళ్ళాలి. మనము ఎక్కడా ఏమి బ్యాలెన్స్ చేసుకోవటం లేదు. కాని ఆధ్యాత్మిక జగత్తులో నీవు సాధన మొదలెట్టావు అంటే నీకు అనుమానాలు రావటం మొదలెడతాయి. జపం చేస్తే అనుమానాలు రావు. అనుమానాలు రావటం లేదు అంటే ఒకటి మీరు మహాయోగులైపోయి అయినా ఉండాలి, లేకపోతే సాధన చెయ్యకుండా అయినా ఉండాలి. ఒక మొబైల్ ఫోను ఉంటే దాన్ని వాడకం గురించి తెలిసిన వాడు చెప్పాలి లేకపోతే దాన్ని గురించి నీకు తెలియదు కదా! అలాంటిది ఆధ్యాత్మిక విద్యలో ప్రతి ఒక్కళ్ళు సలహాలు ఇచ్చేవాళ్ళే. పోని వాళ్ళు ఏమన్నా సాధన చేస్తున్నారా అంటే అదీ ఉండదు. ఇది మన భారతీయ ఆధ్యాత్మికతలో వచ్చేటటువంటి లోపమే మొన్న ఎవరో ఒక పుస్తకము ఇచ్చారు. అందులో హిట్లర్ మన ఆంధ్రప్రదేశ్ నుం భారతీయ యోగవిద్యను తెలిసినవాడిని తీసుకొని వెళ్ళి అతని యొక్క జ్ఞానాన్ని చాలా చాలా ఉపయోగించుకున్నాడట. అతని మాట వింటున్నంత కాలము హిట్లర్ గెలుస్తూనే వచ్చాడు. కొంతకాలం తరువాత అతని మాట వినలేదు. అప్పుడు అతను ఓడిపోయాడు.

గురువులందరూ చెప్పేది ఏమిటంటే మేము నేర్చుకున్నటువంటి విద్య మొత్తము గీతలో ఉన్నది. చివరికి రాజకీయనాయకుడు గాంధీజీ కూడా. గాంధీజీ గొప్ప యోగియే! అతని యోగత్వము గురించి మనం మాట్లాడం. రాజకీయంలో ఏదైనా ఒక సమస్య వస్తే దాని నుంచి నేను ఎలాగ బయటపడాలి అని అనుకున్నప్పుడు భగవద్గీత తెరిచేవాడిని. నా సమస్యకు పరిష్కారము వచ్చేదని రాసుకున్నాడు ఒకచోట. మరి మనసమస్యలకి గీత నుండి పరిష్కారము వస్తుందా? మనకి ఒక నమ్మకము ఉన్నది. వాళ్ళు అబద్ధం చెప్పటంలేదు. వాళ్ళు కచ్చితముగా మేము గీత నుండే అంతా జ్ఞానాన్ని సంపాదించుకున్నాము అన్నారు.

అరవిందో ఒక సంవత్సరము పాటు జైలులో ఉన్నాడు అక్కడ ఆయనకి లోపల నుంచి ఒక ప్రేరణ వస్తుంది. భగవద్గీత చదువు అని. జైలులో ఉన్నాడు. ఇంకొక పని ఏమిలేదు. భగవద్గీత చదవటం మొదలెట్టాడు. అక్కడ అతని పని ఏమిటి ప్రాణాయామము చేసుకుంటూ ఉంటాడు, ధ్యానము చేసుకుంటూ ఉంటాడు. ఇదీ ఆయన కార్యక్రమము. మొదలుపెట్టిన మూడు, నాలుగు రోజులలో ఆయనకి ఒక వాక్కు వినిపిస్తుంది. భారతదేశానికి నేను స్వాతంత్రము ఇవ్వబోతున్నాను. ఆ మాట అన్నది ఎవరు శ్రీకృష్ణుడు. నీప్రయత్నమువల్ల ,గాంధీప్రయత్నము వల్ల స్వాతంత్ర్యము రావటంలేదు. కచ్చితంగా నేనే భారతదేశానికి స్వాతంత్రము ఇవ్వబోతున్నాను. ఎందుకు ఇవ్వబోతున్నాను భారతదేశము యొక్క ఆధ్యాత్మిక సనాతన విద్య ప్రపంచానికి అందచెయ్యాలి. అది భారతీయులు మాత్రమే అందచేయగలరు. కనుక నేను భారతదేశానికి స్వాతంత్రము ఇస్తున్నాను. అందుచేత నేను జైలులో కూర్చొన్నాను. ఇవల్యూషన్‌లో నేను చెయ్యట్లేదు అని బాధపడకు. భారతదేశానికి స్వాతంత్ర్యము నేను ఇస్తున్నాను. నువ్వు చెయ్యవలసింది

ఏమిటంటే ఈ విషయాన్ని భారతదేశానికి చెప్పు. భారతదేశము యొక్క సనాతనధర్మాన్ని ప్రపంచానికి అందచేసే బాధ్యత భారతదేశానిదే. ఎందుచేత ఆ సంస్కృతి, సంస్కారములు మనలో ఉన్నాయి. మీ సనాతన కర్మ వల్ల నీకు కష్టము వచ్చింది అంటే భారతీయుడు ఒప్పుకుంటాడు. మనకి ఇన్‌డైరెక్టుగా అర్ధమవుతుంది మనము చేసే పనికి ఫలితమే ఈ కర్మ అని అర్ధమవుతుంది. ఇతరుల యొక్క ఫలితము కాదని. నేను జైలులో ఇరుక్కుపోయాను ఏమి చెయ్యలేకపోతున్నానని బాధపడకు అని శ్రీకృష్ణుని వాక్కు మొదటి 5 రోజులలో అరవిందోకి వినిపిస్తుంది. ఇంకొన్నాళ్ళు గడచిపోయాక వివేకానంద యొక్క వాక్కు వినిపిస్తుంది. నేను కొన్ని ఆధ్యాత్మిక సత్యాలను అనుభూతి చెందాను. శ్రీరామకృష్ణ పరమహంస అనుగ్రహముతో భారతదేశపు భవిష్యత్‌ను రూపకల్పన చేస్తున్నప్పుడు కొన్ని కారణాలవలన నా శరీరాన్ని వదిలేయవలసి వచ్చింది. అందుచేత నేను కొన్ని కారణాల వలన శరీరము వదిలేశాను. అందుచేత ఈ మానసిక స్థితిలో ఉండి ఈ జ్ఞానాన్ని ఈ విధముగా అందచెయ్యి అని 15 రోజులపాటు వివేకానంద వాక్కు వినిపిస్తుంది.

తర్వాత ఆయన సావిత్రీ అనేటటువంటి అద్భుతమైన గ్రంధములో ఎలాగ ఆయన సాధనలు చేశాడు, ఆ సాధన నుంచి అద్భుతమైన మానసిక స్థితులు ఎలాగ వచ్చాయి అన్నది ఈ గ్రంధములో పొందుపరచారు. కాని ఆయన రోజూ అనుకుంటూ ఉండే వాడు, గీత పారాయణ చేశాను కనుక నాకు ఈ అనుభూతులన్నీ వచ్చాయి అని. జైలులో ఉన్న అతనికి గ్యారెంటీగా ఉరిశిక్షపడుతుందని తెలుసు. అలాంటి వాడు జైలులో కుర్చొని ధ్యానము చేసి పొలిటీషియన్ అరవిందో నుంచి మహాయోగి అరవిందో వరకు ఎదిగాడు. మనకి కష్టాలు ఏమి ఉన్నాయి. ఆయనతో పోల్చిచూసుకుంటే ఖచ్చితముగా హాయిగా ఉన్నాము. కాని ఆ గీతను చదవటం చేతగావటం లేదు. గీతను ఉపయోగించుకోవటం చేతగావటంలేదు. ఒక మూడు నాలుగు నెలల తరువాత ఒక విచిత్రమైన అనుభూతి వచ్చినది ఆయనకి. ఏది చూసినా శ్రీకృష్ణుడిలాగానే కనిపిస్తుంది. అది జైలు కదా చుట్టూ హంతకులు ఉన్నారు. ఆ హంతకులలో ఉన్న మానవత్వము బయట ఉన్న వ్యక్తులలో చూడలేదు అని అరవిందో అంటాడు. ఈ జైలులో ఉన్నటువంటి వాళ్ళే భారతదేశమును ఒక సమగ్రమైనదిగా మారుస్తారు. " వాసుదేవ సర్వమితి " అంటే ఆ వాసుదేవతత్త్వాన్ని పొందగలిగాడు అరవిందో జైలులో సాధన చేసుకుంటూ. కేసు నడుస్తూ ఉంది, నేనేనయ్య ఇదంతా కూడా నడిపిస్తుంది అని శ్రీకృష్ణుడు అరవిందోతో చెబుతాడు. అందుచేత చెవులు నలిపి నేను జైలులో పెట్టాను . నోరు మూసుకొని సాధన చెయ్యి అన్నాడు. నువ్వేమి చెయ్యవద్దు ,జరిగేది ఏదో నేను చూసుకుంటాను అన్నాడు. ఏం జరిగిందో మీకు తెలుసు కదా, ఒక సంవత్సరము తరువాత ఆయన బయటకు వచ్చాడు. ఇదంతా నేను ఎందుకు చెబుతున్నాను అంటే గీతను కరెక్టుగా చదివిన వ్యక్తి మహాపురుషుడు అవుతాడు అని చెబుతూ ఇది చెబుతున్నాను. నువ్వు ప్రయత్నించక్కరలేదు ఆ శ్రీకృష్ణుడు నిన్ను లాక్కొని వెళతాడు.

అనన్యా శ్చిన్తయన్తో మాం యే జనాః పర్యుపాసతే ।
తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహామ్యహం ॥

సాధనలు అవి కూడా ఆయనే చెబతాడు.॰ ' కృష్ణం వందే జగద్గురుం' అందుచేత శ్రీకృష్ణుని యొక్క జగద్గురు స్థితి సూర్యుని యొక్క ప్రకాశకిరణాలతో ఏర్పడిన ఆ ప్రశాంతస్థితి .సూర్యుడికి కూడా ఆ శక్తి ఎందుకు వచ్చిందీ అంటే శ్రీ కృష్ణుడు చెప్పాడు కనుక .యోగవిద్య ముందు సూర్యుడికి చెప్పాను. అంత

అద్భుతమైన విద్య  ముందు యోగవిద్యను ముందు సూర్యుడికి చెప్పాను అంటారు శ్రీకృష్ణుడు. అంత అద్భుతమైన విద్యను మనము ఎలా చదువుకుంటున్నాము. ఒక సాధనగా, ఒక సైన్సుగా, విజ్ఞానముగా చేస్తే ఫలితాలను ఇచ్చేటటువంటి విజ్ఞానముగా అంటే అర్థము ఏమిటీ ?ఇలా చేస్తే ఇలా ఫలితాలు రావాలి. అలాంటి ఫలితాలు వచ్చే విధంగా మనము  భగవద్గీతను చదువు కుందాము.

20-12-04  రెండవ స్పీచ్

ఓం............

ఓం............

ఓం............

గురుర్బ్రహ్మా గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః ।
గురుస్సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవేనమః  ॥
అఖండ మండలాకారం వ్యాప్తంయేన చరాచరమ్ ।
యత్పదం దర్శితంయేన తస్మైశ్రీ గురవేనమః ॥

భారతదేశంలో పుట్టిన మనకి ఒక విశేషమైనటువంటి బాధ్యత వున్నది. అది మనము అర్థము చేసుకోవటానికి ప్రయత్నించాలి. నేను చెప్పే విషయాలు క్రొత్తవిషయాలు మాత్రం కావు. కాని క్రొత్త దృష్టి కోణముతో చూడవలసి వుంటుంది. ఓల్డువైన్ ఇన్ న్యూ బాటిల్. సనాతన భారతీయ సిద్ధాంతాలను ఆధునికతకు అనుగుణ్యముగా మనము మలచుకోవాలి. ఈ మలచుకొనే ప్రక్రియ  చాలా సంవత్సరాల క్రిందట మొదలయ్యింది. శ్రీరామకృష్ణపరమహంస యొక్క ఆవిర్భావముతో  భారతీయతకు ఒక నూతన ప్రాణం ఏర్పడింది. భగవంతుడు ఉన్నాడా? అనే అనేక మంది ప్రశ్నలకు జవాబు – 'ఉన్నాడు. నేను చూశాను మీకు చూపించగలను' అని చెప్పగలిగేటటువంటి సామర్థ్యము గల వ్యక్తి ఆయన. శ్రీరామకృష్ణపరమహంస భారతదేశము ద్వారా మానవజాతికి అందించినటువంటి ఒక మహత్తరమైనటువంటి ఆయుధము. ఆయుధము అని ఎందుకు అంటున్నాను అంటే ఆ భగవంతుడి యొక్క ఆయుధమే లేకపోతే సృష్టిలో మనము జీవించలేము. అది మనం పెద్దగా ఉపయోగించటంలేదు. శ్రీరామకృష్ణపరమహంస ' భగవంతుడిని నేను కళ్ళారా చూస్తున్నాను, భగవంతుడితో నేను మాట్లాడుతున్నాను, భగవంతుడు నన్ను ఎలా జీవించటమంటే నేను అలాగ జీవిస్తున్నాను అని నిరూపించాడు.

వివేకానంద దానిని ముందుకు తీసుకొని వెళ్ళాడు. దానిని అవగాహన అయ్యేటట్లు చేశాడు. చేశాక ఏమి చెప్పాడు. అభయము అనేది నువ్వు ముందు నేర్చుకోవాలి. అభయము ఎప్పుడు ఉంటుంది? నీ వెనకాతల ఒక మహత్తరమైన శక్తి ఉంది అని తెలిసినప్పుడు నీకు అభయము ఉంటుంది. అందుచేత ఆ భగవత్ శక్తే నా వెనకాతల ఉన్నది అని నీకు అర్థము అయినప్పుడు నీకు సహజముగానే అభయం

వచ్చేస్తుంది. భారతీయులకు మానసికమైనటువంటి బలహీనత చాలా ఉంది. కొన్ని వేల సంవత్సరాల క్రితము మనము విదేశీపాలనలో ఉన్నాము. కొన్నాళ్ళు మొగలులపాలనలో, కొన్నాళ్ళు బ్రిటీష్‌పాలనలో ఉన్నాము. కాని ఇక్కడ ఇంకొకమాట కూడా చెప్పాడు రామకృష్ణపరమహంస. వాళ్ళు విదేశీయులు కాదు. వాళ్ళ మతాలు విదేశీమతాలు కాదు. చాలా జాగ్రత్తగా అర్థము చేసుకోండి చాలా గందరగోళం ఎక్కడ అవుతుంది అంటే శ్రీరామకృష్ణపరమహంసని మనము అర్థము చేసుకోలేదు. శ్రీరామకృష్ణపరమహంసని అర్థము చేసుకోకుండా మిగతా గురువులని అస్సలు అర్థము చేసుకోలేము. ఎందుచేతంటే మిగతా గురువులందరూ కూడా రామకృష్ణ పరమహంస సిద్ధాంతముతో క్రొత్తపుంతలు త్రొక్కారు. ఏమిటా సిద్ధాంతము? మనిషికి అతనికి అవసరమైన భాగవతవిద్య స్థాపించబడింది. స్వాతంత్ర్యము మన జన్మహక్కు అని మనము ఎలా అంటున్నాము. నువ్వు భగవంతుడిని ఏ రూపముతో ప్రార్థిస్తున్నావు అన్నది నీ ఇష్టము. ప్రశ్న నువ్వు భగవంతుడిని ఎలాగ ప్రార్థిస్తున్నావు అన్నది కాదు ముఖ్యం. భగవంతుడిని పొందగలిగావా అన్నది ముఖ్యం. మన దెబ్బలాటలన్నీ దేనిమీద ఉన్నాయి. విధానాల మీద ఉన్నాయి. భగవంతుడిని పొందటానికి అవి ఎలా ఉపయోగపడతాయి అన్నది మనము చూసుకోవట్లేదు. శ్రీరామకృష్ణపరమహంస చూపించాడు దీన్ని. క్రిస్టియన్‌గా భగవంతుడిని పొందవచ్చు. ముస్లిమ్‌గా భగవంతుడిని పొందవచ్చు. ముస్లిమ్ సాధన చేస్తున్నపుడు ఆయనకు దేవాలయాలకు వెళ్ళాలనిపించేది కాదట. విగ్రహాన్ని చూస్తే ఒళ్ళు మండిపోయేదట. ఆవిధానంలో మూడే మూడు రోజుల్లో ఆయన ఆ స్థితికి వెళ్ళిపోయాడు. ఆయన భారతీయవిధానాలలో ఏ భగవతత్వాన్ని అనుభూతి చెందారో అదే భగవతత్వాన్ని అన్ని విధానాలలో కూడా అనుభూతి చెందుతున్నాను అని ఆయన చేసి చూపించాడు, అనుభవించి చూపించాడు, సాధించి చూపించాడు. మనకిది అర్థం అవ్వాలి ముందు.

ఇదే అర్థమైతేనేగాని ఈ గీత, గోవు ఈ రెంటిని మనం అర్థం చేసుకోలేం. గోవును అర్థం చేసుకోవాలన్నా, భగవద్గీతను అర్థం చేసుకోవాలన్నా, శ్రీరామకృష్ణపరమహంస యొక్క ఈ మాటను మీరు చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. ఏ ధర్మానుసారులైన మీరు చివరికి చేరేటటువంటి ఆ సర్వోచ్ఛస్థితి ఏమిటి అంటే సచ్చిదానందదాయకమైనటువంటి స్థితి. ఆ స్థితికి వెళ్ళటానికి మనము ప్రయత్నము చేయటంలేదు. భగవంతుడి దగ్గరకు కాని దేవుడి దగ్గరకి కాని ఎందుకు వెళుతున్నాము? మన కోరికలు తీర్చుకోవటానికి. ఆ స్థితి గురించి మనకి అసలు పట్టటంలేదు. భగవతత్వము గురించి అసలు మనము మాట్లాడటం లేదు. తప్పు అది జరుగుతున్నది. ఒక విద్యార్థి వైద్యము నేర్చుకోవటానికి కాలేజీలో చేరాడు. కాలేజీలో చేరినప్పుడు నాకు రోగులు వస్తే డబ్బులు ఇస్తారు. దానితో నేను ఇల్లు కట్టుకుంటాను, ఆ డబ్బులతో చదువుకుంటాను, పెళ్ళి చేసుకుంటాను మా పిల్లలికి చదువు చెప్పిస్తాను అని అనుకుంటాడు. అతను ఎందుకు చదువుతున్నాడు అక్కడ. పెళ్ళికోసము, పిల్లలికోసము కాదు. వైద్యరంగములో ఆ వైద్యవిధానము వాడికి వైద్యవిద్యను అందిస్తోంది. వైద్యవిధానము నేర్చుకుంటున్నపుడు భార్య,పిల్లలు, కోరికలు అవి కాదు నువ్వు కోరవలసినది . వైద్యవిధానము నేర్చుకునేటప్పుడు మీరు ఏం నేర్చుకోవాలి? మనిషికి ఏ రోగము వస్తే ఏ విధముగా నేను మందు ఇవ్వగలను, మనిషికి ఎలా సహాయపడగలను అన్నది నేర్చుకోవాలి. నేర్చుకొని బయటికి వచ్చాక ఏం జరుగుతుంది. ఆ విద్యనే నేర్చుకుంటూ, మనుషులకు సహాయపడుతూ నీ కోరికలన్నీ తీర్చుకుంటున్నావు. కోరికలు తీరటమే కాదు, పేరు ప్రతిష్టలు

కూడావస్తాయి. నువ్వు వెళ్ళిన చోట డాక్టరుగారు మీ వలన కదా నా ప్రాణాలు నాకు లభించాయి అని దేవుడితో సమానముగా కీర్తిస్తారు.

అలాగే దేవాలయానికి వెళ్ళినపుడు ఆ విద్య నేర్చుకోవాలి మనం? భాగవత విద్య నేర్చుకోవాలి మనం. ఆ భాగవత విద్య అంటే ఏమిటో మర్చిపోయాం. భాగవతం అంటే మర్చిపోయాం. దానికి ఆధారంగా భారతదేశానికి స్వాతంత్ర్యం రావాలి అని అనేకమంది మహాత్ములు ప్రయత్నించారు. చరిత్రలో మొట్టమొదటిసారిగా స్పష్టమైనటువంటి రూపురేఖలు ఎవరైనా ఇచ్చారా అంటే కబీరుదాసు అనేటటువంటి ఒక మహాత్ముడు ఇచ్చారు. 13 వ శతాబ్దం 1250 ఆ ప్రాంతంలో ఆయన మొదలుపెట్టారు. ఆయన ఏం చెప్పాడు? ఎవరు ఏవిధంగా పూజించినా కూడా ఆ భగవంతుడినే పూజిస్తున్నారు.

మేము హిందువులమని, మీరు ముస్లింలని కొట్టుకోకండి. ఆయన చెప్పింది పూర్తిగా చెప్పదలచుకుంటే ఇంతే ఇంకేం చెప్పలేదు ఆయన. ఆయనకి ఇరువర్గాలవారు శిష్యులుగా ఉండేవారు . ముస్లిములు శిష్యులుగా ఉండేవారు, హిందువులు శిష్యులుగా ఉండేవారు. సరే గలాటాలుతప్పవు కదా ! హిందూరాజు కాశిలో ఉండేవాడు. ఆ హిందూరాజుకి అందరూ ఏం చెప్పారంటే ఈయన అంతా గందరగోళం చేసేస్తున్నాడు. ఒకసారి రాముడు అంటాడు. ఒకసారి అల్లా అంటాడు. ఇంతకీ ఏం చెప్తున్నాడో మాకేం అర్థం అవట్లేదు అంటే ఆ రాజు అయితే ఏం చేద్దాం అంటాడు. ఇలాంటి మనిషి బ్రతకకూడదు అన్నారు. కబీరులాంటి వ్యక్తి బ్రతకకూడదు అన్నారు. సరే అందరూ కల్సి ఇనుపసంకెళ్ళతో పెద్దబండరాళ్ళు కట్టి గంగానదిలోకి తోసేద్దాం అంటారు. అంతే తాళ్ళుకట్టి నీటిలోకి తోసేసారు. తోస్తే ఏమైంది? ఆయన మళ్ళీ ఒడ్డునే ఉన్నారు. కట్లు అవన్నీ తీసేసుకున్నాడు. సరే ఇంకేం చేయగలడు రాజు. చంపితే వీడు చావటంలేదని వదిలేశాడు. కాని ఏ గురువునైనా చంపాలి అంటే శిష్యులు చంపగలరు తప్ప బయటివారు చంపలేరు. గురువు ఎలా నాశనమవుతాడు అంటే శిష్యులవల్లనే నాశనమవుతాడు. శరీరం వదిలేశాడు కబీరుదాసు. ఆయన పార్థివ శరీరాన్ని ఒక మంచం మీద పడుకోబెట్టి దుప్పటి కప్పివుంచారు. సమాధి చేయాలా, దహనం చేయాలా? దహనం చేయాలని హిందువులు, సమాధి చేయాలని ముస్లిములు. ఈ గొడవంతా నాకెందుకు అనుకున్నాడేమో ఆయన మాయమైపోయాడు. పార్థివ శరీరం మీద నుంచి దుప్పటి తీయగానే అక్కడ కొన్ని మల్లెపూలు ఉన్నాయి. అందులో సగం మల్లెపూలను మేం దహనం చేస్తామని హిందువులు, సగం మల్లెపూలను మేం సమాధి చేస్తామని ముస్లింలు వాదించుకున్నారు. గురువు చెప్పింది అర్థం చేసుకోండి కాని, ఆయనను సమాధి చేస్తే ఎంత, చేయకపోతే ఎంత? నీళ్ళలో ముంచేసి చంపేద్దామని ప్రయత్నిస్తే చావకుండా ఒడ్డుకు వచ్చేసినటువంటి వ్యక్తికి మీరేం చెప్పగలరు. అది జాగ్రత్తగా అర్థం చేసుకోండి.

గురువు ఎప్పుడు శరీరాన్ని వదిలేస్తాడంటే – ఇంక నేను చెప్పింది వినేవాళ్ళు ఎవరు లేరు, ప్రపంచంలో నేను చెప్పదలచుకున్నది చెప్పేశాను. ఇంక క్రొత్తవారు ఎవరు నా మాట వినేవాళ్ళు లేరు అనుకున్నపుడు శరీరాన్ని వదిలేస్తాడు. అంటే ఈ ప్రయత్నం అక్కడినుంచి కొనసాగించాడు. 13వ శతాబ్దం నుంచీ ఈ గందరగోళాలు కొనసాగుతూనే ఉన్నాయి. శ్రీ రామకృష్ణపరమహంస వచ్చి ఏం చేశాడు. ఇన్ని కాదయ్యా, ఇన్ని చేసినా కూడా నువ్వు చివరికి ఎక్కడకి వెళతావు? అంటే భగవంతుడి దగ్గరకే వెళతావు. ఏ మతము ఆచరించినా కూడా చివరికి నువ్వు ఎక్కడికి వెళ్ళాలి అంటే భగవంతుడి దగ్గరికే. అందుచేత ఈ

మతాల జోలికి వెళ్ళకండి. నువ్వు భగవంతుడిని చూడగలవా? చూడలేవా? అన్నది చూసుకోండి అన్నారు. కొంతమందికి అర్ధం అయినట్లుందది. వివేకానంద భారతదేశంలో చెప్తే భారతీయులు ఎవరు వినలేదు. 8 ఏళ్లు ఆయన కన్యాకుమారి నుండి హిమాలయాలకు, హిమాలయాల నుండి కన్యాకుమారికి తన గురువు శ్రీ రామకృష్ణపరమహంస చెప్పినటువంటి ఈ బోధనను అందచేయటానికి వెళ్ళాడు. భారతదేశములో ఎవరూ వినలేదు. చివరికి కన్యాకుమారిదగ్గర కూర్చోని ఆలోచిస్తున్నాడు. ఇంక నేను ఏమి చేసేది గురుదేవా! నువ్వు మతాలన్నీ ఒకటే ప్రతిదాంట్లోను జీవుడు ఉన్నాడు అని చెప్పావు. నాకు అనుభూతి కూడా ఇచ్చావు. మా స్నేహితులకి కూడా అనుభూతిని ఇచ్చావు.మేము అంతా ఒక్కొక్క చోటుకి వెళ్ళి చెప్పటానికి ప్రయత్నం చేస్తున్నాము, కాని ఎవ్వరు వినటంలేదు ఏంచేయాలి?

అప్పుడు ఆయనకి స్ఫురణవచ్చింది. చెప్పవలసింది ఇక్కడ కాదు. చెప్పవలసింది అక్కడ అని. అంతే విదేశాలలో విజయభేరి మోగించాడు. నేను చెయ్యవలసింది చేసేశాను. మీరు చెయ్యవలసింది ఓంకారమందిరాలు నిర్మించాలి. ఇన్ని మందిరాలు అక్కర్లేదు, ఇన్ని మతాలు మనకి అక్కర్లేదు. మనిషికి అవగాహన వస్తే ఇన్నిమతాలు కూడా అక్కర్లేదు. కావలసింది ఏమిటి అంటే భగవత్ శక్తిని ఉపయోగించుకోవటం. మతము యొక్క ఉద్దేశ్యము,ధర్మము యొక్క ఉద్దేశ్యము ఏమిటి అంటే భగవత్‌శక్తిని మనము ఉపయోగించుకోవాలి. భగవత్‌శక్తిని ఉపయోగించుకోవాలి అంటే ఆ భగవత్‌శక్తి యొక్క నియమాలు మనకి తెలియాలి. ఇప్పుడు ఎలక్ట్రికల్ ఇంజనీర్ ఉన్నాడనుకోండి. ఎలక్ట్రిక్ శక్తిని అతను ఎలాగ అర్ధము చేసుకోగలుగుతున్నాడు? ఎలక్ట్రిసిటీ యొక్క నియమాలు తెలుసుకనుక. లైట్‌తో టన్నుల టన్నుల బండలని ముక్కలు చేసేస్తాము. ఇంతా చేస్తే అదేంటి అంటే లైట్. ఒక కాంతి కిరణాన్ని మీరు ఉపయోగించుకోగలిగితే మన పృథ్వీ గ్రహాన్ని ఇటునుంచి అటు కోసేయవచ్చు. ఆ కాంతి కిరణాన్ని మన సంస్కృత భాషలో 'గో' అని అంటాము. అది సూర్యుడి నుంచి వచ్చేటటువంటి అనేక కిరణాలలో ఒక కిరణము యొక్క పేరు' గో'. వివేకానంద గురించి చెబుతున్నాను. వివేకానంద ఏమనుకున్నాడు అంటే ఆనాడు ఉన్నటువంటి యువకులకు ఓంకార మందిరాలే ఉండాలి తప్ప ఇంక ఏమి ఉండకూడదు అన్నాడు. ఎందుకు అంటే? సూర్యుని యొక్క కిరణాలలో మూడు రకాలైనటువంటి కిరణాలు సంపుటీకరణచెందితే వచ్చే ఆ-ఉ-మ అనే ఓంకారముతో' ఓంకార మందిరము'ఏర్పాటు చేయండని చెప్పాడు.

400 కిరణాలు ఒక సమూహము, 300 కిరణాలు ఇంకొక సమూహము, ఇంకొక 300 కిరణాలు మరొక సమూహము. ఇవి సూర్యుని యొక్క సహస్రకిరణాలు. ఓంకారము యొక్క అ - ఉ - మ అంటే మనము భగవత్ శక్తి ఎక్కడ నుంచి పొందవచ్చు అనగా చివరికి తేల్చింది ఏమిటి అంటే సూర్యుని నుంచి మాత్రమే నువ్వు భగవంతుని యొక్క శక్తిని పొందగలవు. సూర్యుడి దగ్గర నుంచి వచ్చేటటువంటి కాంతి భగవంతుని యొక్క కాంతే అని చెప్పటానికే గీతలో శ్రీకృష్ణుడు ఏమి చెప్పాడంటే

ఇమం వివస్వతే యోగం ప్రోక్తవా నహ మవ్యయమ్ ।
వివస్వాన్మనవే ప్రాహ మను రిక్ష్వాకవే బ్రవీత్ ॥

యోగవిద్యను నేను మొట్టమొదట సూర్యుడికి చెప్పాను అని. అందుచేత యోగవిద్య నేర్చుకోవటమంటే సూర్యకిరణవిద్య నేర్చుకోవటము. ఏమతస్తుడు అయినా, అతనికి ఖచ్చితంగా

కావలసింది నీరు, సూర్యుడు. వైజ్ఞానికులు అందరూ కూడా ఈ గ్రహాలని వాటిని చూస్తున్నప్పుడు నీరు ఉందా లేదా అని చూస్తారు. ఒక గ్రహము మీద నీరు ఉంటే ఖచ్చితముగా అక్కడ జీవితము వుంటుంది. లేకపోతే అక్కడ జీవితము కొనసాగించేటటువంటి పరిస్థితులు ఉంటాయని శాస్త్రవేత్తల నమ్మకము. అందుచేత అక్కడ కూడా మూడు కిరణాలు ఉపయోగపడతాయి. పృధ్వి అనేటటువంటి కిరణము, జలము అనేటటువంటి కిరణము, సూర్యుడు అనేటటువంటి కిరణము. కిరణము అనేటటువంటి దానికి సమూహములు అనే అర్ధము కూడా ఉన్నది. అందుచేత వివేకానంద యొక్క కోరిక భారతదేశములో ఈనాటికీ మనకి అర్ధము కాలేదు. ఆయన ఓంకార మందిరాలు నిర్మించమని కోరాడు అని కూడా మనకి తెలియదు.

మనము పెద్దపెద్ద వాళ్ళ జీవితచరిత్రలు చదువుతున్నప్పుడు వాళ్ళ యొక్క చివరి కోరిక ఏమైనా ఉంటే మన ప్రయత్నము ఏమవుతుంది. దానికి తగినట్టు మనం ప్రయత్నిస్తాము. కాని వివేకానందకి ఆ కోరిక ఉన్నది అని మనకి తెలియదు. ఆయన్ని దహనము చేశేశాక ఆయన అస్తికలు ఉన్నచోట మాత్రము ఓంకార మందిరాలను కట్టారు. అంతవరకు అది ఆనందదాయకమైనటువంటి విషయమే. కాని ఆ మందిరాన్ని ఎవరు ఉపయోగించుకోవటంలేదు. ఇదంతా ఎందుకు జరుగుతుంది అంటే మనము మహాత్ముల యొక్క పేర్లయితే చెప్పుకుంటున్నాము కాని ఆ మహాత్ములు ఏమి చెబుతున్నారు అన్నది అర్ధమే చేసుకోవటం లేదు. అంటే మెడికల్ కాలేజీలో చేరిన స్టూడెంట్ మొట్టమొదట ఏమి నేర్చుకోవాలి అంటే తెల్లకోటు వేసుకోవడం. అందుచేత వాడు ఏం చేస్తాడు వెళ్ళిన దగ్గర నుంచి తెల్లకోటు వేసుకుంటాడు. మళ్ళా సాయంత్రము ఇంటికి వచ్చాక తెల్లకోటు తీసివెయ్యాలి. దాని తరువాత స్టెతస్కోపు వ్రేలాడతీసుకుంటాడు. మనకి బయటికి కనిపించేది ఇంతే.

మనము మన దేవాలయాలలో కూడా అర్చనలు ఇలానే చేస్తున్నాము. బయటకి కనిపించేది చేస్తున్నాము తప్ప దానిలోని జ్ఞానాన్ని మనము మరచిపోయాము. డాక్టర్ స్టెతస్కోపు పెట్టి చూసినప్పుడు దాని వెనకాతల కొన్ని వేల సంవత్సరాల సాధన ఉన్నది. స్వాధ్యాయము ఉన్నది, జ్ఞానోపార్జన ఉన్నది. ఆ జ్ఞానోపార్జన యొక్క ఫలితము ఈ కర్మకాండ. ఆ జ్ఞానోపార్జనని ఉపయోగించుకోవటానికి కర్మకాండ ఇంతే. ఏ రోగి వచ్చినా అంతే. పంచోపచార పూజ చేసినట్లు ఏదో నాలుగు అయిదు మంత్రాలు చదివి ఏదో చేస్తాము తప్ప,దాని వెనకాతల ఉన్నటువంటి జ్ఞానము లేదు. కనుకే ఇలా నిర్వీర్యమై ఏమి చేతకాని దద్దమ్మలము అయిపోయాము. అందుచేత కాస్త అవగాహన చేసుకొని ముందుకు వెళ్ళదలచుకున్నవారికి భారతదేశీయులైనటువంటి వారికి మొట్టమొదట గో అనే శబ్దము అర్ధము అవ్వాలి. ఆ శబ్దము అర్ధము చేసుకోలేకపోతే, దానివెనకాతల ఉన్నటువంటి భావనని నువ్వు అర్ధము చేసుకోలేకపోతే, నువ్వు భారతీయుడివికావు. అంటే అర్ధము ఏమిటి? రోగికి మందు ఇచ్చి అతని ఆరోగ్యము చేకూర్చాలి అన్న భావనలేకపోతే ఆ వ్యక్తి వైద్యుడైనా, వైద్యుడు కానట్లే. వైద్యవృత్తి వెనకాతల ఉన్నటువంటి ఆ భావన ‘ గో’– వెనకాతల ఉన్నటువంటి భావనే భగవంతుడికి ఆధారము. అది అర్ధము చేసుకుందాము మనము.

గో’ అనే శబ్దానికి చాలా అర్ధాలున్నాయి.శ్రీ అరవిందో‘ గో ’అనే శబ్దానికి 128 అర్ధాలు వున్నాయిఅన్నాడు. గో’ అంటే అర్ధము సూర్యుడి నుంచివచ్చే ఒక కిరణము. సూర్యుడి నుంచి అనేక కిరణములు వస్తాయి.

సూర్యుడి నుండి వచ్చే గో అనే కిరణములో మళ్ళీ మూడు శక్తులు ఉన్నాయి. ఆ మూడు శక్తులను మనము వేదమాత, దేవమాత, విశ్వమాత అంటాము. గో అనే ఒకే సూర్యకిరణం మూడు భాగాలుగా మారుతుంది. అందుకే దానిని లేసర్ అంటాము. ఒకేరకముగా ప్రకంపన చేసే సూర్యకిరణాన్ని లేసర్ అంటాము. మామూలు కిరణాలు అన్ని వైపుల వెళతాయి. లేసర్ కిరణం ఒకే వైపుకు వెళుతుంది. ఇంకొకటి మనవాళ్ళు చెప్పింది ఏమిటి అంటే సూర్యుడి యొక్క ప్రతి కిరణము కూడా ఏదో ఒక శరీరములో ఎక్కువగా స్పందిస్తుంది. సూర్యుడిని ఉపయోగించుకున్నటువంటి మన పూర్వీకులు వాళ్ళకి అవసరమైనదంతా కూడా సూర్యుడి నుంచే సంపాదించుకున్నారు. రావణాసురుడితో యుద్ధము ఎలాగ చెయ్యాలో తెలియక రాముడు అవస్థపడుతుంటే అగస్త్యుడు వచ్చి ఆదిత్యహృదయం చెప్తాడు. మూడుసార్లు ఇది చదివు, నువ్వు రావణాసురుడిని చంపేస్తావు అంటాడు. మరి ఆ ఆదిత్య హృదయం మనం చదువుతున్నాము. మరి మనకి ఏమీ రావటం లేదు. దానికి కారణం ఏమిటంటే ఆదిత్యహృదయం వెనకాతల ఉన్నటువంటి ఆ విజ్ఞానాన్ని మరచిపోయాము. సూర్యుడి దగ్గర నుంచి ఒక శమంతకమణి ఆవిర్భవించింది. అది రోజుకి 21పుట్ల బంగారం దానంతట అదే ఇస్తుంది. పూజ్యగురుదేవులు శ్రీరామశర్మ ఆచార్య ఒక గ్యారెంటి ఇచ్చారు. మీరు చేసినటువంటి గాయత్రీ మంత్రము ఫలించింది అనటానికి నిదర్శనం రాబోయే రోజులలో ఆయుర్వేదము, బంగారము తయారుచేసేవిద్య ఇవి రెండు కూడా ప్రపంచములో అందరికి ఈ విద్య అందచేయబడతాయి. అని గాయత్రీ యొక్క మూడు రూపాలు అర్థమైతేనే మీకు పై రెండువిద్యలు వస్తాయి. గో అనే పదానికి ఇంకొక అర్థము ఉంది. అది వాక్కు. వాచామెవిశ్వభేచనం సరిగాప్రాయి. నీ మాట విశ్వానికి మందుగా పనిచెయ్యాలి. ఈ వాక్కు మళ్ళీ నాలుగు రకాలుగా ఉంటుంది. అవే పర,పశ్యంతి, మధ్యమ, వైఖరి. వేదాలు ఈ నాలుగు రకాలయినటువంటి వాక్శక్తిని ఆవు యొక్క పొదుగులో ఉన్నటువంటి నాలుగు స్థనాలతో పోలుస్తాయి. అందుకు మనకి నాలుగు రకాలైనటువంటి వాక్కులు రావచ్చు.

గో అనేటటువంటి పదంలో వాక్కు ఎలా పనిచేస్తుందో తెలియాలి. ఇంకాస్త ముందుకు వెళితే గో అనే పదానికి, పృధ్వి అనే అర్థము ఉన్నది. పురాణాలలో వాటిలో కూడా పృధ్వికి ఎప్పుడు బాధవచ్చినా విష్ణుమూర్తి దగ్గరికి ఏ రూపములో వెళుతుంది? ఆవు రూపంలో వెళుతుంది. మొత్తము పృధ్వి = ఆవు. ఇది బాగా అర్థము చేసుకుంటే కృష్ణుడు ఎందుకు గోసేవ చేయవలసి వచ్చింది అన్నది ముందు మీకు అర్థము అవుతుంది. ఆవుని మనము ఉపయోగించుకోవటం మానివేశాము. ఎందుచేతంటే మనకి భగవతత్త్వము నేర్చుకోవాలని లేదు. ఆవు మీకు ఎప్పుడు ఉపయోగపడుతుంది అంటే భగవంతుడితో మీరు కలసి పనిచెయ్యాలి అని అనుకుంటే. భగవంతుడితో సాన్నిధ్యము కావాలి అంటేనే మీరు ఆవుని ఉపయోగించుకోగలరు. భగవంతుని పొలమును ఉపయోగించుకోగలిగి, భగవద్విజ్ఞానము మనకి కావాలి అని అనిపించినప్పుడే ఆవు యొక్క ప్రాముఖ్యత మనకి అర్థము అవుతుంది, లేకపోతే అర్థము కాదు. కాని ఆధ్యాత్మిక ప్రవృత్తిగల మహాత్ములందరూ కూడా ప్రతిచోట ఆవుని ఉపయోగించుకున్నారు. ఏ సాధన అక్కర్లేదు. ఒక్కమాట అనుకో. ' నేను ఎవరిని? ' అసలు ఇంకేమీ వద్దయ్యాబాబు భగవంతుడు లేడు అన్న రమణమహర్షి కూడా గోవును ఉపయోగించుకున్నారు. అదీ నేను చెప్పదలచుకున్నది. మీకు తెలుసా ఆశ్రమంలో లక్ష్మి అనే ఆవుకి సమాధి కట్టాడు. అక్కడ ఒక విగ్రహము కట్టాడు. భగవత్తత్వము ఎక్కడ

ఉంటే  అక్కడికి ఆవు వచ్చేస్తుంది. ఆవు ఈనాడు మనదగ్గర ఎందుకు లేదు అంటే ఈనాడు మనదగ్గర భగవతత్త్వములేదు. భగవతత్త్వమునకు మనము దూరమైపోయాము.అందుచేత భగవతత్త్వము దగ్గరకి వెళ్ళాలి అని అనుకుంటే ఆవుదగ్గరకి వెళ్ళాలి. ఇంకోదారి లేదు మనకి. నేను వైద్యుడిని అవుతాను కాని స్టెతస్కోపు వాడనండి అంటే నువ్వు డాక్టర్‌వి అయినా ఉపయోగము లేదు.పరికరాలు కావాలి.అందుచేత భగవతత్త్వాన్ని మీకు అవగాహన చేయించగలిగేటటువంటి శక్తి ఆవుకి మాత్రమే ఉంది. అంతే కాక దీనికి ఇంకా పెద్ద నిదర్శనం ఎక్కడ వస్తుంది అంటే మన మహర్షుల యొక్క ఆశ్రమాలలోకి వచ్చే అనేకమంది శిష్యులకి, వాళ్ళు మంత్రోపదేశము కాని, దీక్ష కాని ఇవ్వలేదు. ఉపనిషత్తులలో సత్యకామ,జాబాలికలకథలో వస్తుంది. సత్యకాముడు 8 సంవత్సరాల వయస్సు గల ఒక చిన్న పిల్లవాడు . గౌతమ ఋషి ఆశ్రమానికి వెళ్ళి మా అమ్మ పంపించింది నాకు దీక్ష ఇవ్వండి అన్నాడు. గురువుగారు, నీ తండ్రి పేరేమిటిరా అని అడిగారు. మా అమ్మ చెప్పలేదండి. నా తండ్రిపేరు నాకు తెలీదు అన్నాడు బాలుడు. సత్యాన్ని ఇంత ధైర్యంగా చెప్పగలిగావు కనుక నీకు దీక్ష ఇచ్చేస్తున్నాను అని తన ఆశ్రమంలో  చేర్చుకున్నాడు. చేరాక ఏం చెప్పారంటే నేను  నీకు 400 ఆవులు ఇస్తున్నాను. ఈ 400 ఆవులే నువ్వు మేపుకో. మళ్ళీ నువ్వు నా ఆశ్రమానికి ఎపుడు రావాలి అంటే అవి 1000 ఆవులు అయ్యాక.

ఇందాక ఏం చెప్పాను. సూర్యుని యొక్క 400 కిరణాలు, 300 కిరణాలు, 300 కిరణాలు మొత్తం1000.

ఆ ఆవులను తీసుకెళ్ళి ఒక 1000 చేసుకు రా అన్నాడు .అవి 1000 అయిపోయాయి అంటే అర్థం ఏంటి అంటే నువ్వు 1000 ఆవుల మధ్య ఉన్నావు అని. అంటే నీకు సూర్యుని యొక్క 1000 కిరణాలు తగులుతున్నాయి అని అర్థం. అంటే నీకు ఆత్మజ్ఞానం వచ్చేసింది అని అర్థం. ఇదంతా ఏం చెప్పలేదు ఆ చిన్న కుర్రాడికి. నువ్వు ఆవులను పెంచుకో అన్నాడు . అవి 1000 ఆవులుకావటానికి 12 సంవత్సరాలు పట్టింది. గురువు దగ్గరకు వెళ్ళేలోపల వీడు 1000 ఆవులు చేయటానికి అడవి లోపల్లోపలికి వెళ్ళిపోయుంటాడు. ఇతను తిరిగి ఆశ్రమానికి రావటానికి 4 రోజులు పట్టింది. ఈ 4 రోజుల లోపలే అతనికి అగ్ని, జల, కుక్కుటము ఒక్కొక్కొటి ఒక్కొక్క రోజు రాత్రి ఆత్మవిద్యను ఉపదేశించాయి.

ఆ 1000 ఆవులను తీసుకొని సత్యకామ, జాబాలి గురువు దగ్గరకు వస్తున్నాడు. మొదటిరోజు ఒక వృషభం సాయంత్రం వచ్చి విద్య చెప్తుంది. రెండోరోజు అగ్నిదేవుడు చెప్తాడు . అందరూ ఒక్కొక్క మాట చెప్పారు. మూడో రోజు హంస, నాలుగో రోజు నీటి కోడి వచ్చి చెప్తుంది. 4 రాత్రులు అయిపోగానే గురువుగారి దగ్గరకు వచ్చేశాడు. గురువుగారు, నీకు ఆత్మజ్ఞానం వచ్చేసింది కదా! అన్నాడు. వచ్చినా లాభం లేదు, గురువుగారు మీరు విద్య చెప్పాల్సిందే అన్నాడు. మళ్ళా గురువు దగ్గర దీక్ష తీసుకొని ఋషి అయ్యాడు. కాని అతను ఋషి ఎలా అయ్యాడు! ఋషి సంపర్కంలో ఉండి. ఆవుల్ని ఉపయోగించుకోవటం రావాలి. గోవుల సంపర్కంలో ఉంటే సరిపోదు.చాలా మంది అడుగుతారు గోవుల దగ్గర ఉంటే సరిపోతుందా అని! దాన్ని ఉపయోగించుకోగల సామర్థ్యం మీకు ఉందా? నువ్వు ఆవుని ఎలా ఉపయోగించుకోగలవు అన్నది నీ యొక్క జ్ఞానం మీద ఆధారపడి వుంటుంది. పూర్వకాలంలో ఋషులందరిదగ్గర ఆవులు ఉండేవి. శ్రీకృష్ణుడు అయితే రోజుకి 13,084 ఆవులను దానమిచ్చేవాడు. దానమిచ్చేవాడు అంటే అర్థం ఏంటి తీసుకునేవాడు ఉంటేనే కదా!  నువ్వు దానమిచ్చేది. మరి అటువంటి భారతదేశంలో ఈనాడు మనం ఆవుకు ఎంత విలువ ఇస్తున్నాము. ఆవు యొక్క స్పర్శ చాలు ,అదే నీ అన్ని

పాపాలు తీసేస్తుంది. వేదాల్లో చెప్పబడినటువంటి మంత్రాలు  ఏంటంటే ఆవు యొక్క స్పర్శ చాలు మీ పాపాలు తీసెయ్యటానికి అని. ఆ స్పర్శతో మీ పాపాలు గ్యారెంటీగా పోతాయనే కదా ఋషులు చెప్తోంది. వాళ్ళు చెప్తే జరుగనిది కూడా జరిగిపోతుంది. వాళ్ళ వాక్కుకి ఉన్నటువంటి శక్తే అంత.

అందుకే వేదాలలో ఓ విచిత్రమైనటువంటి మంత్రం ఉంది. బ్రహ్మ చేయలేనిది ముగ్గురు చేయగలరట అంటే బ్రహ్మ సృష్టించాడు , నుదుటి మీద వ్రాత రాశాడు. ఇంక బ్రహ్మ పని అయిపోయింది. ఆ నుదిటి వ్రాతను బ్రహ్మ కూడా మార్చలేడు. కాని ప్రపంచములో ముగ్గురు మాత్రం బ్రహ్మ యొక్క వ్రాతను మార్చగలరు. మొదటిది విష్ణువు. రెండవది శివుడు. విష్ణువుతో పెద్ద సమస్య ఏంటంటే ఆయన ఎప్పుడు ఏం చేస్తాడో మనం చెప్పలేం. మహా మాయగాడు. అందుచేత మనం ఆయన్ని నమ్ముకుని ఏదో చేస్తే, ఏదో చెప్తాడు, మనం ఒప్పేసుకుంటాం. శివుడి దగ్గరకు వెళ్ళాలంటే భయం మనకి. ఎక్కడుంటాడు? భూత,ప్రేత, పిశాచాలతో ఉంటాడు. శివుడి దగ్గరకు వెళ్తే మీ కోరిక తీరుతుంది సరే. వెళ్ళటానికి భయం. మూడవది ఎవరు నీ కోరికలు తీర్చేది? గోవు అంటాడు వేదాలలో. గోమాతకి మీరేం చేయక్కర్లేదు. దగ్గరుంటే చాలు. మరి ఇలాంటి దానికి జరిగిన సంఘటనలు ఏమన్నా వున్నాయా? అంటే రఘువంశముతో మొదలెడదాం మన మొదటి సంఘటన. సూర్యవంశంలో దిలీపుడు, సుదక్షిణ అనే రాజు,రాణి ఉండేవారు. వారికి పిల్లల్లేరు.

అప్పుడు ఆ దిలీపుమహారాజు కులగురువు వశిష్ఠులవారి ఆదేశానుసారం ఋష్యాశ్రమానికి వెళ్ళి ఆశ్రమంలో గల నందినీ ధేనువుకు సేవ చేయటం మొదలెడతాడు. అది లేస్తే లేవటం, అది కూర్చుంటే కూర్చోవటం, దానికి వేళకి నీళ్ళు ఇవ్వటం, ఆహారం ఇవ్వటం, దాని మీద ఈగలు కూడా వాలకుండా, దోమలు కుట్టకుండా చూడటం. ఇలా 21 రోజులు చేశాడు. రాజుకి సంతానం కలిగింది. రఘుమహారాజు పుట్టాడు. అప్పటినుండి ఆ సూర్యవంశం పేరు మారిపోయి రఘువంశంగా ప్రసిద్ధి చెందింది . అంటే గోసేవతో పుట్టేటటువంటి పిల్లలు ఎంత గొప్పగా పుడతారో చూడండి. ఆ గోసేవ లేకపోతే తల్లిదండ్రులను వృద్ధాశ్రమానికి తీసుకెళ్ళేటటువంటి పిల్లలు పుడుతున్నారు. దానికి మనమేం చేయలేం. ప్రకృతి మనకి కొన్ని నియమాలు చెప్తుంది. నువ్వు ఆ నియమాలని పాటించవు. దాని శిక్ష అనుభవించు. ఎప్పుడైతే మనం గోవును వదిలేశామో మొత్తం భారతదేశం నాశనమైపోవటం  మొదలైంది. గోసంస్కారం మిమ్మల్ని సూర్యుడంతటి వాడిని చేస్తుంది. సూర్యవంశ రాజులందరికీ కూడా గోవే ఆధారం .‘ గో ’వంటే సూర్యకిరణాలని కూడా అర్థమున్నది అనే కారణం ఇది .అది త్రేతాయుగం నాటి మాట.

మరి ఈ కాలంలో గోసంస్కారిత ఆహారం తినకుండా ఎవడూ మహాత్ములు కాలేదు. శ్రీరామశర్మ ఆచార్య గురుదేవుల గురించి ఇంతగా చెప్పుకుంటాం. కాని ఆయన చేసిన గోసాధన మనకి గుర్తుండదు. గోవ్రతం మనకి గుర్తుండదు. ఆయన చేసిన గాయత్రీ మంత్రజపం ఒక ఎత్తు అయితే, ఆ గాయత్రీ మంత్రజపం ఫలించటానికి కారణం ఆయన చేసిన గోవ్రతం. ఏం చేశాడాయన? ఆయన దగ్గర ఒక ఆవు ఉండేది. ఆ ఆవుకి ఒక గుప్పెడు బార్లీ గింజలు పెట్టేవారు. ఇంక ఆవు వెంట వెళ్ళటమే. అది పేడ వేస్తే, ఆ పేడను తీసేవారు. తీసిన తర్వాత దాన్ని కడిగేసుకుని అందులోంచి వచ్చినటువంటి బార్లీగింజలతో రొట్టె చేసుకుని తినేవాడు. అందువల్ల ఆయన అంత మహాత్ముడు అయ్యాడు. గోసేవ చేయకుండా, గోసంబంధితమైనటువంటి ఆహారము తినకుండా, కచ్చితంగా మీకు పవిత్రమైనటువంటి ఆలోచనలు రావు. కుక్క ఎలా

అయితే విశ్వాసమునకు, గాడిద అయితే ఓపికకు సంకేతమో, ఆవు పవిత్రతకు సంకేతము. అంటే ఆవు ఉంది అంటే మీకు ఇష్టం ఉన్నా లేకపోయినా పవిత్రత వస్తుంది. అందువల్ల తమాషా ఏంటి అంటే మూత్రము,మలము అసహ్యించుకునేటటువంటి పదార్ధము. ఎవరికైనా అంతే కదా! కాని గోమూత్రము, గో మలము అతి పవిత్రమైనటువంటి పదార్ధాలు. ఎలాంటి విషమునైనా గోమూత్రములో 3రోజులు ఉంచితే దాని విషం పోతుంది. అందుచేత ఈ కాలం టాక్సిన్స్ పోవటానికి,కాన్సర్ నయం కావటానికి గోమూత్రం వాడి చూస్తే ఫలితము ఉంటుందేమో!

ఆవుల యొక్క ప్రాముఖ్యత తెలిసినా మనం దాని దగ్గరకి ఎందుకు వెళ్ళలేమంటే మందబుద్ధి. విషాక్తమైనటువంటి బుద్ధి సవ్యంగా ఆలోచించలేదు. అందుచేత సవ్యంగా ఆలోచించటానికి ఏకైక శరణం ఏంటి అంటే ఆవు దగ్గర ఉండటమే. ఆవులమంద దగ్గర ఉండటమే. దానికి మనం ఏం చేయాలి అన్నది తీవ్రంగా నిర్ణయించుకోకపోతే భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినా రానట్లే. ఇక్కడ నేను రాజకీయ దృక్పధంతో చెప్పటంలేదు. స్వాతంత్ర్యం గురించి చెప్పటంలేదు. ఆధ్యాత్మికత గురించి చెప్తున్నా. భారతదేశం యొక్క ఆధ్యాత్మికత సార్వజనీనం అవాలి. వివేకానంద చెప్పినా, తర్వాత వచ్చినటువంటి అరవిందో చెప్పినా, ఎవరు చెప్పినా రాజకీయాల గురించి ఎవరు మాట్లాడటంలేదు. విశ్వమాత అన్నపుడు ప్రపంచం అంతా ఒకటి అయిపోవాలి అనుకునేటటువంటి రోజుల్లో ఈ దేశము, ఆ దేశము అనే మూర్ఖత్వము ఉండకూడదు. దేశాల గురించి మాట్లాడటంలేదు, పవిత్రత గురించి మాట్లాడుతున్నాము. పవిత్రత కావాలి అంటే ఆవు తప్ప ఇంకో మార్గము లేదు. పవిత్రమైనటువంటి ఆలోచనలు లేకుండా భగవత్ జ్ఞానం నీలోకి రాదు. ఇంకోటి ఏం చెప్తాడు శాస్త్రాలలో. తీర్ధాలలో స్నానాలు చేస్తే వచ్చేటటువంటి లాభాలు మనకి తెలుసు . భారతీయులందరికీ గోవు యొక్క గిట్టలకు అంటుకున్నటువంటి మట్టిని తీసి నువు బొట్టుగా పెట్టుకుంటే అన్నీ తీర్ధాలకి వెళ్ళినటువంటి ఫలితం వస్తుంది అని తెలుసు. ఇలాగా ఆవు గురించి ఎంతో విలక్షణంగా,అద్భుతంగా చెప్పారు.

ఇదంతా ఒక ప్రక్కన పెట్టి, ఇంకో అంశానికి వద్దాం . అది యజ్ఞం చేసుకోవాలి మనం. యజ్ఞాలు చేస్తే అన్నీ కోరికలు తీరుతాయి.కాని యజ్ఞం చేయాలంటే ఆవు లేకుండా నువ్వు యజ్ఞం చేయలేవు. అందుచేత మొట్టమొదట దానికి కావలసినది ఏంటి అంటే ఆవు నెయ్యి . ఆవు లేకుండా ఆవు నెయ్యి ఎక్కడినుంచి వస్తుంది? ఆవునెయ్యి తప్ప ఇంకోటి ఏదైనా వాడవచ్చా? కొంపలంటుకుపోతే వాడండి అన్నాడు శాస్త్రంలో. ప్రత్యామ్నాయం ఎపుడు చెప్పినా ,ఆ ప్రత్యామ్నాయం ఎపుడు అంటే అది దొరకకపోతే. అంతే తప్ప అది దొరుకుతుంది కాని అది ఖరీదు ఎక్కువండి. అందుచేత నేను కిరోసిన్ పోసి యజ్ఞం చేస్తానండి అంటే యజ్ఞఫలితం రాదు మీకు. గోఘృతం తోనే మీకు యజ్ఞఫలితం వస్తుంది . మళ్ళా గోఘృతం ఎక్కడినుంచి వస్తుంది . ఆవు నుంచి వస్తుంది. అందుచేత మీరు యజ్ఞపరంపర కొనసాగించాలన్నా కూడా మళ్ళా ఆవే అవసరం. అందుచేత మన భారతదేశంలో వేదాలలో ఏం చెప్తారు అంటే బ్రాహ్మణులు, ఆవులు ఒకటే అని. బ్రాహ్మణులు అనటంలో ఒక జాతి గురించి మాట్లాడటంలేదు అని మీకు ఎపుడు అర్ధం అవుతుందో నాకు అర్ధం కాదు. ఈ నాటి మనుషులు ఎపుడు అర్ధం చేసుకుంటారో మరి, భారతదేశంలో గుణ,కర్మను బట్టే నీకు జాతి వస్తుంది తప్ప పుట్టుకతో నీకు జాతి రాదు. మరి ఏ మూర్ఖుడి వల్ల ఇలాంటి నియమాలు ఏర్పడ్డాయో నాకు తెలియదు. మరి తెలివైన వాళ్ళైనా

వాళ్ళని ఖండించగలగాలి. భగవద్గీత మీద ఏ మాత్రమైనా ప్రేమ ఉన్నటువంటి వాళ్ళు, మన వేద విజ్ఞానం మీద ఏమైనా ప్రేమ ఉన్నటువంటి వాళ్ళు ' మనుష్యులకు బాబు! నీకు పుట్టుకతో జాతి లేనే లేదు' అని చెప్పాలి. వ్యాసుడు బ్రాహ్మణుడా? కాదు? ఆ మాట అంటే కోపమొస్తుంది మనుష్యులకు. మరి వేద వ్యాసుడు అంటున్నావే నువ్వు. దాని తర్వాత గురుపూర్ణిమ ఎవరిపేరు మీద చేస్తాం? వ్యాసుడే. గురుస్థానంలో మనం ఎపుడు పెట్టినా వ్యాసపూజే చేస్తాం. అయినా బుద్ధి రాదే! నీ జాతి ఏంటి, నీ కులము ఏంటి , మతము ఏంటి అని తన్నుకుని చస్తున్నాం తప్ప సవ్యమైనటువంటి ఆలోచనా విధానము రావటంలేదు . మీరు మారాలి. మనం ముందు 'గుణకర్మవిభాగ' లో ఉన్నటువంటి ఆ చేతనత్వాన్ని అర్థం చేసుకోవాలి. మనువు చెప్పినదేంటి.

'జన్మనా జాయతే శూద్రః' పుట్టగానే ఎవ్వడైనా శూద్రుడే. రెండోసారి వాడు పుట్టగలిగితే వాడు బ్రాహ్మణుడు అవుతాడు. రెండోసారి పుట్టగలగాలి. పుట్టుకతోనే వాళ్ళలో ఆ జ్ఞానోపాసన రావాలి. యజ్ఞం చేస్తున్నపుడు నా తండ్రి చేస్తున్నటువంటి ఈ యజ్ఞము ఆ స్థాయిలో లేదు అన్నాడు నచికేతువు. నాన్నా నువ్వు చేస్తున్నటువంటి యజ్ఞము సరైనది కాదు, నన్ను కూడా ఎవరికి దానమిస్తున్నావు నువ్వుఅన్నాడనచకేతుడు. మృత్యువు కి దానమిస్తున్నాను అన్నాడు తండ్రి. మృత్యువు కి దానమిస్తున్నాను అన్నాడు ఆ ఋషి .ఇతను యమలోకానికి వెళ్ళిపోయాడు. మూడు రాత్రులు యముడితో ఉండి వాదోపవాదాలు చేసి,యమాచార్యుడి దగ్గర జ్ఞానం సంపాదించి మళ్ళా తిరిగొచ్చాడు. అదీ ద్విజత్వం అంటే. నువ్వు చచ్చిబ్రతకాలి మళ్ళా.

భారతీయతను మనము సవ్యమైనటువంటిరీతిలో అవగాహన చేసుకోవాలి అంటే ఆ గోసంపద వుండాలి. కఠోపనిషత్తులో కూడా ఆవులతోనే వచ్చింది ప్రశ్న అంతా ,ఆవులను దానము చేస్తున్నాడు నచకేతునితండ్రి. ఆ దానము ఆవు సరిగా లేదు. అప్పుడునచకేతుడు తండ్రితో 'నన్ను ఎవరికి దానము చేస్తున్నావు' అని అడిగాడు. అక్కడ కూడా మళ్ళా గోవు వున్నది. అంటే నువ్వు మృత్యువును దాటాలి అంటే, మృత్యువును నీ వశం చేసుకోవాలి అంటే మారాలి. ఇక్కడ ఆధారభూతమైంది ఏంటి అంటే నువ్వు గోవుకు దగ్గరగా జీవించాలి. గోశాలలో జీవించాలి. మహావీరుడి దగ్గర నుంచి,బుద్ధుడి దగ్గర నుంచి వీళ్ళందరూ కూడా ఎక్కడో అక్కడ ఆవు యొక్క గొప్పతనము చెప్పినవాళ్లే. మరి ఇంతకీ ఆవుకి, గాయత్రీ మంత్రానికి గల సంబంధము ఏమిటి అంటే సకల దేవతా స్వరూపిణి ఆవు . ఎలా సకల దేవతా స్వరూపిణి అవుతుంది? గో అంటే వాక్కు అని చెప్పాను. వాక్కు దేనివల్ల వస్తుంది. అక్షరాల వల్ల వస్తుంది. 24 అక్షరాలు కలిస్తే గాయత్రీ మంత్రం అవుతుంది. గోమూత్రంలో మన శరీరానికి ఆరోగ్యము ఇచ్చేటటువంటి 24 పదార్థాలు ఉన్నాయి. సరిగ్గా 24 ఉన్నాయి.మరి ఎందుకు 24 ఉన్నాయో ఆలోచించాలి. అంటే గో మూత్రము, గాయత్రీ మంత్రము సమానము అని అర్థము. తుని అంటే శరీరము మీద తెల్లగా వస్తుంది , దానికి గో మూత్రము వ్రాసుకుంటే 5,6 నెలల్లో తగ్గిపోతుంది. ఒక వ్యక్తికి రెండు కాళ్ళకి యజ్ఞా వచ్చేసింది. అసలు ఆ కాళ్ళమంట భరించలేకుండా ఉన్నాడు. గో మూత్రాన్ని వ్రాసుకున్నాడట తగ్గిపోయింది? కొందరు మోకాళ్ళు పట్టుకుపోయి కదలకుండా ఉంటారు. దానికి గోమూత్రము తో చికిత్స ఉంది. మందు లోపలికి తీసుకోవాలి. గోమూత్రము ,గాయత్రీ మంత్రము వలె మీకు అనేక రకాలైనశారీరకమైనటువంటి లాభాలు కలగచేస్తుంది. నోటి దుర్వాసనకూడా గోమూత్రాన్ని నోట పుక్కిలపెట్టి 2 నిముషాలు ఉంచి ఉమ్మేసి తర్వాత మీరు మామూలుగా పళ్ళు తోముకుంటూ ఉంటే

నోటి దుర్వాసన పోతుంది. ఇలాగేచెప్పాలంటే గోమూత్ర చికిత్స అని ఒక పెద్ద పుస్తకం వ్రాసేయచ్చు ఆ వేదాలు, ఉపనిషత్తులు చూసుకుని. వైట్ ప్యాచెస్ వచ్చినపుడు గోమూత్రము రాసుకుంటే 5,6 నెలలు అవి తగ్గిపోతాయి. మీరు ఒకరోజో, రెండు రోజులో రాసుకుని నాకు ఫలితం రాలేదు అంటే కుదరదు. అంటే గోవు అనేక రకాలుగా మన జీవితాలలో చాలా ప్రముఖపాత్ర వహించవలసినటువంటి అవసరం ఉన్నది.

చివరకు భారతదేశము యొక్క స్వాతంత్ర్య సంగ్రామం కూడా మీరు జాగ్రత్తగా ఆలోచించిచూస్తే గోవు తోనే మొదలైంది. సిపాయి తిరుగుబాటు దేనితో మొదలైంది , గోవుతోనే మొదలైంది. తూటాల్లో పందిది, మరియు ఆవు యొక్క క్రొవ్వు పెట్టేవారు అపుడు ఆ తూటాల్ని పంటితో పీకాల్సివచ్చేది. మేము నోటితో దాన్ని పట్టుకోలేము. అది మా ధర్మానికి విరుద్ధము అని చెప్పారు సిపాయిలు ఎందుకు విరుద్ధం, మీరు అక్కడ ధర్మమని ఆలోచించకండి. హిందువులా,ముస్లిములా,క్రిస్టియన్లా? దయచేసి మీరు అది ఆలోచించవద్దు అక్కడ. దాని పవిత్రత గురించి మాట్లాడుతున్నా నేను. ఆ పవిత్రత ఒక వ్యక్తికి ఎంతగా ఉంది. నాప్రాణము పోయినా ఫర్వాలేదు అన్నాడు మంగళ్ పాండే. ప్రాణం పోయింది. దాని తర్వాత 85 మంది జైలుకి వెళ్ళారు,లూటీలు చేశారు, నానాఅవస్థ పడ్డారు. మొత్తం సిపాయిల తిరుగుబాటు కేవలము ఈ గోహత్య మీదే మొదలైంది.

శివాజీ కి 8 ఏళ్ళ వయసులో బీజాపూర్ దగ్గర ఒకరు ఆవుని హత్యకు తీసుకెళ్తున్నారు. అపుడు ముస్లిం రాజ్యము అది. ఎవరు చెప్పినా వినకుండా ఆ 8 ఏళ్ళ పిల్లవాడు నరికేశాడు. నేను నరకమని, కొట్టమని కాదు చెపుతోంది. ఆవు యొక్క ప్రాముఖ్యత తెలిసినపుడు నువ్వు ఆ వ్యక్తిని ఆవుని సహజంగానే కాపాడుకుంటావు , దాని ప్రాముఖ్యత తెలియనపుడు వదిలేస్తావు. అందుచేత ఆవు యొక్క ప్రాముఖ్యత తెలిస్తే ఆవులు దగ్గరే సాధన చేసుకోండి. ఆవుతో పాటు తిరగండి. ఆవు పొడుస్తుందేమోనండి. పొడిస్తే పొడుస్తుంది. జాగ్రత్తగా ఉండండి. ఆవు వెళ్ళిన చోటుకే వెళ్తూ ఉండాలి. ఆవు లేస్తే లేవాలి. కూర్చుంటే కూర్చోవాలి. ఆవు నిద్రపోయాక నువ్వు నిద్రపోవచ్చు. ఆవుకి పెట్టకుండా నువ్వు ఏమి తినకూడదు. వేదాలలో ఇంకో సాధన ఉంది. గోగ్రాస సాధన అని . గోగ్రాస సాధన అంటే ఏమిటి అంటే ఆవుకి పెట్టకుండా ఏమి తినను. ఒక కూలివాడిని పెట్టుకుని గోగ్రాసము నువ్వు వెళ్ళి పెట్టిరారా అంటే ఆ ఫలితము వాడికి పోతుంది. నువ్వు వెళ్ళి పెట్టాలి. ఎపుడు మా బదులు అని ఆలోచించకూడదు. ప్రేమించటం కూడా మీ బదులు ఇంకోడు చేస్తే బాగుంటుందేమో ఆలోచించండి మీరు. దానికి ఒప్పుకుంటారా మీరు ? ఒప్పుకోరేమో? అందుచేత ఆహారము మీరు పెట్టాలి. ఆవు గురించి ఇంత వింటున్నపుడు, గోశాలకు దగ్గరగా ఉన్నటువంటి వాళ్ళు ఏదో ఒక ఆవుకి 'నేను ఒక నెల రోజులపాటు దానికి ఆహారము పెట్టకుండా నేను తినను' అనే వ్రతము స్వీకరించండి. దానినే గోవ్రతము అంటాము. ఆ ఆవు నోట్లో మీరు ఆహారము పెడుతున్నపుడు చాలారకాలైనటువంటి శక్తులతో స్పర్శ లభిస్తుంది . ఆవుకి ఆహారం పెడుతున్నపుడు ఆవు శరీరంలో, ఆవు కొమ్ములో,ఆవు నోట్లో, ఆవు ముక్కులో,ఆవు కడుపులో,ఆవు తోకలో, గోమయంలో,గో మూత్రంలో ఎన్నిరకాలైనటువంటి దేవతాశక్తులు ఉంటాయో వాటితో సంబంధం ఏర్పడుతుంది.

ఆవుకి ప్రదక్షిణం చేయగలిగితే మీరు మొత్తం పృధ్వికి ప్రదక్షిణం చేసినట్లే. మనం గణపతికి పూజ చేస్తాము. ఎందుకు పూజ చేస్తాము. గణపతి ఏం చేశాడు. ఆయన పృధ్వి గ్రహము మొత్తము

చుట్టూరావటానికి వాళ్ళ అన్నయ్య ఏమో నెమలి వాహనము మీద బయల్దేరాడు. గణపతికి బొజ్జ

ఎక్కువ,చిన్న కాళ్ళు, వాహనము చిట్టి ఎలుక. కాని ఈయన ఏం చేశాడు తల్లిదండ్రుల చుట్టూ తిరిగేశాడు. ఏమైంది అగ్రపూజ అందుకున్నాడు కదా! మీరు గోవుకు ప్రదక్షణం చేస్తే ఏమవుతుంది . మొత్తం పృధ్వీ గ్రహాన్ని పరిక్రమచేసినట్లౌతుంది. గోవుకు ప్రదక్షిణాలు రోజుకు 112 చేయటానికి ఒక విధమైనటువంటి సాధనా విధానము ఉంది. ఉదయము 6 గంటలకు మొదలుపెట్టి సాయంత్రము 6 గంటలవరకు రెండు గంటలకు ఒకసారి అంటే మొత్తం 7 సార్లు , ప్రతిసారి 16 ప్రదక్షిణలు చొప్పున అలా రోజుకి 7 సార్లుగా కనుక చేసుకోగలిగితే అలాగా 40 సార్లు ఎవరైతే చేస్తారో వాడికి ఇంద్ర పదవి వస్తుంది అని గోవ్రతంలో ఒక సాధన చెప్పారు. అంటే ఆవుకి ప్రదక్షిణం చేయటంవలన ఎంతఅద్భుతమైన ఫలితాలువస్తాయో చూడండి. ఆవుల మంద ఉంటే ఇంకా మంచిది. ప్రదక్షిణ చేయండి. కాని ఎలా చేసుకోవాలి , ప్రతి 6గంటలకు ఒకసారి. ఉదయం 6 గంటలకు ఒకసారి,8 గంటలకు ఒకసారి,10 గంటలకు ఒకసారి,12 గంటలకు ఒకసారి,2 గంటలకు ఒకసారి,4 గంటలకు ఒకసారి, మళ్ళా 6 గంటలకు ఒకసారి. ఇవే సమయాలని  కాదు. ఉదాహరణకి చెప్పాను. ఆవుకి ప్రదక్షిణాలు చేసిన తర్వాత దాని పాదాలమీద నుంచి గోధూళిని తీసుకుని  బొట్టులా  పెట్టుకోగలిగితే, 40 రోజులు ఎవరైతే ఈ సాధన చేస్తారో అతను ఇంద్ర పదవిని అలంకరిస్తాడు. మరి చేసి చూడండి అవుతుందో  అవదో. ఇంద్ర పదవి కావాలంటే, అలా చేసి తీరాలి. నువ్వు వైద్యుడివి అవ్వాలంటే ఫీజు కట్టుకోవాలి,చదవుకోవాలి, పరీక్ష రాయాలి. మీరు ఇంద్రుడు కావాలనుకుంటే ఇది చేయండి. ఎంత చేస్తే అంత. ఉదయం ఒకసారి, సాయంత్రం ఒకసారి.లేదు అన్నిసార్లు కూడా చేయలేను అంటే రోజుకు ఒకసారి చేయి. అదీ చేయలేకపోతే వారానికి ఒకసారి చేసుకో.

'గో' అంటే సూర్యుని యొక్క కిరణాలు, వాక్కు , పృధ్వి అనేటటువంటి అర్థాలన్నీ కూడా ఆవుకి ఉన్నాయి. అందుచేత పృధ్వీ గ్రహములో సుఖశాంతులన్నీ ఉండాలంటే పృధ్విలో అందరూ,ఆనందముగా ఉండాలి అంటే ,మీరు ఆవు దగ్గర జీవించాలి. స్థోమత ఉన్నవాళ్ళు,చేసుకోగలిగినవాళ్ళు కచ్చితంగా మీ ఇళ్ళలో ఆవుని పెంచుకోండి. రామకృష్ణపరమహంస దగ్గరుకి వచ్చి అందరూమనేవారంటేమహానుభావా, మీరు చాలా త్యాగులు అనేవారట. అంటే రామకృష్ణపరమహంసకి సిగ్గు వచ్చేదట. చాలాసార్లు ఈయన సిగ్గుపడిపోయేవాడు. ఒకసారి శారదామాత అడిగింది వాళ్ళు పొగుడుతూ ఉంటేసిగ్గుపడుతున్నారేంటని. సిగ్గుపడాల్సిన మాటే అది. వాళ్ళకి అర్థం కావటంలేదు. వాళ్ళు నిజమైన త్యాగులు. ఒక చిన్న భగవత్ సాధనతో కోరికలు తీర్చుకోవచ్చు అని తెలిసినా కూడా ఈ భగవత్ కృప అనేటటువంటిద్భుతమైనటువంటి రత్నాలను వదులుకుని, ఎందుకు పనికిరాని ఆ రత్నాల వెంట పడుతూవున్నారు. అసలు త్యాగం వాళ్ళు చేశారా? నేను చేసానా? నువ్వే చెప్పు అన్నాడు. ఎవరు నిజమైన త్యాగము చేసింది ? మనము. అందుకని మీరు నిజమైన త్యాగము చేసి గోసేవ చేయనక్కరలేదు. మేము బాగానే ఉంటామంటే,రామకృష్ణపరమహంస ఇంకొకసారి సిగ్గుపడాల్సివస్తుంది.

భారతీయ ఆధ్యాత్మికతకి  వెనకాతల ఉన్నటువంటి వెన్నెముక ఏంటి అంటే 2 ఆసనాలు. అవి గోముఖాసనము,గరుడాసనము. ఆవు యొక్క శక్తి మీలోకి రావాలి అంటే, దైవీ శక్తి మీలోకి రావాలి దానికి సంబంధించిన ఆసనం వేయాలి. ఒక్కొక్క దైవీ శక్తికి ఒక్కొక్క ఆసనము ఉంది.   సుబ్రహ్మణ్యస్వామిని మీరు

ప్రత్యక్షం చేసుకోవాలి అనుకుంటున్నారు. సుబ్రహ్మణ్యస్వామి యొక్క శక్తి మీలోకి రావాలిఅనుకుంటున్నారు. దానికి ఋషులు ఏమని చెప్పారు? సుబ్రహ్మణ్యస్వామి మయూరాసనం మీద కుర్చుంటారని చెప్పారు. వాహనమంటే ఆసనమేగా. అందుచేత మయూరాసనముతో సుబ్రహ్మణ్యస్వామి యొక్క శక్తి అవతరణ సంభవము.

అలాగే మీకు ధ్యానము రావాలి. వివేకము రావాలి అంటే హంస ఆసనము అని ఒక ఆసనము ఉంది. మయూరాసనము కంటే కొంచెం తేలిక. అది వేయాలి. అందుచేత మన దేవతల యొక్క వాహనాలన్నీ ఆసనాలుగాపెట్టారు. ఆ ఆసనాలతో ఆ దేవతా శక్తిని దింపుకోగలగాలి. అన్ని దేవతలకి మామూలుగా ఉండే ఆసనము ఏంటి? పద్మాసనము . ఆసనంలోనే గాదు దేవతలకి ఎక్కడోక్కడపద్మము కనిపిస్తూంటుంది. అందుచేత దేవతా ధ్యానము చేయాలంటే పద్మాసనములో కూర్చోవాలి. పద్మాసనములో ఆదేవతా శక్తికి సంబంధించిన శక్తి వస్తుంది. అందుచేత గోవు యొక్క శక్తిని పొందాలంటే గోముఖాసనము వేయాలి. రెండోది గరుడాసనం. అదీవేయాలి. ఆ గోవుని బాగా ఉపాసన చేసిన కృష్ణుని నుల్చున్న ఆసనం గరుడాసనము. ఆసనాల పరంపర మర్చిపోయాం. ఆసనాలు ఎందుకు వేస్తున్నారు అంటే ఆసనాలు వేస్తే రోగాలు పోతాయి అని. కాని మన ఋషులు రోగాలు పోగొట్టుకోవటానికి ఆసనాలు కనిపెట్టలేదు. ఎందుకంటే వాళ్ళకి రోగాలు రావు. ఋషులకి ఏం రోగాలు వస్తాయి? పెద్ద పెద్ద రోగాలు వస్తే తీర్చేసేవాళ్ళకి. అందుచేత వాళ్ళు ఈ ఆసనాలన్నీ ఎందుకు కనిపెట్టారంటే దేవతా శక్తులతో సంబంధం పెట్టుకోవటానికి. ఏ దేవతా శక్తితో, సూర్యకిరణాలలో ఉన్న దేవతా శక్తితో. సూర్యకిరణాలలో ప్రతి దేవతా శక్తి ఉంది. ఆ దేవతా శక్తిని మీరు సూర్యకిరణాలనుంచి పట్టుకోవాలంటే 2 ఆసనాలు చాలా పరిశుభ్రంగా, స్పష్టంగా వేయగలగాలి. మొదటిది గోముఖాసనము, రెండవది గరుడాసనము. ఏ దేవతకేవిధమైనటువంటి ఆసనము వేస్తే శక్తి వస్తుందో, తెలిసి అదివేయాలి. సింహాసనము అని ఒక ఆసనము ఉంది. అది దుర్గాదేవి ఆసనము. అందుచేత దుర్గాసాధకులందరూ వేయవలసినటువంటి ఆసనము సింహాసనము. ఇది మన భారతీయత యొక్క పరాకాష్ఠ అన్నమాట. దేవతా శక్తులను కేవలం శరీరంలో ఉన్నటువంటి భంగిమను మార్చుకొని మనము మార్చుకోవచ్చు.

మొట్టమొదట సూర్యుడు, సూర్యుడికి సంబంధించినటువంటి గో అనేటటువంటి కిరణము. ఆ కిరణములు 3 సమూహాలుగా ఉంటాయి. 400 కిరణాల సమూహము,300 కిరణాల సమూహము,300 కిరణాల సమూహములు. వానినే వేదమాత, దేవమాత,విశ్వమాత అని అంటాం. దాని గురించి అవగాహన చేసుకోవాలి. రెండోది గో అంటే వాక్కు. వాక్కు మన చేతనత్వంలో 4 రకాలుగా మార్పు తీసుకొస్తుంది. పరావాణిగా మార్పు తీసుకొస్తుంది, పశ్యంతివాణిగా మార్పు తీసుకొస్తుంది,మధ్యమావాణిగా మార్పు తీసుకొస్తుంది,వైఖరివాణిగా మార్పు తీసుకొస్తుంది. ఈ 4 రకాలైనటువంటివి మానవీయ గుణాలే తప్ప, అంత కంటే క్రొత్త జాతులు లేవు. దాన్నిమీరు బ్రాహ్మణ,క్షత్రియ,వైశ్య,శూద్ర అని పేర్లతో పిలుస్తారు, ఆ పేర్లు ఇపుడు తప్పు అర్ధముతో వాడబడుతున్నాయి. కనుక వైఖరి జాతి,మధ్యమా జాతి,పశ్యంతి జాతి,పరా జాతిఅని పేర్లు పెట్టుకుందాం.అంటే వాణి యొక్కపరాశక్తినిఉయోగించుకునేవాడు పరాజాతికి సంబంధించినవాడు. వాణి యొక్క పశ్యంతిశక్తిని ఉపయోగించుకునేవాడు పశ్యంతీ జాతి కి సంబంధించినవాడు, వాణి యొక్క వైఖరీశక్తిని ఉపయోగించుకునేవాడు వైఖరీజాతికి సంబంధించినవాడు,

వాణి యొక్క మధ్యమశక్తిని ఉపయోగించుకునేవాడు మధ్యమజాతికి సంబంధించినవాడు. ఇంకొకటి ఏంటి జాతి కాని,మతము కాని జన్మతో రాదు. కనీసము ఆ మాలిన్యాలన్నీ ఇవాళ కడిగేద్దాం. ఆవు ఉన్నటువంటి ప్రదేశములో పుట్టుకతో మాకు ఈ జాతి వచ్చింది అనేటటువంటి గర్వాలు వద్దు. దేనివల్ల మీరు ఆ జాతికి చెందినవాళ్ళు అవాలి? గుణము వల్ల, కర్మ వల్ల ఆ జాతికి సంబంధించిన వాళ్ళు అయివుండాలి. ఇది కాకుండా గో అంటే ఇంకో అర్ధము పృధ్వి అని. పృధ్వీ గ్రహములో ఏమేమి వున్నాయో, పృధ్విలో ఏమేమి లభిస్తాయో అవన్నీ కూడా మీకు ఆవు యొక్క పూజ వల్ల లభిస్తాయి. చక్రవర్తిత్వము దగ్గర నుంచి, పృధ్విలో ఉండేటటువంటి రత్నాల దగ్గరనుంచి, పృధ్విలో ఉండేటటువంటి వనమూలికల దగ్గరనుంచి, పృధ్వి మీద పండేటటువంటి అన్ని పదార్ధాలు మీకు ఆవు ద్వారా లభిస్తాయి. గోమూత్రముతో మీకనేకరకాలైనటువంటి రోగాలకి చికిత్స చేసుకోవచ్చు.

నేను గోమూత్రము తీసుకుంటాను కాని ఆవుని నేను భక్తి భావనతో చూడను అన్నావనుకో. నీకు ఎంత శ్రద్ధ వున్నదో దాన్ని బట్టి నీకు ఫలితాలు వస్తాయి. అందుచేత గోమూత్రాన్ని మీరు ఔషధముగా వాడుకుంటున్నపుడు ,ఆవుని దేవతా దృష్టితో చూడటం అలవాటు చేసుకోండి. యోగవిద్య గురించి మాట్లాడుకుంటున్నాము.ఈ యోగవిద్యలో మంత్రయోగము, అర్ధయోగము, లయయోగము, హంసయోగము రకరకాలైనటువంటి యోగాలున్నాయి.గురుదేవులు సుమారు 146 రకాల యోగాల గురించి చెప్తూండేవారు. కాని యోగాలుఏమైనా వాటి మూలం ఏంటి అంటే సూర్యకిరణాలే. కెమిస్ట్రీలో బయో కెమిస్ట్రీ, ఎలక్ట్రో కెమిస్ట్రీ అనుకోండి. ఏ కెమిస్ట్రీ అన్నా రకరకాల పేర్లతో పిలిచినా ఆధారం ఏంటి అంటే ,పరమాణువులు ఎలా నిర్మించాలని అని చెప్పేది కెమిస్ట్రీ. అలాగే సూర్యకిరణాలతో సృష్టి ఎలా ఏర్పడుతుంది అని చెప్పేది యోగము. అది మాత్రం మనసు,బుద్ధి అని చెప్పుకుంటాం. ఈ యోగవిద్యలో ఉన్నటువంటి చాలా గొప్పదైన విషయం ఏమిటంటే అసంభవాన్ని సంభవం చేస్తుంది. గీతలో అందుకే ఏం చెప్పారంటే ' మూకంకరోతి కరోతి వాచాలం 'అనే ఈ శ్లోకం చదువుతాం మనం. కాని మనకే ఈ శ్లోకం మీద నమ్మకం లేదు.

కాని 1860 ప్రాంతంలో పి.బి క్వింబే అనేటటువంటి ఒక మహానుభావుడు దీన్ని అక్షరాల చేసి చూపించాడు. కుంటివాళ్ళు చంకలో క్లచస్ పెట్టుకొని వచ్చేవారు ఆయనదగ్గరకి. ఒక గంట, గంటన్నర ఆయన దగ్గర కూర్చొని వెళ్ళేవారు. దాని తర్వాత చాలా ధైర్యంతో,సాహసంతో ఇంటికి వెళ్ళేవారు. ఒక వారం రోజుల తర్వాత ఆ క్లచస్ చేత్తో పట్టుకోనివచ్చి, ఆ హాలులో పడేసి వెళ్ళేవారు. 8,9 ఏళ్ళ నుంచి మంచం మీద నుంచి లేవలేనటువంటి వాళ్ళు ఆయన దగ్గరకు వచ్చి గంటసేపు కూర్చొని వెళ్ళేవారు. ఆయన వాళ్ళకు ఏం చేసుకోవాలో చెప్పేవారు. అదిచేస్తే మెల్లి మెల్లిగా, మెల్లి మెల్లిగా మంచం మీద నుంచి లేచి నడవటం మొదలెడతారు. ఇలాగ కొన్ని వేల మందికి ఆయన నయం చేశాడు చూపులేనివాళ్ళకి, కాళ్ళులేవాళ్ళకి, అరుగుదలలేనివాళ్ళకి, నడవలేనివాళ్ళకి వైద్యం చేశాడు. క్రీస్తు, రోగి మీద చేయి పెడితే చాలు కదా తగ్గిపోయేది అని చెప్పుకున్నాం. కృష్ణుడు గురించి కూడా మనం అదే చెప్పుకుంటాం కదా! చెప్పుకోవటమే తప్ప. ఆ విద్య ఒకటి ఉన్నది, అది మనం నేర్చుకోవచ్చు అనే నమ్మకం పోయింది మనకి. ఏదైనా ఒక విద్య నేర్చుకోవాలి అంటే నమ్మకం ఉండాలి. ఆ నమ్మకరి మనకు చాలాదృఢంగాఉండాలి. మొట్టమొదట మీరు నేర్చుకోవాల్సింది ఏంటి అంటే సూర్యుడిని ఉపయోగించుకోవటం. అది

నేర్చుకోవటానికి గాయత్రీ మంత్రం ఆలంబన. గాయత్రీ చాలా గొప్పదైనటువంటి మంత్రం . అది వదిలేసి మిగతా అన్ని మంత్రాలు పట్టుకుంటున్నాం మనం.
అన్నీ మంత్రాలు అవసరమే. రసాయనశాస్త్రానికి ఆధారమైన సూత్రాలు నేర్చుకున్నాక మీకు ఆసక్తి ఉంటే న్యూట్రల్ కెమిస్ట్రీ చదువుకోండి లేదా బయోకెమిస్ట్రీ చదువుకోండి. ఆర్గానిక్ కెమిస్ట్రీ చదువుకోండి. మీ ఇష్టం ఏ కెమిస్ట్రీ అయినా చదువుకోండి. రకరకాలైనటువంటి కెమిస్ట్రీ లు ఉన్నాయి. కాని ముందు కెమిస్ట్రీ రావాలి. అది రాకుండా మేం మిగతావి చదువుతాము అంటే లాభం లేదు.

అలాగే యోగవిద్య నేర్చుకోవాలి అంటే మొట్టమొదట మీరు పట్టుకోవాల్సింది గాయత్రీ మంత్రాన్ని. సాధనలో అది గుర్తుంచుకోండి. నాకు గాయత్రీ నచ్చదండి, నచ్చదండి అంటే చేయగలిగిందేమి లేదు. మీకు నచ్చినా నచ్చకపోయినా మీరు యోగవిద్య నేర్చుకోవాలి అంటే గాయత్రీ చెయ్యాలి. ముందు యోగవిద్య అంటే ఏమిటో అర్థం చేసుకోండి. ఎపుడో శరీరం వదిలేస్తాం అన్నపుడు కాదు యోగవిద్య చేసేది. యోగవిద్య రెండు అసంభవాల్ని సంభవం చేస్తుంది. మాటలు రానివాడికి, మాటలు రప్పిస్తుంది. కాళ్ళు, చేతులు లేనివాడిచేత పనులన్నీ చేయిస్తుంది. సాధకుడినే కాదు. అతని ద్వారా ఇంకెంతమందిని దాటింపచేస్తుందో. కాని ఒక రోజులో మనకి కెమిస్ట్రీ వస్తుందా ? రాదు కదా! చిన్న తలనొప్పో,చిన్న జ్వరమో అయితే మాత్ర వేసుకుంటే గంట,గంటన్నరలో తగ్గిపోతుంది. కాని సీరియస్ కండిషన్ వచ్చినపుడు ఏం చేస్తామో అలాగే ఇక్కడా చేయాలి. అలాగే గాయత్రీ మంత్రం చేసుకుంటేనే యోగవిద్యలోకి ప్రవేశం ఉంటుంది. అంతకంటే తక్కువలో యోగవిద్యలోకి ప్రవేశం ఉండదు. ఇంతకంటే తక్కువగా యోగసాధన చేస్తున్నాను, నేను భగవంతుడి యొక్క భక్తుడినే. నాకు ఆ ఫలితాలు రావాలి.అంటేరావు.రావాలనే హక్కు లేదు, ఆ ఫలితాలు రావాలిఅంటే నువ్వు గంట సేపు గాయత్రీ చేస్తే ఫలితం వస్తుంది. 24 లక్షల గాయత్రీ మంత్ర జపశక్తి నీలో ఆవిర్భవించాక మాత్రమే నువ్వు ప్రశ్నించగలవు. సిలబస్ పూర్తి చేశాక మాత్రమే నేను పరీక్ష వ్రాయగలను అంటావు.అలాగే ఇక్కడాను.

సిలబస్ పూర్తి చేయకుండా నేను పరీక్ష వ్రాస్తాను అన్నా లాభం లేదు. గాయత్రీ మంత్రంలో ఒక చిన్నకిటుకు చెప్పారు ఋషులు. వాళ్ళు ఏమన్నారంటే నువ్వు 9 రోజులపాటులఘు అనుష్ఠానంగాగాయత్రీ 24,000 పూర్తి చేసేసుకో. కొన్నాళ్ళు విశ్రాంతి తీసుకుని మళ్ళా 24,000 జపం పూర్తి చేసేసుకో. సంవత్సరంలో ఒకేసారి 24 లక్షలు పూర్తి చేయాలనిలేదు. రోజుకి 6 గంటలు చొప్పునఒకసంవత్సరంపాటు చేయాల్సివస్తుంది. అది మనం చేయలేము కనుక, కనీసం మనకి 2 నవరాత్రులు వస్తాయి. చైత్రమాసంలో ఒకటి, ఆశ్వీయుజ మాసంలోరెండవది. అప్పుడు మీరు, మీ కుటుంబసభ్యులందరూ, ఊళ్ళో వాళ్ళు అందరూ కూడా కలిసి ఒక్కొక్కరు 24,000 మంత్ర జపాన్ని పూర్తి చేసుకోండి. అది భారతీయ సంస్కృతికి ఆధారం. అది మొత్తం మర్చిపోయాం. అసలు అనుష్ఠానాలు ఎవరు చేస్తున్నారు? పూజలు ఎవరు చేస్తున్నారు? మీరు చేయాలన్నా ఒక పురోహితుణ్ణి పిలుచుకుంటారు. అతను ఏదో చేసేస్తుంటాడు. మీరు ఇక్కడ ఇంటి పనులు చేసేసుకుంటూ ఉంటారు. మీకు అర్థమవుతోందా? మన మానసికస్థితి ఎంత దిగజారిపోయిందో! అంటే పూజ కూడా నువ్వు చేయవన్నమాట. ఎవరో చేయాలి.కాని భగవంతుడు మీరు ఇలా పూజ చేసినా కూడా మిమ్మల్ని ఆదుకోవాలి. ఆయన ప్రేమస్వరూపుడు కనుక ఆయన ఆదుకుంటాడు. కాని అది పద్ధతి కాదు కదా. అందుచేత ఆశ్రమాలలో ఉన్నటువంటివారు దీనిగురించిఆసక్తిఉన్నటువంవారు

మనుష్యులకు ఇది పద్ధతి కాదు అని. సత్యనారాయణ వ్రతం నువ్వు చేసుకోవాలి, మరి పురోహితుడు ఎందుకు? మనం చేస్తున్నది సరిగా వున్నదా లేదా అని చూడటానికి. పీటల మీద నువ్వు కూర్చోవాలి. అంతేతప్ప ఆయనే కథ చదువుకొని, ఆయనే ఆరతి ఇచ్చేసుకుంటే ఫలితం మీకేమీ వుండదు .

మన తాతముత్తాతలు మానవజాతికి, చేసినటువంటి ఫలితము మనమీనాడుఅనుభవించబోతున్నాము. లిటరల్‌గా ఈనాడుఅనుభవించబోతున్నాము . మీకు ఇష్టం ఉన్నా, ఇష్టం లేకపోయినా అది అర్థం చేసుకోండి. మానసికమైన బాధలు రావచ్చు.ఏవో కుటుంబపరిస్థితులు,ఆర్థికపరంగా, ఆరోగ్యపరంగా రావచ్చు, ఏ విధంగా అయినా రావచ్చు. ఎలా వస్తాయి అన్నది ముఖ్యం కాదు. మీకు తెలియాల్సింది ఏంటి అంటే ఎవరు సుఖంగా లేరు. నేను సుఖంగా ఉన్నానని మీరు ఒక భ్రమనేర్పరుచుకుంటున్నారు . మీరు కనుక హృదయలోతుల్లోకి తొంగి చూస్తే తెలుస్తుంది మనమందరమూ విపరీతంగా ఏడుస్తున్నాము. ఆనందము ఎక్కడా లేదు. అదెలాగంటే మానాన్నగారు లా ప్రొఫెషన్‌లో ఉన్నారు. లా ప్రొఫెసర్‌గా రిటైరు అయ్యారు. మా తమ్ముడు హైకోర్టులో పని చేస్తున్నాడు లాయరుగా. భోజనాల సమయంలో మా నాన్నగారు ప్రొఫెసర్‌గా నాగార్జున యూనివర్సిటీ లో పనిచేస్తున్నప్పుడు మాట్లాడుకునేటపుడు వినేవాడ్ని. అదేమిటంటే కేసు గెలిచినవాడు, ఓడినవాడు ఇద్దరు ఏడుస్తారట. ఓడినవాడు బయటకే మామూలుగా ఏడ్చేస్తాడుట ఓడిపోయానని. గెలిచినవాడు ఇంటిలోపల ఏడుస్తాడు. బాధపడతాడుట.

ఇప్పుడు మన పరిస్థితి అలా ఉంది. మనము అర్థం చేసుకోవట్లేదుగానీ . మనమేదోనవ్వుతూన్నాం, తిరుగుతూ ఉన్నాము, ఏదో చేస్తున్నాము, కాని నిస్సారమైనటువంటి జీవితము. ఏ లక్ష్యము లేనటువంటి జీవితము. లక్ష్యహీనమైనటువంటి జీవితము. అసలు ఎందుకు బతికిఉన్నాము, ఏం చేస్తున్నాము. ఎలా వెళ్తున్నామో మనకి తెలీదు. అలాంటి దానికి భగవద్గీత మార్గము చూపిస్తుంది అన్నదానికి మొట్టమొదట కండీషన్ ఏంటి అంటే నేను పిరికివాణ్ణి, నాకు మార్గం తెలియటంలేదు. ' శిష్యస్తేహం స్యాధిమాం త్వాం ప్రపన్నం ' అనే మానసిక స్థితి రావాలి ముందు మనకి. నేను మీ శిష్యుడిని, నేను శరణాగతుణ్ణి అన్న మానసిక స్థితి రావాలి. ఈ మానసిక స్థితి రాగానే మీరు చేయవల్సినటువంటివి రెండు పనులు ఉన్నాయి. మొట్టమొదటిది ఏంటి అంటే యజ్ఞవిధానము.అది మీకందరికీ అర్థం అవ్వాలి. చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి గాయత్రీ యజ్ఞవిధానమును . అది మానవజాతికి ఒక వరం లాంటిది. పూర్వకాలంలో ఎవరికి ఏది కావాలన్నా యజ్ఞం చేసుకునేవాళ్ళు. ఆ కోరికను బట్టి ఆయజ్ఞానికి పేరు ఉండేది. నీళ్ళు కావాలి అంటే వరుణయజ్ఞం అనీ , పిల్లలు కావాలి అంటే పుత్రకామేష్ఠి యజ్ఞం అనీ , రకరకాలైనటువంటి యజ్ఞాలు ఉన్నాయి . విశ్వయజ్ఞమని,దుర్గా యజ్ఞమనీ,చండీయాగమనీ రకారకాలైనటువంటి యాగాలున్నాయి. నేను చూసినటువంటి అనేక పరిస్థితుల్లో ఈ యాగాలు జరగటం నేను చూసానుకాని, ఈ యాగాల వెనక ఉన్నటువంటి మంత్రజపము కాని, సాధనా పరిస్థితులు కాని ఎక్కడ, ఎవరూ పాటించటంలేదు. అందువల్ల ఈ యాగాలు మాకు ఫలితం ఎక్కడ వస్తున్నాయండీ,ఎవరు చేస్తున్నారండీ, మేం చేస్తే ఫలితాలు వస్తాయా? అనే మానసిక స్థితిలోఉన్నారు. నువ్వు పరీక్ష రాసేసెయ్యి. నీకు డిగ్రీ వస్తుంది అన్నాడు ఒకడు. బి.ఎ. అవ్వాలి అంటే ఏం చేయాలి? ముందు బాగా చదవాలి. పరీక్ష రాయాలి.తర్వాత నీవు పరీక్ష పాసైతేనే గదా బి.ఎ.డిగ్రీగానీ,బి.ఎస్సీడిగ్రీగానీ వస్తుంది. డాక్టరు అవ్వాలి అంటే ఏం చేయ్యాలీ?ముందు చదవాలి. పరీక్ష రాయాలి అలాగే. ఇంజనీరు అవ్వాలి. ఏం చేయాలి.చదవాలి పరీక్ష రాయాలి. పరీక్ష రాసేయి అనటంలో

మన ఉద్దేశ్యం ఏంటీ? బాబు సిలబస్ ఉంటుంది దాని పూర్తి చేసుకోవాలి. నీఅంతట నువ్వు దాన్ని పూర్తి చేసుకోలేకలోతే కొన్ని సంస్థలు ఉన్నాయి. ఆ సంస్థల దగ్గర కెళ్ళి ఇంజనీరింగ్ కాలేజ్ లో చేరి ఇంజనీరింగ్ చదువుకో. మెడికల్‌కాలేజీలో మెడిసిన్ చేసుకో. సిలబస్ పూర్తిచేసుకుని అవగాహన చేసుకున్నాక పరిక్షవ్రాయాలి.

శ్రీమహాలక్ష్మీ, గోమహాలక్ష్మీ సాధనలు మనస్ఫూర్తిగా చేసిన తర్వాత యజ్ఞము చేసుకొని,అప్పుడు నీవు, నీ కోరికలు నువ్వు తీర్చుకోవటానికి ఒక పద్ధతి ఉంది, దానికి ఒక సిలబస్ ఉంది. ఇది అంతా మనం మరచిపోయాము. కాని గురువులు ఎంత కరుణా సముద్రములో అర్ధము చేసుకోండి! నీ బదులు నేను మంత్రజపము చేసేసి పెట్టేశాను ,అనేటటువంటి గురువులని ఈ కాలంలో చూడటం చాలా అరుదు. మీ బదులు మీ కోసం మంత్రజపం చేసినటువంటి శ్రీరామశర్మ అనేటటువంటి ఒక అద్భుతమైన సాధకుడు అందచేసినటువంటి సంపద ఏమిటో మీకు అర్ధము కావటంలేదు. ఆ సంపద గురించి ఆయన శిష్యులు కూడా అంత స్పష్టంగా చెప్పటం లేదు. ఆయన తన జీవితచరిత్ర పేరు ఏమి వ్రాసుకున్నారో తెలుసా? 'మీ వారసత్వము' అని పేరువేసుకున్నారు . దాని తరువాత 'నా వీలునామా' అన్నారు . చాలా జాగ్రత్తగా అర్ధము చేసుకోండి ఈ పదాలే చాలా మందికి అర్ధము కావు. మొదటిది' సహయజ్ఞాప్రజాసృష్ట్వా పురోవాచ ప్రజాపతిః '....(ఈశ్లోకం భగవద్గీత 4వ అధ్యాయం) అంటే దేవతాశక్తులు, ఈ ప్రకృతిలో ఉన్నశక్తులు అని గుర్తుచేసుకోండి. వాయుదేవుడు, జలదేవుడు, అగ్నిదేవుడు, పృధ్వీ దేవత ఇవన్నీ ప్రకృతిలో ఉన్నటువంటివే. కాని వాటిలో ఉన్నటువంటి శక్తిమనం ఉపయోగించుకోవటం మర్చిపోయాము. ఎలా ఉపయోగించుకోగలము మనము? వాటి లక్షణాలు మనకితెలిస్తే! ఆ దేవతల యొక్క శక్తిని మీరు అర్ధము చేసుకోండి. ఎలక్ట్రిసిటీ అర్ధము అవ్వాలి అంటే మీరు ఎలక్ట్రికల్ ఇంజనీర్‌లు అవ్వాలి. దాని నియమాలు తెలియాలి. నియమాలు తెలియకుండా నేను ఎలక్ట్రిసిటీని ఉపయోగించుకుంటానుఅంటేఉప యోగించు కోలేవు. అసంభవం అది . ఆ నియమాలు తెలియ వలసిందే. నీకు జ్ఞానము ఉండాలి దానికి తగినట్టు కరెంటు కూడా ఉండాలి.అదేజాగ్రత్త ఇక్కడ కూడా తీసుకోవాలి.

ఇప్పుడు మనము దేవతాశక్తులనునిర్వీర్యము చేసిపారేశాము.అది నేర్చు కోవాలంటే ఇక్కడ మనకు ఇద్దరి జీవితచరిత్రలు బాగా తెలియాలి. యోగవిద్యలో శ్రీరామకృష్ణపరమహంస, శ్రీరామశర్మఆచార్య చాలా గొప్పవారు. ఎందుకు అది చెబుతున్నాను అంటే కబీర్‌దాసు దగ్గరి నుంచి సమర్ధగురురామ్‌దాస్, సమర్ధగురురామదాస్ నుంచి రామకృష్ణపరమహంస గా అవతరించినటువంటి వ్యక్తి గాయత్రీ మంత్రాన్ని అందరికీ చెప్పాలని భూమిమీదకు వచ్చారు. శ్రీరామకృష్ణపరమహంసకంటే ముందు అసలు దేవతాశక్తి అంటేనే తెలియదు.విన్నారు ,అంతే దేవతాశక్తిగురించి మనము ఎవరెవరో చెప్తుంటే వినటమేతప్ప , దేవత ప్రత్యక్షమైంది, దేవత మనతో మాట్లాడుతుంది, దేవత మన సందేహాలు తీర్చి మనల్ని సవ్యమైనటువంటి మార్గంలో పెడుతుంది ,అనేది ఎవరెవరి గురించో వినటమే తప్ప నిజంగా ఈనాడు ఈ పరిస్థితుల్లో దేవతా శక్తులు మనతో మాట్లాడుతాయన్న నమ్మకం లేదు. రామకృష్ణపరమహంస వచ్చాక ఆయన నమ్మకం కలిగించాడు. వివేకానంద గర్జించి అడిగిన ప్రశ్నకి ధీటుగాను జవాబు ఇవ్వగలిగాడు. నువ్వు దేవుడిని చూసావా? చూసాను అని. నాకు చూపించగలవా? చూపిస్తాను. అంత దమ్ము కనిపిస్తుందా ఎక్కడైనా? శ్రీరామకృష్ణపరమహంస జీవితచరిత్రలో మనకు అర్ధమయ్యేదేంటి దేవతాశక్తులను సాధించాడు. సీతాదేవిని

చూసాడు, రాజరాజేశ్వరి దేవిని చూసాడు, కృష్ణుడ్ని చూసాడు, ఏ దేవిని సాక్షాత్కరించుకోవాలన్నా మూడే మూడు రోజులు పట్టింది ఆయనకు. మొదట కాళికాదేవి దర్శనానికి మాత్రం కొన్ని సంవత్సరాలు పట్టింది. ఏడ్చాడు, అమ్మా ఇంకో రోజు గడిచిపోయింది, నువ్వు దర్శనం కాలేదు అనే ఆర్తితో ఏడ్చాడు. కాని ఒకసారి ఒక దేవతా దర్శనం అయిపోయాక ఇంక మిగతా దేవతల దర్శనం కొద్ది ప్రయాసతో జరిగిపోతుంది.

కళ్ళుమూసుకొని ఆ జగద్గురువైనటువంటి శ్రీకృష్ణుణ్ణి, ఆయన వెనకాతలవున్నటువంటి గోమాతను దర్శనం చేసుకోండి. గాలి లోపలికి వెళ్తున్నది, బయటకువస్తోంది. ఆజ్ఞాచక్రము దగ్గర జగద్గురువు, గోమాతను అలానే చూస్తుండాలి. మెల్లిగా కళ్ళు తెరవండి నాతోపాటు ఉచ్చారణ చెయ్యండి. ధృతరాష్ట్రఉవాచ. అందుచేత ఇక్కడ ధృతరాష్ట్రుడు అంటే మనమే గుడ్డి వాళ్లము . ఇది సాధనాత్మకంగా భ.గీ.లోని మొదటి ఆరు అధ్యాయాలను మనము ఎలా ఉపయోగించుకొవాలో సూచనప్రాయముగా చెప్తాను. సూచన ప్రాయంగా అంటే మీరు నిత్యజీవితంలో ఎలా ఉపయోగించుకోవాలో మెల్లి మెల్లిగా ఎలా అలవాటుచేసుకోవాలికూడాచెప్తాను. అది ఒక రోజులో అవగాహనలోకి వచ్చేస్తుంది . కాని ప్రాక్టీసులోకి రాదు. టైపు చేస్తున్నప్పుడు వేళ్ళు ఇలా నొక్కండి అని చెప్తాడు అది ఒక్కసారే చెప్తాడు. ఇంక అవగాహనకి వచ్చేస్తుంది. కాని అలా టైపుచెయ్యటానికి మీకు నెల, రెండునెలలు పడుతుంది. కాని ఇక్కడ సంవత్సరాలు పట్టవచ్చు, జీవితకాలము పట్టవచ్చు. మన యొక్క భావ తీవ్రతను బట్టి మొట్టమొదటభగవద్గీతప్రారంభిస్తూనే ధృతరాష్ట్రఉవాచ అని మొదలుపెడతాడు. ఈ భగవద్గీత చదువుతున్నప్పుడు సహస్రనామాలు, ఉపనిషత్తులు,రామామయణం, మహాభారతము చదువుతున్నప్పుడు ఇలాగ ఆధ్యాత్మిక గ్రంధాలు ఏదైనా చదువుతున్నప్పుడు మీరు చాలా జాగురూకతతో ఏమి గుర్తుంచుకోవాలి అంటే అది మీ గురించే చెప్పబడుతుంది. అది ఏ అర్జునిడికో లేక ఏ ధృతరాష్ట్రుడి లేకపోతే కఠోపనిషత్తు లోనచికేతుడికి, ఆయన తండ్రి చెప్పబడినదోకాదు . అది మీ గురించే చెప్పబడుతుంది. ఒక ఉదాహరణగా చెప్పబడుతుంది.

అందుచేత భగవద్గీత మీకు ఉపయోగపడాలి అంటే శ్రీకృష్ణుడు అర్జునిడికి చెబుతాడు అనికాదు మీరు అర్ధము చేసుకోవలసింది. మీకు శ్రీకృష్ణుడు చెబుతున్నాడు. అది జాగ్రత్తగా అర్ధం చేసుకున్నప్పుడే ఆ భగవద్గీత సకల వేదసారముగా, సర్వోపనిషత్ సారముగా మీకు అర్ధము అవుతుంది. మీ గురించి అది చెప్పబడుతుంది. అర్జునిడికి కాదు. అర్జునిడికి చేప్తె నీకు, నాకు లాభము ఏమిటి? 5వేల సంవత్సరాల క్రిందట ఎవడో, ఎవడికో చెబితే,అది ఎంత గొప్పగా చెప్పినా వేస్టు. మీకు ఎందుకు లాభం అవుతుంది. అంటే అది మీకు కూడా వర్తిస్తుంది కనుక. ఎక్కడో ఇంగ్లాండులో ఒక చెట్టుక్రింద ఒక వ్యక్తి కుర్చొని ఒక యాపిల్ పండు క్రిందపడింది అని చూశాడు. వాడు చూస్తే మనకి ఏమి లాభము. ఏం లాభము అంటే అతనికి ఉపయోగపడినటువంటి ఆ దర్శనము ఇప్పుడు కూడా మీకు నిత్యజీవితంలో ఉపయోగపడుతుంది. అందువల్ల న్యూటన్స్ లా గురించి చదువుతూ ఎప్పుడో 1660లో ఆ సంఘటన జరిగింది. కాని ఆ సంఘన ఇప్పటికి మనము గుర్తుంచుకొని చదువుతాము. పేరుకూడా ఏమని చెప్తాం న్యూటన్స్ లా అని చెబుతాము. కాని న్యూటన్స్‌కి మాత్రమే సంబంధించినది కాదు అది. మానవజాతి మొత్తము తెలిసినా తెలియకనా, చదవనటువంటి వాడు రాయి పైకి ఎగరేసినా రాయి గ్యారెంటీగా క్రిందకే పడుతుంది. అందులో డౌట్‌లేదు కదా! కాని ఎందుకు క్రిందికి పడ్తుంది? అనేటటువంటి కారణం ఎప్పుడైతే మీకు అర్ధం అవుతుందో అప్పుడు ఆ నియమాలన్నీ మనం కూడా

న్యూటన్‌లాని ఉపయోగించకోవాచ్చు. అలా ఉపయోగించుకొలేని ప్రతి వాడూ గుడ్డివాడే.

సృష్టిలో ఇన్నెన్ని చమత్కారాలు జరుగుతున్నాయి. ప్రతి మనిషి ఎక్కడో అక్కడ ఒక రోగినిచూస్తాడు. ముసలి తనము వచ్చిన వాళ్ళని చూస్తాడు. రోగగ్రస్తులను చూస్తాడు. చనిపోతున్నటువంటి వ్యక్తులని చూస్తాడు .మనమూ ప్రతీరోజూ ఎక్కడోక్కడ చనిపోయిన వ్యక్తులని చూస్తున్నామా? కాని అలాంటి దృశ్యాలనుచూచి కేవలం ఒక వ్యక్తే బుద్ధత్వాన్ని పొందగలిగాడు. ఏ సంఘటనలను చూసి ,అనేక మందివ్యక్తులు మహాత్ములు అయ్యారో ఆ సంఘటనలను మనము నిత్యజీవితంలో చూస్తూనే ఉన్నాము. ఏంటీ అక్కడ మళ్ళీ ప్రశ్న ? ధర్మక్షేత్రే కురుక్షేత్రే---------ఇదే ప్రశ్న నిరంతరం మనము వేసుకోవాలి? కాని ప్రశ్న వేస్తున్నాము అని మనకి అర్ధము కాదు.

ధర్మక్షేత్రే కురుక్షేత్రే సమవేతాయుయుత్సవః

మామకాః పాండవాశ్చైవ కిమకుర్వత సంజయ

మొదట్లోనే ఆ ప్రశ్న ఏమిటి అంటే నిద్రలేచిన దగ్గర నుంచి నిరంతరము యుద్ధము జరుగుతూ ఉంటుంది. ఎలాంటి యుద్ధము జరుగుతుందంటే– స్వార్ధానికి, పరమార్ధానికి మధ్య . ప్రతి చోట మీకు ఈ రెండు ఆఫర్స్ వస్తూనే ఉంటాయి. మీరు చేసేటటువంటి పని మీకోసమే చేసుకుంటున్నారా? లేక పరమార్ధము కోసము చేస్తున్నారా? లేకపోతే స్వార్ధము కోసము చేసుకుంటున్నారా? మున్సిపాలిటి వాడు ఉద్యోగము చేస్తున్నాడు. రోడ్లు తుడుస్తున్నాడు. అది స్వార్ధదృష్టితో తుడుస్తున్నాడు. ఎందుకు తుడుస్తున్నాడు. అంటే జీతము వస్తుంది కనుక. జీతం వస్తే నా పెళ్ళాం, పిల్లలిని సుఖముగా పోషించగలను కనుక. కాని వాడికి అర్ధము కానిది ఏమిటీ అంటే వాడు చేసేది పరమార్ధమే. నీ ఇంట్లో నువ్వు తుడుచుకుంటూ ఉంటే నీకు ఎవ్వడు జీతము ఇవ్వడు కదా! అందుచేత నువ్వు చేస్తున్న ప్రతి ఉద్యోగము కూడా నువ్వు 'మామకాః' దృష్టితో చేస్తున్నావు. నేను చదువు ఎందుకు చెబుతాను అంటే నాకు డబ్బులు ఇస్తారు కనుక. కాని నీవు, నీ పిల్లలికిచదువు చెప్పుకుంటున్నావు అనుకో, ఎవరైన డబ్బు ఇస్తారా? కాని ఇతరుల పిల్లలికి చదువు చెబితే డబ్బువస్తుంది. అంటే నువ్వు స్వార్ధము కోసం చేస్తున్నావు అనుకుంటున్నావు. కాని నువ్వు చేసే పని మాత్రముగా ఖచ్చితముగా పరమార్ధము అయినదే అయి ఉండాలి. పరమార్ధమే అవ్వకపోతే మీరు ఆలోచించుకోండి , 'మామకాః' – నాకోసమే చేసున్తాన్న దాంట్లో ,నేను ఇల్లు కట్టుకుంటానంటే, ఎవడైనా డబ్బు ఇస్తాడా మీకు వెళ్ళి అడగండి. అదే నేను ఒక మందిరము కట్టిస్తాను ఒక మంచి కార్యానికి వినియోగిస్తాను అంటే గ్యారెంటీగా మీరు తిరగాలి గాని ఆ మంచి కార్యానికి కావలసిన ధనము గ్యారెంటీగా లభిస్తుంది. ఇప్పుడు మీరు ఏమి అనుకోకండి. లభించటం లేదని లోపము ఏమిటి అంటే మీకు అడగటము చేతకావటం లేదు. అందుచేత ప్రతిచోట మీరు చేస్తున్నటువంటి పనిలో, మామకాః దృష్టితో చూస్తున్నారా? పాండవుల దృష్టితో చూస్తున్నారా? ఏ దృష్టితో చూస్తాము మనము? నాకేం లాభము మొదటి ప్రశ్న అదే వస్తుంది. బిజినెస్ చేసేవాడు నేను బిజినెస్ ఎందుకు చేస్తున్నాను అంటే నేను డబ్బులు సంపాదించుకోవాలి .నేను కోట్లు సంపాదించుకోవాలి. నా పిల్లలకి అందచేయాలి అని అనుకుంటున్నాడు. కాని వాడు ఇతరులకి పనికి రాని వస్తువు అమ్మి డబ్బులుసంపాదించలేడు. డబ్బులు సంపాదించాలి అంటే ఏమి చెయ్యాలి పరమార్ధ దృష్టితోనే చెయ్యాలి. వాడు ఇతరులకి ఉపయోగపడే దానిని పరమార్ధదృష్టి తో చేయక పోతే దోషము వచ్చేసిందనే చెప్పాలి. గుడ్డితనం వచ్చేసింది. అదే ధార్తరాష్ట్రం అంటే .అదే తప్పు

మనము అందరమూ చేస్తున్నాముగా. సవరించుకోగలిగితే భగవద్గీత యొక్క మొదటమెట్టు ఎక్కినట్లే. మనము గాలి పీల్చుకుంటున్నాము ఈ గాలి పీల్చుకుంటూ ఉంటే మన శరీరములో ఉన్నటువంటి పది సంస్థానాలు ప్రాణము పోసుకుంటున్నాయి. ఏ డాక్టర్‌ని అయినా అడగండి మన శరీరములోని నరాలు, రక్తప్రవాహము, డైజెష్టివ్ ఇలాగ పది వ్యవస్థలు ఉన్నాయి. ఈ పది వ్యవస్థలు అన్నీ దేనిమీద ఆధారపడి ఉన్నాయి? నీవు శ్వాసపీల్చుకొనే విధానము మీదే ఆధారపడి ఉన్నాయి. నీ శ్వాస ఆగిపోతే పది వ్యవస్థలు నాశనము అయిపోతాయి. ఈ శ్వాస నీకు తెలిసినా తెలియకపోయిన నీ శరీరములోవున్న పది సంస్థలను, సంస్థ అనేటటువంటి మాటను అర్థము చేసుకోండి. సంస్థ అంటే విస్తృతమైనటువంటి సమూహము. కేవలము రక్తప్రసార వ్యవస్థను చూసుకుంటే నిమిషానికి 72సార్లు కొట్టుకుంటుంది. రక్తప్రసరణ అలాఅలా జరుగుతూ ఉంటుంది. కొట్టుకున్నప్పుడల్లా ఆరువేల మైళ్ళు రక్తము ప్రవహిస్తుంది మన శరీరములో . మనకి తెలియదు. ఏ డాక్టర్‌ని అడిగినా చెబుతాడు. మన శరీరములోని నాళికలను విస్తరింపచేయగలిగితే అది ఆరువేల మైళ్ళకు వెలుతుంది. ఈ ఆరువేల మైళ్ళకి ఉండే రక్తప్రవాహము కేవలము నీవు శ్వాసపీల్చుకోవటం వల్ల జరుగుతుంది. ఒక చిన్న మజిల్‌తో తయారుచేసినటువంటి హృదయముతో కొట్టుకుంటుంది. ఇంతకంటే అద్భుతమైనటువంటి సంస్థకాని, వ్యవస్థకాని మీరు సృష్టించగలరా! ప్రకృతిలో? ఆరువేలమైళ్ళు నీరు ట్యాప్ ద్వారా వెళ్ళాలి అనుకోండి. ఆ పని చెయ్యటమే చాలా కష్టము. ఒక్క సత్యసాయి కాబోలు తమాషా ఆయన కూడా ఆరువేల మైళ్ళు పైప్‌లైన్ వేశాడు అక్కడ, ఎందుకు వేశాడో మనకి చాలా వరకు అర్థము కాదు. జన్మకర్మచమేదివ్యం. ఆ దివ్యమైనటువంటిది కృష్ణుడు ఎదురుగానే ఉన్నాడు. అన్ని చమత్కారాలు చేస్తూనే ఉన్నాడు అయినా ఎవరికి ఏమీ అర్థము కాలేదు. అర్థము అయ్యే ఉంటే ఆయనకి ఎదురుగుండా శత్రుపక్షంలో మహాభారత యుద్ధములో 11అక్షౌహిణులు ఉండి వుండేవికాదు. అందులో ఆయనకి భక్తులు కూడా ఉన్నారు. ఆయనకి విరుద్ధముగా నడిచేవారు. భగవంతుని మీదే వేశారు. బాణాలు నువ్వు ఏ పార్టీవాడిలో ఉన్నావో నేను ఆ పార్టీకి చెందను. కాని నేను మాత్రము నీ భక్తుడుని అంటారు. భక్తియొక్క నిర్వచనము అది కాదు. కాని మనము భక్తుల గురించి మాట్లాడుకోవటం లేదు. ఆరువేల మైళ్ళ గురించి మాట్లాడుకుంటున్నాము. మన శరీరములో ఉన్న హృదయము నిమిషానికి 72సార్లు కొట్టుకుంటుంది. మొత్తము మన శరీరములో ఉన్న ఆరువేల రక్తనాళాలలో రక్తాన్ని ప్రసరింపచేస్తుంది. తీసుకొని మంచి రక్తాన్ని శరీరమునకు అందచేస్తుంది. ఇది అంతా ఒక నిమిషములో జరిగిపోతుంది. అంత అద్భుతమైన శరీరాన్ని అర్థము చేసుకోని వాళ్ళని ఏమనాలి? కలర్‌టీవి ఉంది మీ దగ్గర టీవీని మీరు ఉపయోగించుకోవటం లేదు. ఏదైన కార్యక్రమము వస్తుంటే ప్రక్కన ఇంటికి వెళ్ళి మమ్మల్ని చూడనిస్తారా  అని అడుగుతారు. నేను హృదయము గురించే చెబుతున్నాను. అంటే మొత్తము  రక్తనాళాలు ఎలా పనిచేస్తున్నాయి అంటే ట్రాన్స్‌పోర్టు సిస్టమ్ ద్వారా పనిచేస్తున్నాయి. ఏఏ అంగానికి ఎక్కడ ఎక్కడ ఏది కావాలో మన నెత్తురు ఒక్కటే మన శరీరానికి అందచేస్తుంది. కాని ఒక్కసారి కూడా నేను ఇంత చేస్తున్నాను నువ్వు నాకు ఏమి చేస్తున్నావు అని అడగలేదు  కానీ వస్తే హార్ట్‌ఎటాక్ వస్తుంది. కాని హృదయాన్ని ఎలాగ సమంగా ఉపయోగించుకోవాలి అని చెప్పేది మొత్తమే ఆధ్యాత్మిక విద్య. ఆధ్యాత్మిక విద్య అంటే దేవుడు, దయ్యము అని మరిచపోండి. శ్రీకృష్ణుడు ఏమి చెబుతాడు నేను మీ హృదయంలో ఉన్నాను, హృదయంలో ఉండి నేను మిమ్మల్ని ఒక

యంత్రములాగా తిప్పుచున్నాను. ఆయన తిప్పుతున్నా కూడా. మనకి ఇది యంత్రము లాగా అనిపించటం దాన్నే ధృతరాష్ట్రస్థితి అంటాము. కాని హృదయమేకాదు ,మన శరీరములో మస్తిష్కముఉంది . దానిలో నాలుగు భాగాలు ఉన్నాయి. ఆ నాలుగు భాగాలలో ఐన్‌స్టీన్‌లాంటి వ్యక్తే కేవలం 13శాతము ఉపయోగించుకున్నాడు అని మెడికల్ సైంటిస్టులు అందరూ ఏకగ్రీవంగా ఒప్పుకున్నారు. ఇంకా 83 శాతము ఉపయోగించుకోలేదు. మరి మనము ఎంత ఉపయోగించుకుంటున్నాము? ఐన్‌స్టీన్‌లాంటి వాడికి అన్ని పరిక్షలు చేసి నిరూపించింది ఏమిటంటే 13శాతము ఉపయోగించుకున్నాడు అని , ఫిజికల్ న్యూరాలజిస్టు చెప్తున్నారు. కాని బ్రెయిన్, మనస్సు యొక్క కర్మేంద్రియము అని మన ఆధ్యాత్మికత చెబుతుందని మనము ఇక్కడ చదువుతాము. మనస్సు ఆరవ ఇంద్రియము అని దీనిలో చదువుతాము. కాని న్యూరాలజిస్ట్ కి అది ఆరవ ఇంద్రియము కాదు. బ్రెయిన్- ఫుల్ బ్రెయినే . అందులో 13శాతము ఐన్‌స్టీన్‌పయోగించుకున్నాడట. కాని అసలు మనస్సుని అసలు బుద్ధిని, అసలుచిత్తాన్ని, అసలు అహంకారాన్నిగించుకున్నాడా?తెలియదు. అంటే మనము గ్రుడ్డివాళ్ళమనేగా అర్ధము. బ్రెయిన్ ఉంది అని చెబుతున్నావు కాని దానినుపగించుకోవటం చేతకావటం లేదు. అంటే ధృతరాష్ట్రస్థితేగా.

హృదయముని ఉపయోగించుకోలేము, బ్రెయిన్‌ని ఉపయోగించుకోలేము. అందుకే భగవద్గీత రెండవ అధ్యాయములో ఒక అద్భుతమైన స్థితి గురించి చెప్తాడు. రెండవ అధ్యాయములో 29వశ్లోకము ఇక్కడ మన జీవితములో జరిగేటటువంటి సంఘటనలను గురించి చెప్పుకుంటున్నాము. భగవద్గీతలోని ఒక్కొక్క శ్లోకము గురించి పూజ్య గురుదేవులు వెయ్యి పేజీలకి మించి వ్రాసేవారు. అది ఇంకా ప్రింటింగ్‌కి రాలేదు. అంటే మొత్తం భగవద్గీత మీద 18,000 పేజీలకు మించి వస్తుంది. మరి అవన్నీ చదివి అర్ధం చేసుకోవాలి అంటే 18,000 జన్మలు పడుతుంది. మరి ఆచరణలో పెట్టటానికింకెంతత ఎంత టైమ్ పడుతుంది? గాలి పీల్చుకోవటం,వదలటం ఆచరణలోకి వచ్చేస్తుంది. కాని అర్ధం చేసుకోవటానికి జరిగేది చూడండి అక్కడ చెప్తున్నాడు. అనేక మంది మహాపురుషులు ఆ దివ్యతత్వాన్ని దర్శించారు. దర్శించటానికి ఎలా అనిపిస్తుంది. ఆశ్చర్యం అనిపిస్తుంది. ఇపుడు మీకే చాలామందికి ఆశ్చర్యం అనిపించొచ్చు. నిమిషానికి 72 సార్లు, గుండె కొట్టుకుంటుంది. 6000 మైళ్ళు రక్తప్రసరణ ప్రతిక్షణం జరుగుతూనే ఉన్నది. ఆశ్చర్యంగా లేదు అది. అది దర్శించినవాడికెంత ఆశ్చర్యం వేస్తుందో? ఇన్ని మ్యాజిక్‌లు మన శరీరంలో జరుగుతున్నాయంటే. ఇదంతా చూసిన కొంతమంది ఏం చెప్తున్నారు ? విన్నవాడికి,చెప్పేవాడికి ఏమీ అర్ధం కాలేదు. ఎవరికీ కూడా ఏమీ అర్ధం కాలేదు. ఇంత చెప్పినా కూడా మనకి ఏమి అర్ధమైందీ?ఏమీ అర్ధంకాలేదు. అర్ధము అయ్యి ఉంటే మనము ఇక్కడ ఉండే వాళ్ళము కాదు. ఇప్పుడు మన మానసికస్థితిని బాగా అర్ధంచేసుకోండి. మీరు ఒక మహా యుద్ధము ఎందుకు చెయ్యవలసి వస్తుందో, దీన్ని ఆధ్యాత్మిక సమరము అని ఎందుకు చెబుతున్నానో చాలా జాగ్రత్తగా అర్ధము చేసుకోండి. పెళ్ళాం పిల్లలు కుర్చొని ఉన్నారు. ఈ లోపల ఒక వ్యక్తి వచ్చి ధూపము వేస్తున్నాడు. ధూపము వేస్తే మీరు ఆనందిస్తారా లేదా? సువాసన వస్తుంది కదా అని ఆనందిస్తారు. ఈ లోపల ఇంకొకడు వచ్చి మీ భార్య,పిల్లల దగ్గర కూర్చుని కబుర్లుచెబుతూ సిగరెట్ తాగితే వారిని ఏమనాలి? వారిని మీరేమీ అనలేరు. మీ మానసిక బలహీనత మీకు ముందు అర్ధం అవాలి. మీ తప్పు కాదు అది. మీరు బ్రెయిన్‌లెస్ ఫెలో అని దాన్ని బట్టి మీకు అర్ధమైపోతే మీరు కోపము తెచ్చుకోకుండా అవును మేము మహామూర్ఖులం మాకు చేతకావటంలేదు

ఇది. నన్నేమిచేయమంటావు? అంటారు. అదే ప్రశ్న భగవద్గీతలో, మాకు తెలుసు అవి చెడు అలవాట్లని, కాని నేను దాన్నుంచి బయటపడలేకపోతున్నాను. నేను దానికి ఏం చేయాలి అనేదానికి గీత ఖచ్చితంగా జవాబు ఇస్తుంది. మీరు జాగ్రత్తగా భగవద్గీతను అర్థం చేసుకోగలిగితే. నిరాశపడిపోకూడదు, చేతకావటంలేదు, నేను మానలేకపోతున్నాను. నేను నాపరిస్థితిని అధిగమించలేకపోతున్నానని నిరాశపడ వద్దు . నిరాశపడి వదిలేస్తే నువ్వు ఎప్పటికీ బయటపడలేవు. బయటపడాలి మరి. ఏ విధంగా బయటపడాలి. నిరంతరం ప్రకృతిలో వినిపించేటటువంటి ఆ గీతా స్వరానికి మీరు స్పందించగలగాలి. అంటే ఈ మానసిక స్థితికి మీరు రావాలి. ఆ మానసిక స్థితిలో ఏం చెప్తున్నాడు

'కార్పణ్యదోషోపహతః స్వభావః' నేను పిరికివాడ్ని అని అర్జునుడే ఆ మాట అనగలిగినపుడు, మనము అనటానికి ఏం సిగ్గు పడక్కర్లేదు. కాని మనము పిరికివాళ్ళం అని చెప్పుకోవటానికి సిగ్గుపడుతున్నాం. మనము ఖచ్చితంగా పిరికివాళ్ళమే. ఎందుకు పిరికివాళ్ళం? సాధన చేయాలి అంటే చాలామంది నాతో ఏమంటూ ఉంటారంటే చేయలేనేమో అని భయంగా ఉందండీ అంటారు. కాని పిల్లవాడు పరిక్ష పాసవనేమోనని పరిక్ష మానేస్తే మానేయమని చెప్తావా? ట్రై చేయి, ఫెయిల్ అవుతావు అంతే కదా, ఫెయిల్ అయితే మళ్ళీ ట్రై చెయ్యి. ఈనాడు చాలా మంది పిల్లలకి డాక్టర్లు, ఇంజినీర్లు అయ్యేటటువంటి మానసిక స్థితి లేదు. ఆ విషయం ప్రతి పేరెంట్‌కి తెలుసు. వీడి బ్రెయిన్ ఇందులో లేదు అని. దానికొక విశేషమేమిటంటే డాక్టర్లు కావాలన్నా,ఇంజనీర్లు కావాలన్నా దానికొక మానసికస్థితి కావాలి. కాని ఏం చేస్తున్నాం మనము ' కార్పణ్యదోషో పహతః స్వభావః ' పిరికివాళ్ళం కాదు, చదువు నాయనా అంటాం, చదవను అంటే చదివిస్తాం. పర్వాలేదు డబ్బేగా అవుతుంది. నీకు ఎంత కావాలంటే అంత లక్షఅయినా ఖర్చుపెట్టి సీటు ఇప్పిస్తాను, చదువు ఎలాగో అలాగాఅని వాణ్ణింకాస్త ఉత్సాహపరుస్తాం.

కానీ ఆధ్యాత్మిక జగత్తులో సాధన చెయ్యమంటే నేను చెయ్యలేను అంటారు. రోజుకు 108 సార్లు గాయత్రీ మంత్రం చేయటానికి ఎంత సేపు పడుతుంది, 5 నిమిషాలు పడుతుంది. టైము లేదంటారు అంటే మీయొక్క మానసిక ధీరత్వం ఊహించుకోండి. ప్రతి సాధకుడికి ఆ బలహీనత ఉంటుంది. మంత్రజపము చేస్తుంటే మనస్సు లగ్నం కావట్లేదని లేచిపోతాడు. లేచిపోయి ఏం చేస్తాడు. అటూ ఇటూ తిరుగుతూ ఉంటాడు. పనేమీ ఉండదు. నిజంగా ఏదో పనుండి ఆఫీసుకి వెళ్ళిపోవాలి. ఆ టైమ్‌కి నేను అక్కడ ఉండాలి, ఉండకపోతే ఎట్లా అనుకుంటే సరే. ఏంలేదు. వీడు జపం చేయటానికి కూర్చుంటాడు. 108 మంత్రాలు కూడా అవదు. దృష్టి మంత్రం మీద ఉండదు. నేను స్థిరంగా కూర్చోలేకపోతున్నాను మాష్టారు. మరి వాడే సినిమాహాల్లో 3 గంటలసేపు స్థిరంగా కూర్చోగలుగుతున్నాడు. అంటే నేను కూర్చోలేను అంటూ అబద్ధం చెపుతున్నాడు. వాడు కూర్చోవాలంటే కూర్చోగలడు. ట్రైన్‌లోనో, బస్ లోనో వెళుతున్నావు. ఇంకా ప్రయాణం 12 గంటలో ఎంతో ఉంటుంది. మరి ఆ సీటు లో కూర్చుంటున్నావగదా. మరి ఇక్కడేమో, 'కార్పణ్య దోషో పహతః స్వభావః ' పిరికితనం నేను కూర్చోలేనేమో,చేయలేనేమోఅని ముందేభయపడి పోతాం. రెండో పిరికితనం ఏంటీ, దీనికి మన గురువులే కారణం,పండితులే కారణం ఖచ్చితంగా. సంకల్పించి నువ్వు చేయలేకపోతే నీకు పాపం వస్తుంది. ఇందులో చెప్తాడు 'స్వల్ప మప్యస్య ధర్మస్య త్రాయతే మహతో భయాత్.'

చిన్నగా అయినా సరే తడబడుతున్నటువంటి అడుగులతోనైనా ఒక్క అడుగు వేసేయి చాలు. ఆ ఒక్క

అడుగు నిన్ను ఖచ్చితంగా మంచి మార్గానికే తీసుకువెళుతుంది. మంచిపని చేసినటువంటివాడికి దుర్గతి గ్యారెంటీగా రాదు. వీడేమంటాడు నేను భగవంతుడ్ని పూజ చేసాను కాబట్టి నాకు కష్టాలు వచ్చాయి అంటాడు. పంచదార తిన్నాను. చేదు రుచి వచ్చిందని ఎవరైనా అంటే మీరు నమ్ముతారా? చేదుగా ఉంది అంటే వాడికి జ్వరముందన్నమాట. వాడు రోగాక్తుడన్నమాట. ఎంత భయంకరమైనటువంటి, మానసికమైనటువంటి జాఢ్యములో మనము ఇరుక్కుపోయాం. భగవత్‌సాధన చేసినందువల్ల నాకు కష్టాలు వచ్చాయి. నాకు అచ్చిరాలేదంటాడు ఒకడు. భలే ఆశ్చర్యమేస్తుంది. వాడు అంత పండితుడు అన్నమాట, భగవన్నామం అచ్చిరాలేదట ఏమిటో ఆ మూర్ఖత్వం. దాన్ని సమర్ధించే పండితులు ఉన్నారు.

కృష్ణుడికంటే నువ్వు గొప్పవాడివి కాదు అని నా ధైర్యం అది. ఆ ధైర్యం, జ్ఞానం కాదు. కృష్ణుడు చెప్పినటువంటి మాట మీద విశ్వాసం. ‘ న హి కళ్యాణ కృత్కశ్చిత్ దుర్గతిం తాతగచ్ఛతి ’ మంచి పని చేసినటువంటి వాడికి చెడు ఫలితం రాదు. నేను మామిడిపండు నాటాను. కానీ వేప రుచిగల ఫలము వచ్చింది అంటే మీరు నమ్ముతారా? అతడు నాటిన మామిడి టెంక ఫలించలేదు. ఎదగలేదు. మహా అయితే ఏమి అవుతుంది చెట్టు పెరగదు అంతే. అంతే తప్ప అందులోంచి చెడు, అరుచిగలమైనటువంటి ఫలము గ్యారెంటీగా రాదు. కాని నువ్వు ఏమంటున్నావు. భగవన్నామం చేశాను కనుక కష్టాలు వచ్చాయి అంటారు. అది మీ భ్రమ మాత్రమే!

కానీ సాధన చేయాలనుకున్నవారు గీతాచార్యుడి యొక్క మాట వినండి. ఇందులో ఎవరి మాట మీరు వినవలసినటువంటి పని లేదు.‘ కార్పణ్యదోషోపహతః స్వభావ ః’ భీరుడిని అయిపోయాను, పిరికివాడిని అయిపోయాను. అమ్మో దానివల్లే ఇదంతా అయిపోయిందేమో? దేనివల్ల ఇదంతా అవదు. దేనివల్ల ఇదంతా అవుతుంది అంటే మామూలుగా మనుష్యులు కూర్చుని ఉంటారు. ఇళ్ళలో మామూలుగానే ఉంటుంది. పండుగ ఏదో వస్తుందని ఇల్లు దుమ్ముదులపటం మొదలెడతారు. రోజూ ఆ గదిలోనే కూర్చుంటున్నారు. వాళ్ళకేమీ అవలేదు. దుమ్ము దులపటం మొదలెడితే ఏమైంది, ఆ రూమ్‌లో దుమ్ము లేచింది . పండుగ చేసుకుందాం అనుకున్నాం కనుక దుమ్ము వచ్చింది. దానివల్ల ఎలర్జీ వచ్చింది. అందువల్ల పండుగ చేసుకోకూడదు అని వాడు నిర్ణయించుకున్నాడు. వాడి బుద్ధిని ఏమంటాం. దుమ్ము వల్ల ఎలర్జీ వచ్చింది నిజమే కాని పండుగ వల్ల ఎలర్జీ రాలేదు. అక్కడ ఇంతకముందే దుమ్ము ఉంది. ఆ దుమ్ము ఇవాళ కాకపోతే రేపు, రేపు కాకపోతే ఇంకో జన్మలో అయినా దుమ్ము దులుపుకోవలసిందే. దులుపుకోకుండా ఏ భగవంతుడు కూడా ఏమీ మీకు చేయలేడు. ఆ దులుపుకునేదేదో ఇప్పుడే దులుపుకో. కావాలంటే ముక్కుకు గుడ్డ ఏదన్నా కట్టుకో. అందుకని నేను భగవన్నామం చేయను. దుమ్ము దులుపుతూ ఉంటే కష్టాలు వస్తాయి. నిద్ర పోయేటపుడు చేయి తలక్రింద పెట్టుకున్నారు. ఏమవుతుంది? జామ్ అవుతుంది. ఇంక ఆ చేయిని ఉపయోగించాలి అంటే ఏం చేస్తాం కదుపుతాం. కదపకపోతే నొప్పిగా ఉంటుందని కదపవద్దన్నాననుకో, ఏమి అవుతుంది? నొప్పి అలాగే ఉంటుంది. ఆ నొప్పి మంచిదా చెడ్డదా?

ఆ దోషము వచ్చేసింది నాకు కృష్ణా నాకు భయమేస్తుంది. నేను నిర్ణయించుకోలేకపోతున్నాను. తెలుస్తూనే ఉంది. అర్జునుడు యుద్ధం చేయాల్సిందే అని. కాని లోపల భయం. నా తాత మీద, నా బంధువుల మీద, నా అన్నదమ్ముల మీద, నా రక్తసంబంధీకుల మీద నేను బాణం వెయ్యాలా? వెయ్యలేను.

కార్పణ్యదోషో పహతః స్వభావః

ధర్మమంటే ఏంటో కూడా నేను  తెల్సుకోలేకుండా ఉన్నాను.
---ఆచార్యదేవోభవ,మాతృదేవోభవ,పితృదేవోభవ అని నువ్వేగా నాకు చెప్పావు. ఇప్పుడేగా నేర్పించింది. ఇదంతా కూడా తల్లిని,తండ్రిని వాళ్ళని గౌరవించు. ఇపుడు నువ్వేం చెబుతున్నావు. 'ధర్మ సమ్మూఢ చేతః' ఏది ధర్మము ఇంతకి,  ఏది ఉచితము, నన్నేమి చేయమంటావు. ఏది ధర్మమో  నాకు తెలియటలేదు. ఇది చెయ్యి ఖచ్చితంగా నీకు మంచి జరుగుతుంది అని నువ్వు నాకు చెప్పు. నువ్వు చెప్పు నాకు' శిష్యస్తేహం స్యాధిమాంత్వాం ప్రపన్నం'. నేను నీ యొక్క శిష్యుడను,శరణాగతుడను అనేటటువంటి ఈ రెండు లక్షణాలను పిరికివాడు తెలుసుకోవాలి. 1. శిష్యుడు అవ్వాలి 2. శరణాగతి అవాలి. రెండు అయిన తర్వాత మాత్రమే భగవద్గీత తన రహస్యాలను విప్పి చెప్తుంది.

అందుచేత మొట్టమొదట మనం గుడ్డివాళ్ళం . ధర్మక్షేత్రంలో కురుక్షేత్రంలో ఉన్నప్పటికి కూడా స్వార్ధపూరితమైనటువంటి లక్ష్యాలే మనకి ఉన్నాయి కనుక మనము చేస్తున్నటువంటి పరమార్ధమైన పనులు కూడా స్వార్ధం కోసమే చేస్తున్నాము అనేటటువంటి గుడ్డితనం ఆవరించి ఉన్నది. ఇందాక ఒక ఉదాహరణ చెప్పాను .ఏంటి అంటే ఇంకోళ్ళకి చదువు చెప్తేనే మీకు జీతం వస్తుంది. కాని జీతం నీకుఎందుకువస్తుందీ, పరమార్ధం చేస్తున్నావు కనుక. బిజినెస్ వాడికి డబ్బు ఎందుకు వస్తుంది? వాడికి కావల్సింది అమ్ముకుంటే రాదు. నా పెళ్ళాం పిల్లలకు ఒక కోటి రూపాయలు ఇవ్వాలనుకున్నాను. అందుచేత మీరు ఇది కొనుక్కోండి అంటే వాడు అది చచ్చినా కొనుక్కోడు. ఏది కొనుక్కొంటాడు? వాడికి కావల్సింది కొనుక్కుంటాడు. వాడికి కావలసినది ఇవ్వటమే కదా పరమార్ధం అంటే. పరమార్ధం అంటే ఏమిటి ఇతరులకుకావల్సిందివ్వటం.

నువ్వు ఏ ఉద్యోగాలు చేస్తున్నా, ఏ బిజినెస్ లు చేస్తున్నా, ఏ పని చేస్తున్నా ఇతరులకు ఉపయోపడేది అయితేనే నీకు ఫలం వస్తుంది. కాని నువ్వేమి అనుకుంటున్నావు గుడ్డిగా నా స్వార్ధం కోసం ఆ పని చేస్తున్నాను అనుకుంటున్నావు. అది ధార్త్రరాష్ట్ర స్థితి. దాంతో మొదలైంది భగవద్గీత. ధృతరాష్ట్రుడు చెప్పాడు, ఇంతకీ నన్నేం చేయమంటావు అని. సరే అర్జునుడు లేచి నిల్చున్నాడు. రధాన్ని రెండు సేనల మధ్య ఉంచాడు శ్రీకృష్ణుడు. అర్జునుడికి  చేతులు,కాళ్ళు ఒణికిపోయి గాంఢీవం చేతిలోంచి పడిపోతుంది. ఎందుకు పడిపోతుందీ. ఆ యుద్ధం గెలిచే పరిస్థితేం కనిపించుటలేదు అతనికి. భీష్ముడు ఉన్నాడు. భీష్ముడ్ని ఎవరు చంపగలరు? ఆయన చచ్చిపోతాననుకుంటే బాణాలు పట్టుకురాడు, బాణాలు వదిలేసి వస్తాడు. కాని ఎదురుగా బాణాలు వేయటానికి వచ్చాడు. అంటే గ్యారెంటీగా చంపటానికి వచ్చాడు కాని చావటానికి రాలేదు. కాబట్టి ఆయన్ని చంపలేం. రెండు, ద్రోణుడ్ని ఎప్పుడు మీరు చంపగలరు అంటే ఆయన అస్త్రసన్యాసం చేసినపుడు. నేను యుద్ధం చేయను అని ఆయన అస్త్రసన్యాసం చేశాకే నువ్వు ఆయన్ని చంపగలవు. ఆయన యుద్ధం చేయటానికి వచ్చాడు, ఆయన అస్త్రసన్యాసం ఎందుకు చేస్తాడు? అర్జునుడికి వీరిద్దరి గొప్పతనం చాలా బాగా తెలుసు. ఇంక ఎదురుగా కర్ణుడు ఉన్నాడు. కర్ణుడికి ,ఇంద్రుడే, " ఏం నాయనా నీకీ బాణం ఇస్తున్నాను. ఈయన బాణం ఎవరిమీద వేస్తారో ఆయన గ్యారెంటీగా చచ్చిపోతాడు." అనే వరం ఉంది.

48.00

మనం మొదటి అధ్యాయంలో ఏం నేర్చుకున్నామంటే మనం ఏ పని చేస్తున్నా పరమార్ధదృష్టితో చేస్తున్నాము. కాని దానికి స్వార్ధం అనేటటువంటి ముసుగు వేసుకుని దానిలో ఉన్నటువంటి పరమార్ధాన్ని

గుర్తించలేనటువంటి గుడ్డివాని స్థితిలో ఉన్నాము. రెండోది ఏం నేర్చుకున్నామంటే మనకి ఆధ్యాత్మిక జీవితంలోకి ప్రవేశించాలంటే భయం వేస్తుంది. మామూలుగా ఇంకో పనేదన్నా చేయాలి అంటే బిజినెస్‌లో చాలి డబ్బు పెట్టాలి అంటే నో రిస్క్ నో గెయిన్ అని ఒప్పేసుకుంటాము. ఒకవేళ రిస్క్ వచ్చినా కూడా ఏమి అనము. కాని నాకు తెలిసి ఆధ్యాత్మిక జగత్తులో రిస్కే లేదు అంతా లాభమే. నష్టమనేదే లేదు. అక్కడ నాటుకోవటానికి భయపడతాం పిరికితనం వస్తుంది. అపుడు మన మనస్సులో ఈ శ్లోకం చదువుకోవాలి. కార్పణ్యదోషో పహతః స్వభావఃపృచ్ఛామి త్వాం ధర్మ సమ్మూఢచేతాః... లాస్ట్‌లైను మీరు నిరంతరంచుకోండి. మనం ఏవిధంగా అయినా గీతా సాధన లోపలికి వెళ్ళాలి అంటే ఈ మానసికస్థితి ఉండాలి శిష్యుణ్ణి, శరణాగతుణ్ణి అని నోటితో కాదు ఆచరణతో చెప్పాలి. శ్రీకృష్ణుడు డైరెక్టుగా ఒక ఫార్ములా ఇచ్చాడు మొత్తం భగవద్గీతకి ఇదే సూత్రం.

త్రైగుణ్యవిషయా వేదా నిస్త్రైగుణ్యో భవార్జున ।
నిర్ద్వన్ద్వో నిత్యసత్త్వస్థో నిర్యోగక్షేమ ఆత్మవాన్ ॥

వేదము అంటే ఋగ్వేదము, సామవేదము, యజుర్వేదము కాదు వేదము అంటే జ్ఞానము. మీకు జ్ఞానము ఎందువల్ల వస్తుంది అంటే మీలో 3 గుణాలున్నాయి కనుక అని సాంఖ్యయోగం చెప్తుంది. ఆ సిద్ధాంతాల్లోకి మనం వెళ్ళక్కర్లేదు. భారతీయులందరికీ మూడు గుణాల గురించి తెలుసు సత్త్వ,రజ,తమో గుణాలు. తమోగుణమంటే పనిచేయకుండా ఉండేజడత్త్వం,పనిచేయాలనిపించకపోవటం.రజోగుణమంటే పని చేయాలనిపించేయటం, సత్త్వ గుణమంటే ఈ రెండింటికి మధ్య కరెక్టు బ్యాలెన్స్.

వివేకానందఅప్పటికి ఇంకా వివేకానంద అవలేదు. భారతదేశమంతా తిరుగుతున్నాడు. రాజస్థాన్‌లో ఉన్నపుడు ఈయనకి దాహం వేసింది. నీళ్ళు ఎక్కడా దొరకలేదు ఒక బావి కనిపించింది. బావి దగ్గరకు వెళ్ళేటపుడు ఆయన ఏం చూశాడంటే, ఒక కూలివాడు రొట్టె ముక్కని తుంచి గాలిలో ఇలా అద్దుకుని తింటున్నాడు. ఏం చేస్తున్నావు అంటే అక్కడ ఉప్పు ఉందని అనుకొని తింటున్నాను అన్నాడు. పిచ్చివాడా! ఉప్పుకి బదులు పంచభక్ష్యపర్వాణ్ణాలు ఉందనుకొని తినొచ్చు కదా? భావం అర్థం చేసుకోండి ఊహ కూడా మన బ్రెయిన్ లానే ఆలోచిస్తుంది. అంతకంటే పెద్దదిగా ఆలోచించం మనం.అందుచేత తప్పుసవరించుకొని వివేకానంద చెప్పిన ప్రకారంగొప్ప ఊహగా రోల్స్‌రాయిస్ కార్లు ఉదాహరణగా తీసుకుందాంకి.ఒక శిష్యుడు వచ్చి'మాష్టారు రోల్స్‌రాయిస్ కార్లో వెళ్ళదండి' అన్నాడనుకోండి .నేను వెళ్ళనన్నాను. వాడికి ఎంతభక్తి వచ్చేసిందో నామీద. కారు ఇస్తానంటే మాష్టారు తీసుకోవటంలేదు. కాని కార్లు ఇచ్చే శిష్యుల్లానే ఇంకో రకమైన శిష్యులు కూడా ఉంటారు కదా ,వాళ్ళవాళ్ళపద్ధతులబట్టి.వేంటనేవాళ్ళేమంటారంటే,ఆయనకునువ్వు కారు ఇస్తే ఏం లాభం ,ఆయనికి కారు డ్రైవింగ్ రాదు కదా,. అందుకని ఆయన కారు వద్దంటున్నాడు ,అంటారు. కాని కారు అక్కర్లేక కాదు. అది తమో గుణం. అది జ్ఞానం కాదు అజ్ఞానం.మనమలాగా చాలా పనులు చేయం.ఎందుకంటే మనకి ఆ జ్ఞానం లేదు కనుక. ఆ పనులు ఎలా చేయాలో మనకిరాదుకనుక.

యోగసాధన ఎందుకు చేయము? అసలు కారు డ్రైవింగ్, సైకిలు డ్రైవింగ్ కంటేకూడా యోగసాధన చాలా సులువు. కాని ఎవరికి తెలుసున్నవాడికి. తెలియనివాడికి వద్దులే మనకి చేతకాదు అని వదిలేస్తాడు. అది తమోగుణం. ఇంకోడికి కారు ఇచ్చాం. రజనీష్ పేరు మీరు వినే ఉంటారు. ఆయన జన్మదినం డిసెంబరు 11వ తేదీన. ప్రతి జన్మదినం నాడున ఆయన శిష్యులు ఆయనకి తెల్లటి 11

రోల్స్‌రాయిస్ కార్లని బహూకరించేవారు. అసలు ఆయన భారతీయుడు. ఆయన్ని భారతదేశం నుంచి గెంటేశారు. ఎందుకు గెంటేశారంటే, చాలామందికి తెలియదు. ఆనాటి భారతదేశ ప్రధాని మొరార్జీదేశాయ్. ఆయన గురించి ఒక సందర్భంలో, 'ద యూరిన్ డ్రింకింగ్ ప్రైమ్ మినిస్టర్' .అని చెప్పాడు. ఈ విషయాన్ని ఒకసారి మొరార్జీ దేశాయ్‌గారే చెప్పారు.' నేను శివాంబు తాగుతాను' అని. అదే విషయాన్ని ఆయన ఒకమీటింగ్‌లో చెప్పారు. దాంతో ఆయన్ని భారత దేశంనుంచీ గెంటేశారు. వెంటనే ఆయన్ని శిష్యులు ఆ వలలో ఇరుక్కోకుండా అమెరికా పంపించేశారు. అక్కడ ఆయనకి మొదటి ఆరు నెలల్లోనే, అక్కడిశిష్యులు 64,000 ఎకరాల స్థలంలో ఆశ్రమం నిర్మించి ఇచ్చేశారు. ప్రభుత్వం గెంటేసిన వ్యక్తికి అమెరికాలో 64,000 ఎకరాల స్థలం ఎందుకిచ్చారు అన్న విషయం అస్సలు ఆలోచించం మనం. అదే ధార్తరాష్ట్ర స్థితి.

వాళ్ళ గొప్పతనం తెలుస్తూనే ఉంటుంది. అయినా మనం ఆలోచించం. వాళ్ళు ఎందుకు అంత గొప్పవాళ్ళు అయ్యారో. ఏమోనండి పేపర్లో వ్రాసాదు అంటారు. నీకూ తెలుసు, నాకు తెలుసు జర్నలిస్ట్ ఎంత గొప్పవాడో. పేపర్లో వచ్చింది కరక్టు కాదు కదా. ఆయన విషయం తెలిసినటువంటి వాడు ఆయన గురించి ఏం చెప్తారో నువ్వు అడగాలి తప్ప పేపర్లో చదివామంటారు. ధార్త రాష్ట్ర స్థితి అంటే అర్థం చేసుకోండి. మనం కళ్ళు ఉన్నవాళ్లంకాదు. మనకేమి తెలియదు. మన శరీరం గురించే మనకు తెలియదు. మన బ్రెయిన్ గురించి తెలియదు. మన ఇంద్రియాల గురించి తెలియదు. ఆయనకి 64,000 ఎకరాల స్థలం ఇచ్చినవాళ్ళు కారు కూడా ఇస్తారు కదా. సరే ఈయన 64,000 ఎకరాల ఆశ్రమం చుట్టూ కారు మీద వెళ్ళేవాడు. అలా వెళ్ళి కారు దిగాక మళ్ళా ఆ కారు ఎక్కేవాడు కాదు. మళ్ళా ఆ కారు ఏమయ్యేదో ఆయనకు పట్టేది కాదు. ఏ రోజుకారోజు కొత్త కారు కావాలి. ఈయన దర్శనానికి రోడ్డుకిరుప్రక్కల జనం నుల్చునుండేవారు.

57.05ఈయ

ఈయనగారు ఫుల్ స్పీడ్ లో వెళ్ళి పోయేవాడు. 300కి.మీ. వేగంతో వెళ్ళిపోయేవాడు. అందులో ఆయన ఆశ్రమంలోరబ్బరుతో తయారుచేసిన రోడ్లు వేయించాడు. విపరీతమైన స్పీడ్‌లోవెళ్ళిపోయే వాడుకానీ ఏరకమైన యాక్సిడెంట్స్ అయ్యేవి కాదు. మరి అది ఆయన అదృష్టమో ఆయన తపఃశక్తి అదృష్టమో. ఎవరికి ఏరకమైన ప్రమాదాలు జరిగేవికాదు. అది వేరే విషయం. అది రజోగుణం. ఇందాకటిది అజ్ఞానం. కారు తాళాలు ఇచ్చినా నడపలేకపోవటం. ఎందుకు అంటే డ్రైవింగ్‌రాదు కాబట్టి. ఆయన రెండో స్థితి డ్రైవింగ్ వచ్చు. విపరీతమైనస్పీడు. రజోగుణస్థితి. రెండూ లాభం లేదు గదా. మరైతే ఏం కావాలీ? బాలెన్స్- అంటే సమత్త్వం కావాలి. అది సత్త్వగుణం. పరిపాలనకు కావల్సింది - సత్త్వ గుణమే. విష్ణువు సత్త్వగుణ సంపన్నుడని చెప్తారు. సృష్ఠికర్త అయినటువంటి వాడెవరు?

రజోగుణ సంపన్నుడు- బ్రహ్మ. అందుచేత సృష్ఠి కర్త ఏదితయారు చేసినా అది నాశనం అవుతూనే ఉంటుం ది .రజోగుణంకదా. ఇందాక నేను చెప్పాను గదా. డైనాసర్స్ ఉండేవి. అవి నాశనంయిపోయాయి. ఇప్పుడు మానవ జాతిఉంది. అది ఇలాగే ప్రవర్తించిందనుకోండి. ఖచ్చితంగా ఇదీ అంతరించి పోతుంది. మారొకటి గుర్తుంచు కోండి .మానవజాతి అంతరించి పోయినంత మాత్రాన సృష్ఠి ఏమాత్రం ఆగి పోదు. చాలా పిచ్చి,పిచ్చిగా సైంటిష్టులు వాళ్ళు ఏంచెప్తారంటే,పృథ్వి అంతరించి పోతుంది పొల్యూషన్ వలన అంటారు. పృథ్వికి ఏమీ అవదు. మనంఎగిరిపోతాం. మిగతా ప్రాణులకేం అర్థం కాదు. సృష్ఠి ఒకటి ఉందనీ ,అసృష్ఠి

కొక లక్ష్య ముందనీ, దానికొక పరిణామక్రమముందనీ, ఆపరిణామ క్రమానికి అనుగుణ్యంగా జీవిస్తే కొన్నికోట్ల సంవత్సరాలు పట్టే పరిణామక్రమాన్ని ,యోగవిద్య నేర్చుకుంటే 5సంవత్సరాల8నెలల 9రోజులలోదాటిపోవచ్చునీ ఈక్వేషన్ ఇచ్చాడుఒక యోగి. పద్ధతి ప్రకారం మీరు డెవలప్ చేసుకుంటూ పోతే5సంవత్సరాల 8నెలల 9రోజులలోమొత్తం యోగవిద్య యొక్క పరాకాష్ఠ కెళ్ళిపోతారు.మొత్తంసృష్టి రహస్యాలన్నీ అర్ధమైపోతాయి ,అదీ వాళ్ళు చెప్పేది.ఈ విద్యకు మేం టైం కేటాఇస్తాంచెప్పండి మాష్టారూ అని ఒక్కళ్ళు నా దగ్గర కు రాలేదు.రిటైర్అయిపోయి ఇంకా ఓపికుండి పార్టుటైం జాబ్స్ చేసుకుంటారు కానీ ఈవిద్య నేర్చుకోటాని ఒక్కళ్ళంటేఒక్కళ్ళు రాలేదు నాదగ్గరకు.ఇంక రిటైర్ అయిపోతున్నాం, మీ ఆశ్రమానికి వస్తాం ,అనేవాళ్ళకి 5సంవత్సరాలంటే ,5సంవత్సరాల 8నెలల ,9రోజులు–ఆ9రోజులు, నవరాత్రులు,రండునవరాత్రులు–ఒకటిశరన్నవ రాత్రులు,రెండవది వసంత నవరాత్రులు,అవి రెండు ప్రకృతి పరీక్షాకాలం లాంటివి.ఎవరైనా సాధన చేసి ఆ కాలంలో యోగి అయిపోవచ్చు.ప్రకృతి ఇచ్చేటెష్టుఅది. నేనేం చేయాలీ,ఎలా చెయ్యాలీ? అనేదేం ఉండదక్కడ.ప్రకృతి లోఅప్లికేష్న పెట్టుకోవటం అలాంటిదేమీఉండదు.

.

డైరక్ట్ గా పరీక్ష రాస్సెయ్యటమే !వస్తే వస్తుంది . లేకపోతే మళ్ళీ నెక్స్ట టైమేఇంక. మీరు ఎక్కడైనానేర్చుకోవచ్చు. ఖచ్చితంగా 6సంవత్సరాలలో గ్యారంటీగా సర్టిఫైడ్ యోగీస్ –సర్టిఫైడ్ యోగీస్ అంటే ఏమిటీ ? పతంజలి యోగసూత్రాలలో , 'జాత్యంతర పరిణామా ప్రకృత్యా పూరాత్'అనేది నిన్నచెప్పాను. ఏదైనా ఒకవస్తువుంటే దాని రూపాన్ని మార్చేయ వచ్చు .'జాత్యంతర పరిణామః –సూర్యకిరణాలతో దానిని మార్చేయవచ్చు.ఆరు సంవత్సరాలలో అంతేకాదు. మీరింకే మ్యాజిక్నైనా చేసెయ్యవచ్చు. చచ్చిపోయే వాడిని కూడా బ్రతికించ వచ్చు.హార్టు ప్రాబ్లం వచ్చిన వాడికి హార్టుమార్చేసి బ్రతికించవచ్చునేది మీరు 6సంవత్సరాలు కష్టపడి చదివి నేర్చుకుంటున్నారు .అవునా?ఎం.ఎస్. నాల్గుసంవత్సరాలు చదువుతాడు ,చదివి సర్జన్ అయిపోతున్నాడు .నెత్తురు చూస్తే కళ్ళు తిరిగి పడి పోయేవాడు హార్టుతీసి , హార్టు పెట్టగల్గుతున్నాడు గదా! మరి నీమానసికస్థిని మార్చుకోటానికి 6సంవత్సరాలు అవసరంలేదు అసలు.

'తీవ్రసంవేగానాం ఆసన్నః' అంటాడు పతంజలి మహర్షి.అసలు నీకు తీవ్రమైన సంవేగముంటే ఇప్పుడే నీవు అయిపోతావ్(యోగివి) అంటాడు.ఈ క్షణమే,తక్షణమే అయిపోవచ్చుతీవ్రమైనసంవేగముంటే! ఎందుకూ శరీరానికి, బ్రెయిన్కి మధ్య లింక్ పెట్టి నీవు ఆపరేషన్ చేయగలిగేదానికి కావల్సిన సున్నితత్త్వము రావటానికి 6సంవత్సరాలు పడుతుంది. కానీ ఆ జ్ఞానం నేర్చుకోకుండా చేతి వేళ్ళను ఇలా ఇలా పెట్టాలి, చేతి వేళ్ళుఇలాపెట్టాలీ,ఇక్కడ గీత ఇలా గియ్యాలీ,చేతి వేళ్ళు ఇక్కడ తగల కూడదు.ఇదంతానేర్చుకోటానికి , మీకెంత టైం పడుతుంది నిజంగా చెప్పండి.ప్రయత్నంచేస్తే నిజంగా ఒక్కరోజులో నేర్చుకోవచ్చు.ప్రవీణత రావాలీ అంటే కష్టం . నేర్చుకోవాల్సిందే!కానీ ఆజ్ఞానం రావాలీ అంటే మీ కెంతటైం పడుతుందీ?ఇంత చెప్పినా కూడా ఒక్కవ్యక్తి అయినా 6సం:ల పాటు నేను వస్తాను.నాకు తినటానికి ఉంది ఇంకచాలులే! శరీరంతో ఇంకా సాధనలు చేసుకునే సామర్థ్యం వుంది.చూస్తాను అదేమిటో

గురువులు చెప్తున్నారుకదా,5సంవత్సరాల 8నెలల 9రోజులలోపల అయిపోతుందని చెప్తున్నారుగదా,కానీ వాడేమంటాడు నా ఇంట్లో కూర్చొని చేయాలంటాడు సాదనలన్నీ.ఇంట్లో కూర్చొని డాక్టర్ అవుతాడా?మరి దానికి తగిన వాతావరణం కావాలిగదా.

అందుచేత మొదట వాతావరణం ఏంఉండాలీ? ఆవులుండాలి.ఆ మానసిక స్థితి రావాలీ అంటే గో సేవ ..అందుచేత మీరు ఏ ఋషి ఆశ్రమాని కైనా వెళ్ళి చూడండి.వేలాది సంఖ్యలోవులుండేవి. సత్యకామజాబాలిఉదాహరణ మీకు చెప్తుంటానుగదా, కేవలం 400 ఆవులని 1000ఆవుల్ని చేయగలిగేస్థితి తెచ్చుకుని ఆ ఆవులతో ఉంటే నీకు ఆత్మ జ్ఞానం వచ్చేస్తుంది.గురువు అదీ ఏం అక్కర్లే .మరి అది ఏంచెయ్యాలీ?ఎలా చెయ్యాలీ ?కర్పణ్య దోషోపహత స్వభావః----ఏమో ,ఏమైపోతామో భయం. ఇంకా నేను కొంతమంది తల్లిదండ్రుల్ని సాహసం చేయమని చెప్తామనుకుంటున్నా. ఈ చదువులు ఎలాంటివో మీకు అర్ధమైపోయాయికదా! కేవలం మీ పిల్లవాడిని వాడి 16 వ ఏటో, 20వ ఏటో ఆ మానసికస్థితి ఉంటే అలాంటి ఆశ్రమానికి పంపించేయండి. ఏమవుతుందో చూడండి. ఒక్క తల్లిదండ్రికి ధైర్యం లేదు. మా కాలేజీలో ఒక లెక్చరర్ పిహెచ్.డి చేయటానికి వైరభావం,వైరభక్తి అనే టాపిక్ ఎంచుకుని చేస్తున్నారు. నేను కెమిస్ట్రీ లెక్చరర్ అయినా నాకా టాపిక్ అంటే ఆసక్తి కాబట్టి ఒకసారి నాదగ్గరికి వచ్చి హిరణ్యకశిపుడు కర్కోటకుడు, క్రూరుడు అని అంది. ఎందుకు అని అడిగితే నామజపం చేసుకుంటానంటే చేసుకోనివ్వకుండా , గురువులు చెప్పిందే చదువు నువ్వు అన్నాడు అని ఛ అంది. రెండో రోజు అదే అంది. మూడో రోజు నేను ఊరుకోకుండా మీ అబ్బాయి ఏం చేస్తున్నాడు అని అడిగాను. ఇంజనీరింగ్ లాంగ్ టెర్మ్ చదివిస్తున్నానండి అంది. ఒకసారి మా ఇంటికి పంపించు అన్నాను. నీలాంటి తల్లిదండ్రులే కావాలి. నేను నారాయణ మంత్రజపం ఇచ్చి సాధన చేయిస్తాను. ఇంజనీరింగ్ వదిలెయ్యమని చెప్పు. అమ్మో! అంది. మరి నువ్వు చేస్తుంది ఏంటమ్మా హిరణ్యకశిపుడ్ని తిట్టావు. నేను నేర్పగలనని నమ్మకం కూడా ఉంది కదా నీకు! భగవంతుడి మీద ఆధారపడినవాడికి ఎటువంటి కష్టాలు రావు అని తెలిసినా అది ఎంతవరకు ఉంటుంది? ఆచరణలోకి వచ్చేసరికి మన బుర్ర ఉపయోగిస్తాము. ఏమో! భగవంతుడి మీద ఆధారపడితే ఏమవుతుందో? మీకు లోపల ఒక స్వాభిమానం ఉంది. మేము భగవంతుడి మీద ఆధారపడము. మేము మా స్వశక్తి మీద ఆధారపడతాము అనే స్వాభిమానం ఉందేమో! కాని రమణమహర్షి చెప్పినటువంటి ఒక కథ గుర్తువస్తుంది స్వాభిమానం రాగానే. ఒక వ్యక్తి రైలులోని థర్డ్ క్లాసు కంపార్ట్మెంటులో ఎక్కాడు థర్డ్ క్లాసు ఉన్న రోజుల్లో. తలమీద బరువైన పెట్టె ఉంది. కంపార్ట్మెంటులో బాగా రష్‌గా ఉంది. రైలు ఎక్కేసాడు. చుట్టూప్రక్కల వాళ్ళు ఏమన్నారంటే బాబూ! పెట్టె క్రింద పెట్టు మేమైనా కూర్చుంటాము అన్నారు. నాబరువు నేనే మోయాలి పెట్టెను నేను దింపను. పిచ్చివాడా! పెట్టె నీ నెత్తిమీద ఉన్నా నిన్ను, పెట్టెను మోసేది రైలే. కదా! మేము మా పిల్లల్ని మేమే చూసుకుంటాం తప్ప భగవంతుడు చూడడు అనే మూర్ఖత్వం నుంచి ఎప్పుడు బయటపడతామో మనకు తెలియదు. మరి బయటపడతారేమో ఆ దమ్ముందేమో ఆలోచించుకోండి. పిరికితనం అది. ఎందుకంటే చుట్టుప్రక్కల వాళ్లని చూస్తుంటే వాళ్ళ వాళ్ళ పెట్టెల్ని వాళ్ళ నెత్తిమీదే పెట్టుకున్నారు. నువ్వు క్రింద పెడితే ఎలా? నవ్వుతారేమో. వీడికి పెట్టె ఎత్తటం రాదు. కాని ఒకసారి పెట్టి చూడండి ఏమవుతుందో ఋషులు వాళ్ళు చెప్పింది. ఖచ్చితంగా 22 ఏళ్ళబట్టి ఈ విధానాన్ని అనుసరిస్తూ, 2 ఏళ్ళ క్రిందట షిరిడి వెళ్ళాక నాకు అనిపించింది బయోకెమిస్ట్రీ... ఈ

పిల్లలకి బయోకెమిస్ట్రీ చెప్పి చెప్పి విసుగేసింది నాకు. ఎందుచేతంటే బయోకెమిస్ట్రీ చదువుతున్నకొద్దీ ప్రకృతిలోని రహస్యాలు మొత్తం మన శరీరంలో 7 గ్రంధులున్నాయి. ఇంగ్లీష్‌లో వాటిపేర్లు ఏమయినా సంస్కృతంలో వాటిని మూలాధారము, స్వాధిష్టానము, మణిపూరకము, అనాహతము, విశుద్ధి, ఆజ్ఞాచక్రము, సహస్రారము అంటారు. తమాషా ఏంటంటే ఈ గ్రంధుల్లోంచి వచ్చేటటువంటి స్రావాలవల్లే నువ్వు నిర్మించబడతావు. నీచేతిలో నీమీ లేదు. ఈ ఆరు గ్రంధుల్లోంచి ఎటువంటి స్రావాలు వస్తాయో దాన్నిబట్టి నువ్వు మారుతూ ఉంటావు. పిట్యూటరీ గ్రంధి యాక్టివేట్ అయిపోతే వాడు 8 అడుగుల పొడవైపోతాడు. పిట్యూటరీ గ్రంధి కరెక్టుగా పని చేయకపోతే పొట్టివాడైపోతాడు. కరక్టుగా పని చేస్తే మనలాగా ఉంటాము. అంటే సమత్వం. అందుచేత ఈ గ్రంధుల్లోంచి వచ్చేటటువంటి స్రావాలకి వాళ్ళు పెట్టినటువంటి పేరేమిటి అంటే హార్మోన్స్. హార్మోన్స్ అంటే సంతులన ఇచ్చేటటువంటివి. ఈ హార్మోన్స్‌ని ఎలా మార్చాలో వాళ్ళకి తెలియుటలేదు. కాని భగవద్గీత ఈ హార్మోన్స్‌ని ఎలా మార్చాలో ఖచ్చితంగా చెప్తుంది. బయోకెమిస్ట్రీ చదివినటువంటి నేను దాన్ని ప్రభావాన్ని గ్యారెంటీగా చెప్పగలను సైంటిస్ట్‌గా. కాని సైంటిస్ట్‌గా నేను చెప్పినా ఆపరేషన్ చెయ్యాలి అంటే మీరు ఎక్కడికి రావాలి ఆపరేషన్ థియేటర్‌కి రావాలి. కాదండి మాఇంటికి వచ్చి చేసేయండి అంటే చేసేస్తా తర్వాత ఏ... వస్తుంది. అందుచేత ఇదంతా ఇళ్ళలో కూర్చుంటే వచ్చేది కాదు. చాలా చిన్న చిన్న సాధనలు మీరు ఇళ్ళలో కూర్చొని చేసుకోగలరు. 5 సంవత్సరాల 9 రోజులలో యోగి అవ్వాలంటే ఇంటి దగ్గర కూర్చొని అవ్వలేరు. ఇంటర్మీడియట్ ఫస్ట్ ర్యాంక్ రావాలంటే మీరేం చేస్తున్నారు? ఇంటి దగ్గర కూర్చోబెట్టి రా నాయనా అంటున్నారా లేకపోతే ఎక్కడికైనా పంపించేస్తున్నారా? ఈ బోడి ఇంటర్మీడియట్‌కే నువ్వు రెసిడెన్షియల్ కాలేజీకి వెళ్ళాల్సి వస్తే, యోగి అవటానికి నేను ఇంట్లో కూర్చొని అవుతాను అని ఎందుకు మీరు ఆ భ్రమలో ఉన్నారో నాకు అర్థంకావట్లేదు. అందుచేత నేను ఏం చెప్పదల్చుకున్నానంటే ఇదే నా లాస్ట్ క్లాసు అవుతుందేమో పబ్లిక్‌లో, యోగి అవదల్చుకున్నవాళ్ళకే నేను చెప్తాను తప్ప , మిగతా వాళ్ళకి నేను చెప్పనవసరంలేదు. నేను నేర్పినవాళ్ళు చెపితే చాలు. సాధకులకు చెప్తే లాభం కాని, మీలో ఎంతమంది ధైర్యం చేసి వచ్చేస్తాను మాష్టారు పదండి మీతోపాటు. వివేకానందుడితోపాటు 10 మందిని రామకృష్ణపరమహంస అలాంటివారిని తయారుచేసుకోగలిగాడు. పదిమందే ఉన్నారు ఇప్పుడు. కుటుంబాన్ని వదిలేసి వాళ్ళు బయటికొచ్చేసారు. దాని ఫలితం ఏంటంటే ఇప్పుడు రామకృష్ణమిషన్ అనే ఒక అంతరాష్ట్రీయ సంస్థ ఏర్పడింది. అందుచేత లక్షలాదిమంది వస్తారా లేదా అని కాదు నేను అడిగేది. ఇది మీకు అర్థమైతే దీనికి తగినటువంటి సాధకులుగా మీరుమారటానికి కావలసినటువంటి ప్రయత్నాలు, దానికి కావలసినటువంటి వనరులు నేనేం తయారుచేసుకోగలను, మీరు ఏమి ఇస్తారు అనేటటువంటి దానికే రేపు 24, 25, 26లో ఓడరేవులో క్యాంపు పెట్టాను నేను. అక్కడ ఇదే చర్చిస్తాం. లెక్చెర్లు ఏమీ ఉండవు. బాబూ మనం యోగవిద్య నేర్చుకోబోతున్నాం. డైరెక్టుగా చెప్తున్నాను నేను. 2005లో మొదలుపెడుతున్నాం మనం, 2011లో యోగులు బయటకి రావాలి. ఏ స్థాయి యోగులంటే అరబిందోని అరబిందోయేనా, రామకృష్ణపరమహంసని రామకృష్ణపరమహంసయేనా అనగలిగేటటువంటి సాధకులు, అనగలిగేటటువంటి యోగుల్ని మనం తయారుచేయటానికి మనమందరము కలసి ఏమైనా ప్రయత్నాలు చేయగలమా? అంటే ఆ రోజుల్లో మాకు చాలా ఇంపార్టెంటు పనులున్నాయి మాష్టారు రావాలా అంటే రావక్కర్లేదు. ఏది

ఇంపార్టెంటో నువ్వు నిర్ణయించుకోవాలి. నేను నిర్ణయించుకోగలనా ఏంటి? కాని నువ్వు వచ్చినంతమాత్రాన ఏమి చేయలేవు. ఆరు సంవత్సరాల పాటు మీరైనా నాతో వచ్చేయండి. లేకపోతే నన్ను నాతోపాటు వచ్చేవాళ్ళని ఉండటానికి వసతి మనం ఏర్పాటుచేసుకోగలగాలి. మరెవరినీ అడుగవద్దు మేము యోగవిద్య నేర్పబోతున్నాము కనుక బాబూ ఓ నయాపైసా ఇస్తావా అని? యోగి ఇతరులకి ఇస్తాడు తప్ప యోగి ఎవరినీ అడుక్కోడు. అందుచేత మనం ఎవరినీ అడుక్కోబోవటంలేదు కానీ ధైర్యం ఉన్నటువంటి వాళ్ళు ఎవరైనా ఉంటే ఖచ్చితమైనటువంటి నిర్ణయానికి నేను నా స్వతహాగా వచ్చేసాను. చెప్పి చెప్పి చూశా ఇన్నాళ్ళు లెక్చరర్‌గా ఉద్యోగం చేస్తూ, రీడర్‌గా బయోకెమిస్ట్రీ చెప్తూ 22ఏళ్ళ బట్టి చెప్తూనే ఉన్నాను. ఖచ్చితంగా కొన్నివేలమంది ఈ మార్గంలోకి వచ్చారు అందులో అనుమానమేమీ లేదు. కాని ఆ వేలమందిలో పూర్తిగా మేము మా జీవితాన్ని ఆధ్యాత్మికతకి ఇచ్చేస్తాము. వచ్చేవాళ్లకి నేనే పెట్టే కండీషను ఏంటంటే పూర్తి ఆరోగ్యము ఉండాలి. వాళ్ళ తిండి వాళ్ళు తినగలగాలి. మనం ఎవరినీ అడుక్కోబోవటంలేదు. ఇంకోళ్ల తిండి కుసంస్కారమైనటువంటి తిండి ఉంటుంది. నా దగ్గరికి చాలామంది వచ్చి ఏమంటారంటే ఇన్‌కమ్‌టాక్స్ ఎగ్జమ్షన్ కి అప్లై చేస్తే చాలా మంచిది. అంటే ఆ డబ్బు నాకు వద్దు అంటాను. ఎందుచేత నువ్వు ఎందుకిస్తున్నావు డబ్బు ఇన్‌కమ్‌టాక్స్ ఎగగొట్టి పుణ్యం సంపాదించుకుంటావని. ఆ మానసికస్థితి ఏమిటి అక్కడేమో టాక్స్ ఎగ్జమ్షన్ అడుగుతున్నావు నువ్వు. ఎలా డబ్బు సంపాదించావో నాకు అర్థమైంది. అలాంటి డబ్బు అక్కర్లేదు నాకు. కళ్ళు మూసుకొని ప్రాణాయామం చేసుకోవటానికి డబ్బు కావాలా? చారునీళ్ళు తాగటానికి డబ్బు కావాలా? అక్కర్లేదు. కాని పిరికితనం పోవాలి. నేను వెళ్ళిపోతే కుటుంబం ఏమవుతుంది? రేపు నీకు హార్టుఎటాకు వస్తుంది. చచ్చిపోతావు అప్పుడు నీ కుటుంబం ఏమవుతుంది? నువ్వేమైనా గ్యారెంటీ ఇవ్వగలవా నాకు హార్ట్‌ఎటాక్ రాదని. వచ్చేస్తే వచ్చేయని ధైర్యం కాని చేయగలిగితే ఏమవుతుంది నీకే కాదు. ప్రపంచానికి కూడా మనం చాలా ఉపయోగపడతాం ఆవిద్య ఇక్కడ త్రైగుణ్య విషయావేదా....... మూడుగుణాలకి అతీతమైనటువంటి స్థితికి వెళ్తే తప్ప ఈ యోగి ని అవ్వాలి అనేటటువంటి నిర్ణయం నువ్వు తీసుకోలేవు. సత్త్వ, రజ, తమోగుణాలు. కారు తాళాలు తీసుకోకపోవటం తమోగుణం. ఎందుచేతంటే డ్రైవింగు రాదు అజ్ఞానం అది. రజనీష్‌గారు కారు తాళాలు తీసుకున్నారు కానీ ఏం లాభం ఎక్కడో గుద్దేశాడు. అతి రజోగుణము అనవసరమే. తమోగుణము అనవసరమే. అందుచేత ఉండవలసినది ఏంటి సమత్వం అంటే సత్వగుణం. ఆ సత్వ గుణం మన శరీరంలో ఆరు చక్రాల ద్వారా వస్తుంది అనే దానికి ఇందాక గ్రంధుల ఉదాహరణ ఇచ్చాను. అది సత్వగుణం. మన శరీరాన్ని అలా నిలిపి ఉంచుతుంది. ఇటు తమోగుణంలోకి వెళ్ళనివ్వదు, అటు రజోగుణంలోకి వెళ్లనివ్వదు. వెళ్ళనివ్వకుండా ఏం చేస్తుంది. ........ నిత్య సత్వస్తో అంటే అతి రజోగుణం వద్దు, అజ్ఞానము వద్దు. నీయోగక్షేమాలు ఏమవుతాయో ఆలోచించవద్దు. రైలులో తలమీద పెట్టె పెట్టుకున్నవాళ్ళలాగానే. యోగక్షేమం నువ్వేమి వహించవు. వహించకపోయినా, నువ్వు వహించినా వహించేవాడే వహిస్తాడు.మనకి ఆహంకారాలు ఏదో మనము మన కుటుంబాలను ఉద్ధరించేస్తాము అని. చాలా మంది ఏమంటారు అంటే మీకు అదృష్టము లేదు కాబట్టి డబ్బు ఉన్నా తినలేకపోతున్నాము అని. ప్రశ్న మీ చాకచక్యము మీద ఏమిలేదు. ఎవరికి కర్మానుసారము వారికి కావలసినటువంటివి వారికి లభిస్తుంది. ఇది కార్పణ్యదోషో అంటే. దానిని అధిగమించటానికి మీకు ఉండవలసిన ఏకైక మార్గము ఏమిటంటే నిర్యోగక్షేమ.మా యోగక్షేమాలు అన్నీ కూడా నీవే.నువ్వు అనకపోయిన ఆయనే

చూసుకుంటాడు.ఆస్తికుడికి, నాస్తికుడికి అది ఒక్కటే తేడా. ఆస్తికుడికి తెలుసు జరిగేది అంతా నావల్లకాదు భగవంతుడి వల్లఅని. నాస్తికుడు ఏమనుకుంటాడు అంతా నావల్లే జరిగింది అని. నేనే చేస్తున్నాను అని చేసినా, భగవంతుడు చేస్తున్నాడు అని తెలిసినా జరిగేది అంతా ఎవరివల్ల అంటే భగవంతుడి వల్ల. మరి ఏమవ్వాలి నువ్వు ఆత్మవాన్ నీ ఆత్మజ్ఞానంతో ఉండు.

3వ అధ్యాయములో 9,10 వశ్లో॥ ఇప్పుడు పనులు చేస్తున్నాము అంటే అది చేస్తున్నాము అని తెలియాలి. మరి కర్మయోగము ఎలాగచెయ్యాలి. అర్జునవిషాద యోగము గురించి తెలియాలి. అంటే నేను ఏమి చెయ్యట్లేదు అనే యావ నీలోకి రావాలి అప్పుడు ఏమి చెయ్యాలి అంటే శిష్యస్తేహం---- నాకు అర్థము అవ్వటంలేదు. నాకు ఏమి తెలియదు నేను పిరికివాడిని అనుకొని చెప్పు. కాని నామానసిక స్థితి ఎలాగ ఉంది అంటే నేను నీ శిష్యుడిని. రెండవది శరణాగతి. నువ్వు ఏది చెప్తే అది చేస్తాను తప్ప దాంట్లోనేను మిగిలినవి చెప్పను. పనిచెయ్యాలి అంటే క్రింది శ్లోకము చదవండి. యజ్ఞార్థాం కర్మణో------- నువ్వుచేసే పనిని యజ్ఞీయకర్మ అయితే నీకు కర్మచుట్టుకోదు. యజ్ఞీయకర్మ కాకపోతే నువ్వు ఇరుక్కుపోతావు. కొన్ని మంత్రాలు కొన్ని సమిదలతో నిప్పురాచేస్తే యజ్ఞము అనుకుంటాము.కాని యజ్ఞము గురించి శ్రీకృష్ణుడు ఏమి చెబుతాడు అంటే యజ్ఞానాం జపయజ్ఞోస్మి అంటే జపము కూడా ఒక యజ్ఞమే. స్వాధ్యాయము కూడా ఒక యజ్ఞమే. రవేయజ్ఞా స్తపోయజ్ఞా..... 4వ అధ్యాయంలో వస్తుంది. రకరకాలైనటువంటి యజ్ఞాలున్నాయి. రకరకాలైనటువంటి యజ్ఞీయకర్మలు మీరు అర్థం చేసుకొని, నీవు చేసేటటువంటి పని యజ్ఞీయకర్మ అయితే నువ్వు ఏం చేసినా తప్పు లేదు. దానియొక్క చెడుఫలితాలు గాని, మంచి ఫలితాలు గాని నీకు అంటవు. దానికి కారణం చెప్తున్నాడు 10వ శ్లోకంలో సహయజ్ఞా ప్రజా.....ప్రజాపతిః. యజ్ఞీయకర్మలలో ఉన్నటువంటి చాలా మంచి లక్షణము ఏంటి అంటే నువ్వు ఏ ఉద్దేశ్యముతో యజ్ఞీయకర్మ చేస్తావో ఆ ఫలితము నీకు గ్యారెంటీగా నీకు వస్తుంది. కామధుక్ అంటే కామాన్ని పిండుకోవటమే ఆవుపొదుగునుంచి పాలు ఎలా పిండుకుంటావో, యజ్ఞము నుంచి నీ కోరికలను నీవు పిండుకోవటమే. నిన్న రాత్రి ఇంటికెళ్ళాను. 2 ఏళ్ల పాపకి రెండు కిడ్నీలు ఫెయిలయ్యాయి. మాష్టారు ఇందాకటినుంచి ఫోనులో ట్రై చేస్తున్నాను. మీరు కలవలేదు. కాని మీరు ఒకసారి చెప్పింది గుర్తుంది. నేను కనుక లేకపోతే ఆవుకి చెప్పుకోండి అని అన్నారు. అందుచేత ఆవుకి వెళ్ళి చెప్పుకున్నాము. తగ్గిపోయింది పాపకి. అంటే ఇక్కడ మనము అఖండమండలాకారం ఎక్కడ ఉందో మీరు అర్థము చేసుకోండి. మీరు అన్నీ చెప్పాక ఆవుకి పూజచెయ్యలేదు అంటే మీరు దృతరాష్ట్రుడాకాదా? మనము లలితా సహస్రనామము చదువుతాము అక్కడ గురువుకి గోవుకి తేడాలేదు అని చెబుతారు.అందుకే మనము గ్రుడ్డివాళ్ళము. గురుమూర్తి అన్నా, గుణాలయొక్క మూర్తి అన్నా , గోమాత యొక్క గుణాలు అన్నా ఒక్కటే. వేదాలు, ఋషులు, భగవద్గీతలు చెప్పినా గురుమూర్తి అన్నా, గుణాలయొక్క మూర్తి అన్నా , గోమాత అన్నా మానవశరీరధారి ఎవరైనాసరే.

సహయజ్ఞా ప్రజా--------- ఇక్కడ మీరు చాలా జాగ్రత్తగా గుర్తుంచుకోండి ఆవు యొక్క శక్తిని అంతా కూడా పూర్తిగా పిండుకున్నటువంటి ఏకైక వ్యక్తి పురాతన కాలము నుంచి నేటి వరకు శ్రీరామశర్మ ఆచార్య. ఎందుకు ? 24సంవత్సరాలపాటు ఆవుకి రోజుకు పిడికెడు బార్లిగింజలు వేసేవారట. దానివెనకాతలే ఉండువారట.అది పేడవేస్తే ఆ పేడను తీసుకొని గింజలు బాగుచేసుకొని పిండితో రొట్టెలు చేసుకొని

తినేవారట. ఆ ఆవు పాలతోనే మజ్జిగచేసుకొని త్రాగేవారట. ఇది చేస్తు ప్రతిరోజు 7గంటలపాటు గాయత్రీమంత్రము చేసుకొనేవారు. (67మాలలు) ఇది అంతాచేస్తు భారతదేశస్వాతంత్రానికి ఆయన యుద్ధంచేసేవారట. ఇదంతాకాకుండా మద్రాస్ బాంబే లైబ్రరీలలో ఉన్న పుస్తకాలు అన్నీ కూడా చదివారు. ఇదేకాకుండా వ్యాసుడు వ్రాసిన పుస్తకాలు అన్నీ కూడా హిందీలోకి అనువదించారు. 3650 పుస్తకాలు వ్రాసారు. 64పేజీల అఖండజ్యోతి పత్రికను స్వయంగా ప్రతినెల వ్రాసారు.ఇదంతా చేస్తూ సుమారు 50లక్షల మందితో గాయత్రీమంత్రము చేయించారు, వాళ్ళు వ్రాసిన ఉత్తరాలకి జవాబులు ఇచ్చేవారట.మనల్ని రోజుకి ఒకగంట గాయత్రీ చేయమంటే మనకి ఖాళీలేదు. దానిని బట్టి మీరు అర్ధము చేసుకోండి. టైములేక? బద్ధకముతోన? ప్రారబ్ధకర్మలు ఉంటాయి. అందుచేత మీరు మొండికివెయ్యాలి. ఇదంతా నేను ఎందుకు చెబుతున్నాను అంటే గోసంస్కారిత ఆహారము యొక్క మ్యాజిక్ అంటారు గురుదేవులు. అటువంటిది మనకి అందించిన విద్య గాయత్రీయజ్ఞం. గాయత్రీ యజ్ఞము ఇంట్లో చేసుకుంటున్నాము అంటే కుదరదు. పిల్లలు స్కూలుకి వెళ్ళివచ్చిన తర్వాత ఇంట్లో చదువుతారు. స్కూల్లో చెప్పింది మళ్ళా చదువుతారు. అలాగే మీరు యజ్ఞము చేసినా ఏమి చేసినా ఆశ్రమంలో చేయండి. చేసింది కావాలంటే ఇంటికెళ్ళి మళ్ళీ చేసుకోండి. కాని ఆశ్రమంలో చేసిన తర్వాత ఇంట్లో చేసుకోండి. కాని మీకు ఆ నమ్మకం లేదు ధైర్యం లేదు అమెరికాలో ఉన్నవాళ్ళకి నమ్మకం, ధైర్యం ఉన్నాయి. మీరు మందులు వేసుకుంటూ ఉండండి ఆపవద్దు. ఇక్కడ మీ రోగాలకి, దానికి మందులు ఉన్నాయి. ఆయుర్వేద డాక్టర్లు గోమూత్రం మీద పరీక్షలు చేస్తున్నారు. జపం చేయండి. ఆర్గనైజేషన్ చేయండి అంతేకాని నేను ఒక సంవత్సరం తర్వాత వస్తే ఏం చెప్పారు మాష్టారు , మీరేం చెప్పలేదండి నాకేం గుర్తులేదండి. చెప్పటానికి గురువుగారు ఉన్నారు ఆర్గనైజ్ చేసుకోవటానికి మనుష్యులు ఉన్నారు. ఎంత చెప్పినా కూడా సాధన చేస్తేనే ఫలితం వస్తుంది. ప్రతిరోజు యజ్ఞం టైమ్‌కి రండి ఒకవేళ ఆ యజ్ఞం టైముకి అనుకూలంగా లేకపోతే, ఇంకొకసారి అనుకూలంగా ఉన్నపుడు యజ్ఞం పెట్టుకోండి. రెండు యజ్ఞాలు జరుగుతాయి. కాని నేర్చుకోవటానికి టైమ్ పడుతుంది. సహయజ్ఞా ప్రజాసుత్వా అన్నది శ్వాస మీరు పీల్చుకొని వదిలితే అది కూడా ఒక యజ్ఞమే. ఆ యజ్ఞము మొత్తం మీ శరీరాన్ని నిలబెడుతుంది. మరి ఈ యజ్ఞము మొత్తం విశ్వాన్ని నిలబెడుతుంది. మొట్టమొదట గోమాతని ఉపయోగించటం నేర్చుకోండి. ఎప్పుడూ కూడా నెత్తురునే పాలగా ఇస్తుంది తల్లి. కాని భౌతిక శరీరధారి అయినటువంటి తల్లి ఒకసంవత్సరమో, రెండు సంవత్సరాలో ఇస్తుంది. కాని గోమాత నిరంతరం ఇస్తూనే ఉంటుంది. రెండువది యజ్ఞమును ఉపయోగించటం నేర్చుకోండి. యోగవిద్యలో మేము నిజంగానే యోగులము అయిపోవాలి అనేటటువంటి వాళ్ళకి జనవరి నుంచి క్లాసులు నిర్వహిస్తాను. కాని మాష్టారు మేము మీతోనే ఉండాలి అంటే కుదరదు అంటారు. మీ అబ్బాయి ఇంజనీరింగ్ కాలేజీలో చదవాలి అంటే పంపిస్తున్నారా లేదా? కుదరదు అంటారా పంపిస్తారా? మరి ఇక్కడ ఎందుకు తలగోక్కోవటం? నేను ఇంకో ఆప్షన్ ఏమిస్తున్నానంటే మీరు సంవత్సరంలో ఒక నెలరోజుల పాటు నాతో ఉండండి. ఇంటికెళ్ళిన తర్వాత కనీసం 24మందికి అది చెప్పండి. అది నా లంచం. నెలరోజులు కూడా నేను ఉండలేను అంటే అంత ఈజీగా యోగవిద్య రాదు. మిగతా 11 నెలల్లో 24 మందికి నేర్పండి. తర్వాత నాదగ్గరికి రండి. అట్లా 14 క్లాసులు ఉన్నాయి. పంచకోశజాగరణ, షట్చక్ర జాగరణ, త్రిగండి సాధన మొత్తం పద్నాలుగు. కాని శ్రీరామశర్మఆచార్య గాయత్రీ - సావిత్రీ - కుండలినీ - గాయత్రీ అనేటటువంటిఒక అద్భుతమైనటువంటి గ్రంధాన్ని వ్రాసారు.